www.ninadam.co.in

తెలుగు దినపత్రిక


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

2లో. శుక్రవారం 13- 6 - 2025 | సంపుటి : 21 | సంచిక : 267 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## విమాన ప్రమాదంపై పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి



2వ పేజీలో..

TV3 CHANNEL

చంద్రబాబుతో టాలీవుడ్

## ప్రముఖుల భేటీ

## టేకాఫ్ అయిన కాసేపటికే



## విమాన ప్రమాదంపై చంద్రబాబు షాక్



మృతుల కుటుంబాలకు బాబు, లోకేశ్ సంతాపం

అమరావతి, (నినాదం): అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం

## విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం

ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా

## మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ



### అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

గాంధీనగర్, (నినాదం) మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలోవిమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసిఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్‌ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయ కచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్‌చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం.

02





### విమాన ప్రమాదం.. మోడీ దిగ్భ్రాంతి

కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌తో ఆరా తక్షణం వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం


02



### ప్రమాదంపై సిఎం రేవంత్‌రెడ్డి విచారం

మురికి వ్యాఖ్యల కేసు

## కృష్ణంరాజుకు 14రోజుల రిమాండ్



గుంటూరు,(నినాదం): రాజధాని అమరావతి మహిళలపై జుగుప్సాకర వ్యాఖ్యలు చేసిన కేసులో పాత్రికేయుడు వీవీఆర్ కృష్ణంరాజుకు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ నెల 26వరకు అతడికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిన్న విశాఖలో అరెస్టు చేసిన తుళ్లూరు పోలీసులు అతడిని గురువారం మధ్యాహ్నం మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ నెల 26వవరకు రిమాండ్ విధించడంతో అతడిని గుంటూరు జైలుకు తరలిం చారు. ఇదే కేసులో ఇప్పటికే సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈనెల 6న ఓ టీవీ ఛానల్‌లో ప్రసారమైన 'కేఎస్ఆర్ లైవ్ షో' చర్చా కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణంరాజు అమరావతి మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా అత్యంత హేయమైన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆవ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా నిరస నలు వెల్లువెత్తాయి.అనేక పోలీసుస్టేషన్లలో ఫిర్యాదులు అందాయి.

భారత్‌తో సంబంధాల బలోపేతానికి

## ఇదో చక్కని అవకాశం: కెనడా



2

టొరంటో: అంతర్జాతీయ వాణిజ్యరంగంలో వైవి ధ్యంగా ముందుకువెళ్తున్న భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కెనడా ప్రభుత్వం స్పష్టం చేసింది. వివిధ సుంకాలు విధించి విసిగిస్తున్న అమెరికాతో.. వాణిజ్య సంబంధాలను తగ్గిం చుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో.. భారత్‌తో చర్చలు జరపాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. వచ్చేవారం అల్బెర్టా వేదికగా జరగనున్న జీ7 సమావేశాలకు భారత్ ప్రధాని మోదీని ఆహ్వానించడంపై అక్కడి ప్రతిపక్షాలు విమర్శిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రభుత్వం ఈమేరకు స్పందించింది.

## కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు



హైదరాబాద్, (నినాదం): భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ,ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. కేటీఆర్, కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలను అసెంబ్లీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తామన్నారు

పరీక్షలు మొదలయ్యాయి

## ఆపలేం.. డీఎస్సీపై సుప్రీం

2



అమరావతి, (నినాదం): ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షల నిలిపివేతకు సుప్రీం కోర్టు నిరాకరించింది. మెగా డీఎస్సీ పరీక్షలపై స్టే ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీం విముఖత చూపించింది. ఈ కేసులో ఏపీ హైకోర్ట్‌ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది. జూన్ 16 నుంచి హైకోర్టు పునః ప్రారంభమైన తరువాత అక్కడే పిటిషన్ దాఖలు చేయాలని సుప్రీం తెలిపింది. మెగా డీఎస్సీ ఇప్పటికే ప్రారంభమైనందున వాటిని నిలిపివేయలేమని జస్టిస్ పీకే మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తేల్చిచెప్పింది.

## పబ్‌లో హంగామా.. నటి కల్పికపై కేసు నమోదు



హైదరాబాద్, (నినాదం): ప్రిజం పబ్‌లో నానా హంగామా చేసిన నటి కల్పిక పైన పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 29న, రాత్రి సమయంలో పబ్‌కి వెళ్లిన కల్పిక అక్కడి సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించింది. అర్ధరాత్రి సమయంలో పబ్బులో తనకు కాంప్లిమెంటరీ కావాలని హంగామా చేయడంతో, అక్కడికి పోలీసులు వచ్చారు. పోలీసుల పైన కూడా కల్పిక దురుసుగా వ్యవహరించారు. అంతేకాకుండా పబ్బులో ప్లేట్లు గ్లాసులుతో పాటు ఫర్నిచర్‌ని కూడా కల్పిక ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో, ప్రిజం పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసును విచారించిన అనంతరం కోర్టు అనుమతి తో పోలీసులు నటి కల్పికపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోంది. సినీ రంగంలో గుర్తింపు తెచ్చుకున్న కల్పికపై ఇటువంటి ఆరోపణలు రావడంతో సినీ వర్గాల్లో కలకలం రేగింది.

సజ్జల రామకృష్ణారెడ్డిపై

## తుళ్లూరు పీఎస్‌లో ఫిర్యాదు

కృష్ణంరాజు వ్యాఖ్యలతో తీవ్ర మనోవేదనకు గురయ్యాం



అమరావతి, (నినాదం): రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై అమరావతి మహిళా రైతులు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలతో తీవ్ర మనోవేదనకు గురయ్యామని.. సజ్జల వ్యాఖ్యలు ఇంకా బాధించాయన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాల్సిన జగన్, భారతీరెడ్డి.. మురికి వ్యాఖ్యలు చేసేవారిని సమర్థించడం వెనుక ఉన్న అర్థమేంటని మహిళలు ప్రశ్నించారు.

## ఏపీ రైతులకు కేంద్రం శుభవార్త..

2



అమరావతి, (నినాదం): రాష్ట్ర రైతులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కందిపప్పు సేకరణ గడువును పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. కందిపప్పు సేకరణను మరో 15 రోజులకు పొడిగింపుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుపుతూ.. ఈ నిర్ణయంలో త్వరితగతిన సహకరించి రైతులకు ఎంతో ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఆదిలాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం..

పిడుగుపాటుకు ఆరుగురి మృతి

2

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టనబెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్త నాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మం డలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్క జొన్న విత్తులు వేసే క్రమం లోఉరుములు, మెరుపులతో కూడిన వర్షంవచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అం దరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజన(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ఝురి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరిలించారు.

తల్లికి వందనం

## 67 లక్షల మందికి రూ. 10,091కోట్లు

సీఎం చంద్రబాబు

"సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం.. 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం..



ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చెప్పారు.

– అమరావతి, (నినాదం)

"సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం. పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం. 'తల్లికి వందనం' పథకం 67 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నాం. దీనికోసం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళ్తుంది. గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం. అయితే అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం. గత ప్రభుత్వం 42,61,965 మందికి ఇస్తే.. మేం 67,27,164 మందికి వర్తింపజేశాం. అప్పటితో పోలిస్తే అదనంగా 24,65,199 మందికి ఇస్తున్నాం. అప్పుడు రూ.5,540 కోట్లు కేటాయిస్తే.. ఇప్పుడు రూ.8,745 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం. తల్లి లేకపోతే తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు జిల్లా కలెక్టర్ నిర్ధరించిన ప్రకారం వారి ఖాతాల్లో వేస్తాం. తల్లికి వందనం జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్ది సహాయం అందిస్తాం. దానికోసం జూన్ 26 వరకు ఫిర్యాదులు స్వీకరించి 30న తుది జాబితాను ప్రకటిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.



## "సివిల్ సప్లైస్" డిపార్ట్మెంట్‌లో నా ఒక్కడి మీదనే క్రిమినల్ కేసు

2

# ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ: కేంద్ర మంత్రి

**అహ్మదాబాద్, జూన్ 12(నినాదం):**

అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘటన చోటు చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు.విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల



సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

## విమాన ప్రమాదంపై.. మోదీ దిగ్భ్రాంతి

**కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌నాయుడుతో ఆరా**

**తక్షణం వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం**

**న్యూఢిల్లీ, (నినాదం):** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయలేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## పిడుగుపాటుకు ఆరుగురి మృతి

జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగుపాట్లకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీత(35)పై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం నేల తల్లికి నమస్కరించి పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు.. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు. ఆ సమయంలో పిడుగుపడటంతోనే కుమ్మరితాండలోని ఒకే కుటుంబానికి చెందిన రైతులు బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30)లకు గాయాలయ్యాయి. తాంసీ మండలం బండలానాగాపూర్లోని రామాలయంపై పిడుగు పడటంతో పైనున్న ఆలయం గోపురం స్వల్పంగా ధ్వంసమైంది.

## సమస్యలు, ఆర్థిక సవాళ్లను దాటుకుంటూ ముందుకెళ్తున్నాం: సీఎం చంద్రబాబు

**అమరావతి, (నినాదం):** ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుందని ఏపీ సీఎం చంద్రబాబు (%జష్ఘుఅఽతీఖుమిఎబ%) తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతిరోజూ పని చేస్తున్నామన్నారు. "అనేక సమస్యలు, ఆర్థిక సవాళ్లను దాటుకుంటూ ముందుకెళ్తున్నాం. ఏడాది కాలంలోనే పేదల సేవలో, పింఛన్లు, అన్న క్యాంటీన్లు, దీపం-2, తల్లికి వందనం, మత్స్యకార సేవలో.. లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చాం. మెగా డీఎస్సీతో టీచర్ ఉద్యోగాలు ఇవ్వనున్నాం. పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేశాం. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నాం.ఈ నెలలోనే 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందిస్తాం. ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే కార్యక్రమం చేపట్టాం. రాజధాని నిర్మాణం, పోలవరం పనులను మళ్లీ గాడిన పెట్టాం. రైల్వే జోన్ సాధించాం. స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించాం. మీ ఆశీర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. ఏడాది పాలనను విజయవంతం చేయడానికి సహకరించిన, పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. సుపరిపాలనలో తొలి అడుగు ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కలిగించింది.. మలి అడుగు మరింత సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## కేంద్రం శుభవార్త..

కేంద్రమంత్రి ట్వీట్ ఇదే..

'ఆంధ్రప్రదేశ్ రైతులకు శుభవార్త. కందిపప్పు సేకరణ గడువుపై మన ప్రభుత్వ అభ్యర్థనను పరిశీలించి ఖరీఫ్ 2024%-%25 కాలానికి కంది పప్పు సేకరణ గడువును కేంద్రం మరో 15 రోజులు పొడిగించింది. సేకరణ పరిమితి 95,620 మెట్రిక్ టన్నులుగా జూన్ 26 వరకు రైతుల నుంచి కంది పప్పు మద్దతు ధరపై సేకరిస్తారు. ఈ నిర్ణయంలో త్వరితగతిన సహకరించి రైతులకు ఎంతో ఉపయోగపడేలాగా చర్యలు తీసుకున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మా ప్రత్యేక ధన్యవాదాలు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, ఎన్డీఏ ప్రభుత్వం మన రైతుల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తోంది' అంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు.

## ప్రమాదం పై పురందేశ్వరి దిగ్భ్రాంతి



**అమరావతి, (నినాదం):** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ రోజు(గురువారం) మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 242 మంది ప్రయాణికులతో లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన క్షణాల్లోనే కుప్పకూలింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. విమానం కూలిన వెంటనే ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ అలుముకుంది. కిలోమీటర్ల దూరం వరకు ఈ పొగలు వ్యాపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఈ విషాద ఘటన పై సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, ఇతర సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే.. ఈ ఘటనపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ విమానాశ్రయంలో జరిగిన విషాదకరమైన ఎయిర్ ఇండియా ప్రయాణీకుల విమాన సంఘటన షాక్‌కు గురి చేసిందన్నారు. ఈ విషాద ఘటన పై ఆమె విచారం వ్యక్తం చేశారు. అందరూ క్షేమంగా ఉండాలని ఆమె భగవంతుడిని ప్రార్థించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఎంపీ పురందేశ్వరి వెల్లడించారు.

## విమాన ప్రమాదం పట్ల వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి



తాడేపల్లి: ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గురువారం మధ్యాహ్న సమయంలో అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్‌కు వెళ్తున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కాసేపటికే సమీపంలోని కుప్పకూలి పేలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో మొత్తం ప్రయాణికులు, పైలట్లు, సిబ్బంది మొత్తం 242 మంది ఉన్నారు. వీటికి తోడు విమానం జనావాసాలపై కూలడంతో మృతుల సంఖ్య మరింత పెరిగేలా కనిపిస్తోంది.

# చంద్రాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

### 15న కలిసేందుకు అపాయింట్‌మెంట్

**అమరావతి, (నినాదం):** టాలీవుడ్‌లో ఆసక్తిపరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఆంధ్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొచ్చింది. ఈ కాలంలో టాలీవుడ్ ప్రముఖులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవకపోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. తన అసహనాన్ని బహిర్గతం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు పవన్ సూచనలను సానుకూలంగా తీసుకున్నారు. దిల్ రాజు అయితే, 'పవన్ గారు నాకు అన్నలాంటివారు. ఆయన చెప్పినదాన్ని పరిశీలించకుండా ఉండలేం' అని పేర్కొన్నారు. దీంతో టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఏపీ సీఎం చంద్రబాబును కలవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు అప్పాయింట్ మెంట్ కోరినట్టు- సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు- తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్రబాబుకు వివరించనున్నారు. చంద్రబాబును కలిసే పక్రియకు పవన్ కళ్యాణ్ సారథ్యం వహించ నున్నట్లు సమాచారం. ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చే అవకా శం ఉందని తెలుస్తోంది. కాగా, పవన్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా థియేటర్లపై తీసుకున్న కొన్ని నిర్ణయాలు పవన్ కళ్యాణ్‌కి నచ్చకపోవడంతో, సినీ రంగంపై నేరుగా వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ సమయంలో అల్లు అరవింద్, దిల్ రాజు వంటి నిర్మాతలు స్పందిస్తూ పవన్ కళ్యాణ్ సినిమాని ఆపే దమ్ము ఎవరికి ఉందని కామెంట్ చేశారు. ఏది ఏమైన ఇప్పుడు టాలీవుడ్ ప్రముఖులు చంద్రబాబుతో భేటి కానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# టేకాఫ్ అయిన కాసేపటికే



అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

### విమాన ప్రమాదంపై చంద్రబాబు షాక్

**అమరావతి, (నినాదం):** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమానం ప్రమాదంతో షాక్‌కు గురైనట్లు సీఎం తెలిపారు. చనిపోయిన ప్రయాణికుల కుటు-ంబాలకు, సిబ్బంది కుటు-ంబాలకు, స్థానిక ప్రజల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా లండన్‌కు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విషాదకరమైన ప్రమాదంతో దిగ్భ్రాం÷-రతికి గురైనట్లు- తెలిపారు. ఈ ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 242 మందితో ప్రయాణిస్తున్న విమానం మేఘని నగర్ సమీపంలో బయలుదేరిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటు-ంబాలకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. ఈ వినాశకరమైన సంఘటనలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. త్వరితగతిన రక్షణ, ఉపశమనం, కారణంపై సమగ్ర దర్యాప్తును చేపట్టాలని కోరారు. మృతుల కుటు-ంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కేంద్రానికి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

**హైదరాబాద్, (నినాదం):** అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## చిత్రపరిశ్రమలో మరో విషాదం

**నిర్మాత కె. మహేంద్ర మృతి**

గుంటూరు,జూన్12(ఆర్ఎన్ఎ): ప్రముఖ దర్శకుడు ఏఎస్ రవి కుమార్ మృతిని మరిచిపోకముందే టాలీవుడ్ ఇండస్ట్రీలో మరో విషాదం చోటుచేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో సీనియర్ నిర్మాతగా, ఏఏ ఆర్ట్స్ అధినేతగా పేరు గాంచిన కె. మహేంద్ర (79) బుధవారం అర్ధరాత్రి కన్నుమూయడంతో ఇండస్ట్రీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కె. మహేంద్ర మరణవార్తతో పలువురు సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కే మహేంద్ర పూర్తి పేరు కావూరి మహేంద్ర కాగా, ఆయన స్వస్థలం గుంటూరు. ఫిబ్రవరి 4, 1946లో జన్మించారు. దర్శకుడు కావాలని అనుకున్నారు. సీనియర్ దర్శకులు కే ప్రత్యగాత్మ, కే హేమాంభరధర రావు దగ్గర దర్శకత్వ శాఖలో పని చేశారు. ప్రొడక్షన్ కంట్రోలర్ కింద పలు చిత్రాలకు ఆయన సేవలు అందించారు. 'ప్రేమించి పెళ్లి చేసుకో (1977) చిత్రం సినిమాతో నిర్మాతగా మారారు. ఆ తర్వాత 'ఏది పుణ్యం? ఏది పాపం?', 'ఆరని మంటలు', 'తోడు దొంగలు', 'బందిపోటు- రుద్రమ్మ', 'ఎదురులేని మొనగాడు', 'ధాకూరాణి', ప్రచండ భైరవి', 'కనకదుర్గ వ్రత మహాత్మ్యం' తదితర చిత్రాలు మహేంద్ర నిర్మించారు. శ్రీహరిని హీరోగా పరిచయం చేస్తూ 'పోలీస్' చిత్రం నిర్మించిన ఆయన మళ్లీ శ్రీహరితోనే 'దేవా' సినిమాను నిర్మించారు. మహేంద్రకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన కుమార్తెను మాదాల రవి వివాహం చేసుకున్నారు. కొద్దికాలం క్రితమే మహేంద్ర తనయుడు జీతు మరణించాడు. కాజల్ అగర్వాల్ తెలుగు తెరకు పరిచయమైన నందమూరి కళ్యాణ్ రామ్ - దర్శకుడు తేజల 'లక్ష్మీ కళ్యాణం' నిర్మించింది మహేంద్రనే. యాంగ్రీ స్టార్ రాజశేఖర్ హీరోగా 'అర్జున్', ఊహ నటించిన 'ప్రేమ లేని పుట్టిల్లు', కరోనాకు ముందు పోసాని కృష్ణమురళి నటించిన 'దేశముదుర్లు' సినిమాలు కూడా మహేంద్ర కూడా ఈయన నిర్మాణంలో రూపొందినవే.. రాజశేఖర్ నటించిన 'అర్జునా' సినిమా ఇంకా విడుదల కాలేదు. అయితే కుమారుడి మరణం మహేంద్రను మానసికంగా కుంగదీసిందని సన్నిహితుల సమాచారం.

## బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడిన విమానం..!



**అహ్మదాబాద్:** అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 జనావాసాల్లో పడింది. దీనిలోని కొన్ని భాగాలు అక్కడే ఉన్న బీజే మెడికల్ కాలేజీ యూజీ హాస్టల్ భవనాలపై పడ్డాయి. దీంతో భారీఎత్తున మంటలు చెలరేగాయి.ఈదుర్ఘటనలో ఐదుగురు విద్యార్థులు చనిపోయినట్లు ఓఆంగ్ల మీడియా ఛానల్ పేర్కొంది.కనీ సం పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది.మృతి చెం దిన వారిలో నలుగురు అండర్ ఎంబీబీఎస్, ఒక పీజీ విద్యార్థి ఉన్నారు.

అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానం ప్రమాదం జరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీశారు. విద్యార్థుల భోజనాలు చేస్తున్నప్పుడు ఈ ఘటన చోటు చేసుకోవడంతో మెస్‌లో ప్లేట్లు, ఆహారం చిందరవందరగా పడిన దృశ్యాలు వైరల్‌గా మరాయి. ప్రస్తుతం మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. వడోదర నుంచి మరో రెండు బృందాలను ఇక్కడికి తరలిస్తున్నారు. ప్రమాదస్థలి నుంచి అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి వరకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేశారు.

# విమాన ప్రమాదంపై పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్స్పం దించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిం దని ఎమోషనల్ అయ్యారు. ప్రయాణికులు అలాగే సిబ్బంది సురక్షితంగా బయటపడాలని ప్రార్థిస్తున్నట్లు... వెల్లడించారు డిప్యూటీ ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని.. వెల్లడిం చారు. ఈ ప్రమాద సంఘటనపై తెలంగాణ అలాగే ఏపీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు కూడా స్పందిం చారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమోషనల్ అయ్యారు సీఎం చంద్రబాబు. ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు కోసం ప్రార్థిస్తున్నట్లు సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

ఇది ఇలా ఉండగా.. గుజరాత్ అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. ప్రమాదవశాత్తు కూలడంతో ఒకసారిగా మంటలు చెలరేగాయి. ఇక ఈ ప్రమాద సంఘటన జరిగిన నేపథ్యంలో విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు.

# భారత్‌తో సంబంధాల బలోపేతానికి ఇదో చక్కని అవకాశం: కెనడా

ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించడానికి జీ7 ముఖ్యమైన వేదిక అని కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మనీందర్ సంధూ వ్యాఖ్యానించారు.

" కెనడా ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించేందుకు జీ7 ఓ ముఖ్యమైన వేదిక. పరస్పర ఆర్థిక సహకారం, జాతి భద్రతకు సంబంధించిన అంశాల గురించి విపులంగా చర్చించేందుకు అవకాశం ఉంటుంది. కొంతమంది నాయకులను ఆహ్వానించడంపై స్థానిక నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ, ఈ ఆర్థిక సంక్షోభ సమయంలో పరస్పరం సహకరించుకోవాలి. మన సమస్యలు కొన్నిం టిని పరిష్కరించుకోగలగాలి. విమర్శలకు పదునుపెడుతున్న నాయకులు ఈ విషయాన్ని గుర్తిస్తారని భావిస్తున్నాను" అని మనీందర్ మీడియాకు తెలిపారు. జీ7 సదస్సులో ప్రధానంగా జాతి భద్రత, విదేశీ జోక్యం అంశాలపై చర్చించబోతున్నట్లు ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే స్పష్టం చేశారన్న ఆయన.. పరస్పర ఆర్థిక సహకారంపైనా సదస్సులో చర్చించబోతున్నట్లు తెలిపారు. మరోవైపు కెనడా గడ్డపై హింసకు తావులేదని మనీందర్ పునరుద్ఘాటించారు. భారత్‌తో దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్నా, ముఖాముఖి మాట్లాడాలన్నా జీ7 సదస్సు ఓ చక్కని వేదికని పేర్కొన్నారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరే గాయి. క్రమంగా ఇరుదేశాల మధ్య సంబం ధాలు బలహీనపడ్డాయి. ఈ నేపథ్యంలోనే మనీందర్ తాజా వ్యాఖ్యలు చేశారు.

# "సివిల్ సప్లైస్" డిపార్ట్మెంట్‌లో నా ఒక్కడి మీదనే క్రిమినల్ కేసు పెట్టారు

## మాజీ మంత్రి నాని



మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. చరిత్రలో మొదటి సారి.. "సివిల్ సప్లైస్" డిపార్ట్మెంట్‌లో నా ఒక్కడి మీదనే క్రిమినల్ కేసు పెట్టారని మండిపడ్డారు. అలాగే తాను కలలో కూడా తప్పుడు మార్గంలో వచ్చిన ఒక్క రూపాయి కూడా తన ఇంట్లోకి తీసుకురాలేదని అన్నారు. తనపై, తన భార్య పై పెట్టిన అక్రమ కేసులకు ఎప్పటికి భయపడబోమని మాజీ మంత్రి నాని చెప్పుకొచ్చారు. అలాగే తాను మంత్రిగా ఉన్న సమయంలోనే మచిలీపట్నం లో అనేక అభివృద్ధి పనులు చేశానని, ఆ పనులను ప్రస్తుత మంత్రి ప్రారంభిస్తున్నారని, దీంతో అతని ముఖంలో సంతోషం కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. స్థానిక మంత్రికి పేర్ని నాని ని అరెస్ట్ చేస్తేనే సంతోషం కలిగేలా ఉందని.. అందుకే తనపై తప్పుడు కేసులు పెడుతున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# గవర్నర్‌ని కలిసిన వైఎస్సార్‌సీపీ నేతలు



**విజయవాడ, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు నేతలు కలిశారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు.. గవర్నర్ నజీర్‌ను కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు అరుణ్, రాహుల్, మేయర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు శైలజా రెడ్డి, బెల్లం దుర్గలు ఉన్నారు.

అనంతరం దేవినేని అవినాష్ మాట్లాడుతూ. . 'గవర్నర్‌ని కలిసి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు వివరించాము. స్థానిక ప్రజాప్రతినిధుల చేస్తున్న ఇసుక అక్రమ రవాణా పై వివరించాము. మహిళలపై జరుగుతున్న హత్యాచారాలు, అక్రమ కేసులు, సూపర్ సిక్స్ అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం, శాతవాహన కాలేజ్ అంశం, సాక్షి కార్యాలయంపై దాడి , జగన్ పోన్నూరు టూర్ లో రాళ్ళ దాడిపై వినతిపత్రం అందించాం' అని అన్నారు.

మల్లాది విష్ణు మాట్లాడుతూ.. '10 అంశాలతో కూడిన వినతి గవర్నర్ కి ఇచ్చాం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం , అక్రమ అరెస్టులు అన్ని వివరించాము. గవర్నర్తగు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. గత హయాంలో జరిగిన మంచి కార్యక్రమాలు తుడిచిపెట్టే పని మొదలు పెట్టారు..కూటమి నేతలు తల్లికి వెన్నుపోటు పొడిచారు.. 30లక్షల మంది పిల్లలకు అన్యాయం చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని సహజ సంపదని తెలంగాణకి అమ్మేసుకొంటున్నారు' అని మండిపడ్డారు.

## ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

## 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడి

**న్యూఢిల్లీ, (నినాదం):** దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి చాలా రోజులైంది. అలాగే జూన్ మాసం కూడా సగం రోజులైపోతుంది. కానీ ఉష్ణోగ్రతల్లో మాత్రం మార్పు రాలేదు. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతుంటే.. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తీవ్ర వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటాయని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది.వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో ఆయా రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ 20 నాటికి హిమాచల్ ప్రదేశ్‌కు, జూన్ 27 నాటికి పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేసింది. ఇక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని, కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, తలతిరగడం, అలసట, గుండె కొట్టుకోవడం వంటి వడదెబ్బ లక్షణాల కోసం జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య అధికారులు ప్రజలను కోరారు.

## 10 సప్లిమెంటరీ ఫలితాలు విడుదల..

**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు మే 19వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఫలితాలు ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతాయో అని ఎదురు చూస్తున్నారు. ఈ తరుణంలో తాజాగా ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు పదో తరగతి సప్లిమెంటరీ ఫలితాలను విడుదల చేసింది. ఈమేరకు ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు తాజాగా ప్రకటించింది. ఈ పరీక్షలకు హాజరైన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https://bse.ap.gov.in లేదా వాట్సాప్ మనమిత్ర నెంబర్ 95523 00009 ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తంగా 1,23,477 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 76.14శాతం ఉత్తీర్ణత నమోదైన ట్లు అధికారులు తెలిపారు. బాలురు 73.55 శాతం, బాలికలు 80.10శాతం ఉత్తీర్ణత నమోదైంది.

## పరీక్షలు ఆపలేం.. డీఎస్సీపై సుప్రీం

**అమరావతి, (నినాదం):** ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షల నిలిపివేతకు సుప్రీం కోర్టు నిరాకరించింది. మెగా డీఎస్సీ పరీక్షలపై స్టే ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీం విముఖత చూపించింది. ఈ కేసులో ఏపీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది. జూన్ 16 నుంచి హైకోర్టు పునః ప్రారంభమైన తరువాత అక్కడే పిటిషన్ దాఖలు చేయాలని సుప్రీం తెలిపింది.

మెగా డీఎస్సీ ఇప్పటికే ప్రారంభమైనందున వాటిని నిలిపివేయలేమని జస్టిస్ పీకే మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తేల్చిచెప్పింది. పరీక్షలు ప్రారంభమైన తరువాత మధ్యలో ఎలా ఆపేస్తామని జస్టిస్ మన్మోహన్ అన్నారు. ఏపీ ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనల్లో.. మెగా డీఎస్సీ పరీక్షకు లక్షలాది మంది ఆశావాహులు ఇప్పటికే హాజరయ్యారని, పరీక్షలు జరుగుతున్నాయని, ఈ దశలో వీటిని నిలిపివేస్తే చాలా మందికి అన్యాయం చేసినట్లు అవుతుందని, వారి ప్రాథమిక హక్కులను హరించినట్లు అవుందని చెప్పారు. ఏపీ హైకోర్టును పిటిషనర్ ఎందుకు ఆశ్రయించలేదని జస్టిస్ పీకే మిశ్రా ప్రశ్నించగా.. ఏపీ హైకోర్టుకు సెలవులు ఉన్నాయని అందుకే అదనపు పత్రాలతో సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. జూన్ 16న ఏపీ హైకోర్టు తిరిగి ప్రారంభమవుతుందని అవసరమైతే అక్కడే పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీం స్పష్టం చేసింది. ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లో 16,347 బోధనా పోస్టులను భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీని ఏర్పాటు చేశారు. దాదాపు 5.72 లక్షల మంది అభ్యర్థులు నెల రోజు పాటు ఈ పరీక్షలను రాయనున్నారని.. ఈ దశలో పరీక్షలను నిలిపివేయడం సాధ్యంకాదని సుప్రీం కోర్టు చెప్పింది.

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: 07.10.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 26.05.2025 |
|---|---|---|
| **1. రాంపల్లి పవన్ తండ్రి రాంపల్లి వెంకటేష్,** వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: ఫార్మసీ వ్యాపారం, నివాసం: ఇం.నెం. 5-244/1, సూరారం కాలనీ, 1వ ఓం జండా, స్వాగత్ నగర్ గ్రౌండ్ దగ్గర, కుత్బుల్లాపూర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, పిన్: 500055, ఫోన్: 9666694906. **2. రాంపల్లి వెంకటేష్ తండ్రి లేట్ రాంపల్లి యాదయ్య,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 5-244/1, సూరారం కాలనీ, 1వ ఓం జండా, స్వాగత్ నగర్ గ్రౌండ్ దగ్గర, కుత్బుల్లాపూర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, పిన్: 500055, ఫోన్: 9553704876. **3. జాలిగామ రూపేష్ తండ్రి ఆంజనేయులు,** వయస్సు: 33 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 6-5-16, హనుమాన్ ఆలయం దగ్గర, బాలానగర్, హైదరాబాద్, పిన్: 500042, ఫోన్: 9885501278. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు. | రుణము మొత్తం రూ. 20,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 26,84,795/- |

**MEDCLTF2303040001 - స్థిరాస్తి యొక్క వివరణ:** మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి పరిధి క్రింద, కుత్బుల్లాపూర్ మం॥, సూరారం గ్రా॥, సూరారం కాలనీ వద్ద బ్లాక్ నెం. 5తో కవర్‌చేయబడి, సర్వే నెం. 107లో 142.0 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 387లోని 300.0 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఎసిసి నిర్మాణం కలిగిన ఇం.నెం. 5-244/1 (పిటిఐఎన్ నెం. 1255501713) గల యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నెం. 5-430, **దక్షిణం:** ఇం.నెం. 5-241/ఏ/1, **తూర్పు:** ఇం.నెం. 5-449/1, **పడమర:** 15'-0" వెడల్పు రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 26.05.2025,
ప్రదేశం: బాలానగర్, హైదరాబాద్
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: 07.11.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 17.05.2025 |
|---|---|---|
| **1. కౌలూరి అరుణ భర్త కౌలూరి శ్రీనివాస చార్యులు,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: బ్యూటీ పార్లర్ వ్యాపారం, నివాసం: ఫ్లాట్ నెం: 1299, ఫ్లాట్ నెం: 101, శ్రీ దుర్గా రెసిడెన్సీ, ప్రగతి నగర్, నిజాంపేట్, హైదరాబాద్, పిన్: 500090, ఫోన్: 9705920386. **2. కౌలూరి శ్రీనివాస చార్యులు తండ్రి కౌలూరి గంగా చార్యులు,** వయస్సు: 53 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఫ్లాట్ నెం: 1299, ఫ్లాట్ నెం: 101, శ్రీ దుర్గా రెసిడెన్సీ, ప్రగతి నగర్, నిజాంపేట్, హైదరాబాద్, పిన్: 500090, ఫోన్: 9908610390. **3. వి. వెంకట రవి కుమార్ రాజు తండ్రి ఆంజనేయ రాజు,** వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం: బి-11/ఎఫ్-12, ఎంఐజి - ఎ, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, పిన్: 500072, ఫోన్: 9063377779. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు. | రుణము మొత్తం రూ. 20,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 32,07,486/- |

**AMRPTTF2308240003 - స్థిరాస్తి యొక్క వివరణ:** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, బాచుపల్లి మం॥, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బాచుపల్లి గ్రా॥, లహరి ఎస్టేట్స్ వద్ద సర్వే నెంబు. 165,166,167,178 & 179 లలో 266.66 చ॥గ॥లు లేదా 222.96 చ॥మీ॥ల విస్తీర్ణము గల బ్లాక్ నెం. 83లో ప్లాట్ నెం. 1299లోని "శ్రీ దుర్గా రెసిడెన్సీ" అను భవన కాంప్లెక్స్ నందు మొత్తం భూమి 266.66 చ॥గ॥ల నుండి 33.0 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 1000.0 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కామన్ ఏరియా & కార్ పార్కింగ్‌లతో కలుపుకొని స్తంభాలు బీమ్‌లు మరియు రూఫ్‌తో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 101, డోర్ నెం. 5-128/1299/101 (పిటిఐఎన్ నెం. 1266302824) గల యావదాస్తి. **సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 1298, **దక్షిణం:** ప్లాట్ నెం. 1300, **తూర్పు:** 30'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 1286. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 1298, **దక్షిణం:** ప్లాట్ నెం. 1300, **తూర్పు:** 30'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ఫ్లాట్ నెం. 102.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 17.05.2025,
ప్రదేశం: కూకట్‌పల్లి, హైదరాబాద్
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: 07.11.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 17.05.2025 |
|---|---|---|
| **1. లక్ష్మీ బాయి కేరాఫ్ ఎస్. నరేష్ సింగ్,** వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: శారీస్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 14-1-350, ఫ్లాట్ నెం. 101, శ్రీ శ్యామ్ రెసిడెన్సీ, ఆఘాపుర, సీతారాంపేట, నాంపల్లి, హైదరాబాద్, పిన్: 500001, ఫోన్: 8328664320. **2. ఎస్. నరేష్ సింగ్ తండ్రి ఎస్. నంద కిషోర్ సింగ్,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: శారీస్ బిజినెస్, ఇం.నెం. 14-1-350, ఫ్లాట్ నెం. 101, శ్రీ శ్యామ్ రెసిడెన్సీ, ఆఘాపుర, సీతారాంపేట, నాంపల్లి, హైదరాబాద్, పిన్: 500001, ఫోన్: 9182727745. **3. భీమ్ సింగ్ తండ్రి గజానంద్ సింగ్,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: మొబైల్స్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 13-2-339, ఉప్పర్, ధూల్‌పేట్, జాలి హనుమాన్, హైదరాబాద్, పిన్: 500006, ఫోన్: 7989355495. **4. నంద కిషోర్ సింగ్ తండ్రి లేట్ శ్యామ్‌లాల్,** వయస్సు: 62 సంవత్సరాలు, వృత్తి: శారీస్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 14-1-350, ఫ్లాట్ నెం. 101, శ్రీ శ్యామ్ రెసిడెన్సీ, ఆఘాపుర, సీతారాంపేట, నాంపల్లి, హైదరాబాద్, పిన్: 500001, ఫోన్: 9182727745. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు. | రుణము మొత్తం రూ. 20,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 34,51,852/- |

**BLNGRTF2312280011 - స్థిరాస్తి యొక్క వివరణ:** హైదరాబాద్, ఆఘాపుర, సీతారాంపేట్ వద్ద శ్రీ శ్యాం రెసిడెన్సీగా పిలువబడే అపార్ట్‌మెంట్ యొక్క 452.83 చ॥గ॥లలో 50 చ॥గ॥ల అవిభాజ్యవాటాతోపాటు 1767 చ॥అ॥ల కామన్ ఏరియాలు మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్ మున్సిపల్ నెం. 14-1-350 & 14-1-350/1, మొదటి అంతస్తు మున్సిపల్ నెం. 14-1-350 & 350/1/101 (పిటిఐఎన్ నెం. 1051401920) గల ఫ్లాట్ నెం. 101 యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 1298, **దక్షిణం:** ప్లాట్ నెం. 1300, **తూర్పు:** 30'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 102. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్ 7 అడుగుల వెడల్పు, స్టెయిర్‌కేస్ మరియు లిఫ్ట్, **పడమర:** ఖాళీ ప్రదేశం.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 17.05.2025,
ప్రదేశం: నాంపల్లి, హైదరాబాద్
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: 07.11.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 17.05.2025 |
|---|---|---|
| **1. వల్లెపు వెంకన్న తండ్రి వల్లెపు బిక్షం,** వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: సివిల్ కన్‌స్ట్రక్షన్స్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 5-16-3, శ్రీ రామ్ కాలనీ, జల్‌పల్లి, బాలాపూర్, రంగా రెడ్డి జిల్లా, పిన్: 500005, ఫోన్: 9849926773. **2. వల్లెపు సరిత భర్త వల్లెపు వెంకన్న,** వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 5-16-3, శ్రీ రామ్ కాలనీ, జల్‌పల్లి, బాలాపూర్, రంగారెడ్డి జిల్లా, పిన్: 500005, ఫోన్: 8008587901. **3. కొడిదెల గణేష్ తండ్రి కొడిదెల ఉప్పలయ్య,** వయస్సు: 24 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం. 4-97/3, మద్దిరాల (గ్రా॥), సూర్యాపేట (మం॥), నల్గొండ (జిల్లా), పిన్: 508221, ఫోన్: 8886144166. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు. | రుణము మొత్తం రూ. 23,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 42,68,211/- |

**KUTPLTF2406140009 - స్థిరాస్తి యొక్క వివరణ:** వరంగల్ జిల్లా, ఖిల్లా వరంగల్ మం॥, బొల్లికుంట గ్రా॥ వద్ద సర్వే నెం. 459 & 475 లలో 199.72 చ॥గ॥లు లేదా 166.98 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 2 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 3, **దక్షిణం:** ప్లాట్ నెం. 1, **తూర్పు:** ముస్కుల రాఘవ రెడ్డి యొక్క భూమి, **పడమర:** 30 అడుగుల వెడల్పు ప్యాసేజ్.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 17.05.2025,
ప్రదేశం: బాలాపూర్, రంగారెడ్డి (జిల్లా)
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

### విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసమే

# ప్రభుత్వ పాఠశాలలు : జిల్లా విద్యాధికారి



**ధర్మారం జూన్ 12 ( నినాదం న్యూస్):** విద్యార్థుల సంపూర్ణ వికాసానికి, సమగ్ర అభివృద్ధి పెంపొందించుటకే ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నా యని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. గురువారం ఉదయం ధర్మారం మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆమే సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా నెలకొని ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిని వివిధ రంగాల్లో నిష్ణా తులుగా తీర్చిదిద్దే అనుభవం కలిగిన ఉపాధ్యా యులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని అన్నారు. గత సంవత్స రం ధర్మారం మండలం పదవతరగతి ఫలితాల్లో , ఎఫ్.ఎల్.ఎన్ చాంపియన్ షిప్ పోటిల్లో అగ్రభాగాన నిల వటం ఇక్కడి ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనం అని అన్నారు. తర్వాత ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యా హ్న భోజనం స్వయంగా తిని మధ్యాహ్నభోజన ఏజెన్సీల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఈ రోజు నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ వివరాలను సమీక్షించారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్త కాలు, యూనిఫామ్స్ అందించారు. నూతనంగా పాఠశాలల్లో చేరిన విద్యారలకు అడ్మిషన్ వివరాలను ఉపాధ్యా యులను అడిగి తెలుసుకున్నారు. నూతన ప్రవేశాల్లో ప్రాథమిక పాఠశాల భేష్. పత్తిపాక ప్రాథమిక పాఠ శాలలో మొదటి రోజే పద్నాలుగు మంది విద్యార్థులు ప్రవేశం పొందటం పట్ల జిల్లా విద్యాధికారి మాధవి ఉపా ధ్యాయ బృందాన్ని అభినందించి విద్యార్థులకు ప్రవేశ పత్రాలను స్వయంగా అందించారు. ప్రవేటు పాఠశాలల నుండి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. మండల విద్యా ధికారి ప్రభాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి పాఠశాలలను బలోపేతం చేయడానికి ముందుకురావటం మంచి పరిణామం అనీ మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా పెద్దఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పిస్తూ అన్ని పాఠశాలల్ని బలోపేతం చేయటానికి కంకణబద్దులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఖండే రావు పరీక్షిత్ నరేందర్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,కాంప్లెక్ష్ రిసోర్స్ పర్సన్ ప్రేం సాగర్ ఉపాధ్యాయబృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళ స్థలంలో ట్యాంక్ నిర్మాణం

- పరిహారం ఇస్తామని, లేక ఉపాధి కల్పిస్తామని మొఖం చాటేసిన వైనం
- న్యాయం కోసం ప్రజా భవన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టు బాధిత మహిళ



**ఆళ్లపల్లి జూన్ 12 నినాదం న్యూస్ :** ఆళ్ళపల్లి మండల పరిధిలోగల మర్కోడు పంచాయితీ లోని జిన్నెలగూడెం లోని ధలిత వర్గానికి చెందిన, ఆంబోజు తిరుపతమ్మకు చెందిన సర్వే నెంబర్ 96/1ఇ లో 14గుంటల పట్టా భూమి వుంది. ఆ భూమిలో మిషన్ భగీరథ ట్యాంకు నిర్మాణానికి అనువుగా వుందని అప్పటి అదికారులు సదరు మహిళను సంప్రదించి, మీ స్థలంలో ట్యాంక్ నిర్మిస్తాము, ఇందుకు మీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భృతికల్పిస్తాము, లేక పోతే పరిహారం ఇస్తామని సదరు మహిళను ఒప్పించి చేతులు దులుపుకోవడంతో గురువారం బాధిత మహిళ మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటే శ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసి దరఖాస్తు అందజేసి తమ గోడును వెళ్లబుచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. పరిహారం వస్తుందని ఆశ పడి తిరుపమ్మ ట్యాంకు నిర్మాణానికి ఒప్పుకుంది. వెంటనే సదరు ఏఈ, కాంట్రాక్టులు చకచకా ట్యాంక్ నిర్మాణం చేసారు. కానీ తిరుపతమ్మ కిచ్చిన వాగ్దానం మరిచారు. కొంత కావడం ఎదురు చూసిన తిరుపతమ్మ సదరు మిషన్ భగీరథ సంభందిత అదికారులను సంప్రదించే సమయానికే అప్పటి ఏఈ బదిలీ అయ్యారు, తన గోడును స్తానిక నాయకులు ద్వారా అధికారులకు తెలిపే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది, గత నాలుగేళ్ళుగా ఎదురు చూస్తూనే వుంది. ఇప్పటివరకు సంభందిత మిషన్ భగీరథ అధికారులు పట్టించు కోలేదు. ఆమెకున్న ఆదారం 14 గుంటల భూమి మాత్రమే దానినైనా అమ్ముదామనుకుంటే టాంక్ నిర్మాణం రోడ్‌కు దగ్గరగా నిర్మించారు వెనుకున్న భూమి ని కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు, తిరుపతమ్మకు అనారోగ్యం దిన గండం అన్నట్లు గా వుంది ఆమెకు నెల నెలా రెండు నుంచి మూడు వేలు మందులకే ఖర్చు ప్రతిరోజు కూలికి వెలితే తప్ప పూట గడవని పరిస్తితి,భర్త లేదు కూలి పని చేస్తూ ఇద్దరు పిల్లలను చదివిస్తుంది, కుటుంబ పోషణకు అప్పులు ఊబిలో కూరు కుంది, ఇప్పటికైనా అధికారుల్ను స్పందించి న్యాయం చేయాలని వేడుకుంది ఆసరా కల్పిస్తామని మాట ఇచ్చి మోసం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ డిమాండ్ చేశారు.


## వరి ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్



**ఆసిఫాబాద్ ,జూన్ 12, (నినాదం న్యూస్):** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, తూకం వేయని ధాన్యాన్ని టార్పలిన్ కవర్లు కప్పి రక్షించాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో ధాన్యం తడిసి నష్టపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు, రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వినోద్, కొనుగోలు కేంద్రం నిర్వహకులు, రైతులు పాల్గొన్నారు.

## తార్నాకలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి తార్నాక డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో బడిబాట 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న టెక్స్ట్ బుక్స్, యూనిఫార్ములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడు తూ, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపడుతున్న పథకాలు, ఉదాహరణకు డిజిటల్ తరగతి గదులు, సైన్స్, గణితం, ఇంగ్లీష్ ల్యాబ్స్, వృత్తిపరమైన కోర్సులు (బైండింగ్, ఎలక్ట్రికల్, టైలరింగ్), ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫార్ములు, పాఠ్య పుస్తకాలు, ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత బస్ పాస్, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, VI నుండి X తరగతులకు కంప్యూటర్ తరగతుల వంటి అనేక ప్రోత్సాహక కార్యక్రమాలను వివరించారు. డిప్యూటీ మేయర్ గారు ప్రైవేట్ పాఠశాలలతో పోల్చి ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాల వల్ల విద్యార్థులకు లభిస్తున్న ప్రోత్సాహాన్ని వివరించారు. పిల్లలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని గొప్ప విజయాలను సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ బాలు నాయక్ , టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## Altum Credo Home Finance — అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ఫ్లోర్ నెం.7, కల్పతరు ఇన్సినియా, వాక్డేవాడి, శివాజీనగర్, పూణె-411005, మహారాష్ట్ర (ఇండియా)

**అనుబంధము-4 - స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (**SARFAESI చట్టం 2002**) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (**"ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్"**) లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసుల ప్రకారము రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) (ఇకముందు రుణగ్రహీతలుగా రిఫర్ చేయబడును) నోటీసులో తెలిపిన మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడు విధంగా సదరు చట్టంలోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకునుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా/ భౌతికంగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని మరియు ఆస్తితో జరిపే ఏవేని వ్యవహారములు దిగువ తెలిపిన మొత్తాన్ని మరియు దానిపై వడ్డీకి సంబంధించి ACHFL చార్జీకి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| రుణగ్రహీత(లు)/ సహ- రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు / రుణ ఖాతా నెం. | |
|---|---|
| 1. దరావత్ నాగరాజు (దరఖాస్తుదారు) 2. దరావత్ చిట్టి (సహ-దరఖాస్తుదారు) ఖాతా నెం. S169208000013 | |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ** | |
| సూర్యాపేట జిల్లా, చివ్వెమల మండలం, సూర్యానాయక్ తండా గ్రామ పంచాయితిలో గల 511 చ.గ.లు, 427-24 చ.మీ.ల విస్తీర్ణం మొత్తం ఇంటి స్థలం 928 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో ఇం.నెం.7-89/ఎ (అస్సెస్‌మెంట్ నెం.154) **సరిహద్దులు: తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** దీరావత్ సైదులు ఇల్లు, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** దీరావత్తు వీరన్నల్ ఇల్లు. | |
| **డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం** | |
| 11 మార్చి, 2025. రూ.9,40,211.00 (రూపాయలు తొమ్మిది లక్షల నలభై వేల రెండు వందల పదకొండు మాత్రమే) | |
| ఎన్‌పిఏ తేది.28.02.2025 | స్వాధీనతా తేది.11.06.2025 |

**రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన నోటీసు**

రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)ను హెచ్చరించడమేమనగా ఆస్తి బహిరంగ వేలము/ టెండర్ల ద్వారా ఇక మీదట ఎప్పుడైనా విక్రయించవచ్చును. మరియు అందువలన సెక్యూరిటీ (ఇంటరెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 6, 8 & 9 క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.

సం/-
ప్రదేశం : సూర్యాపేట, తెలంగాణ
అధీకృత అధికారి
తేదీ: 13.06.2025
అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)

## Muthoot Finance — వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300,
Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

**కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.**

**మొదటి వేలం తేదీ : 16.06.2025,10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నెం. 8-59 నుండి 8-59/3 1వ అంతస్తు, భగత్ సింగ్ రోడ్ (జోగిపేట తాలూకా)**

**2వ వేలం తేదీ : 18.06.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.2, NH9. 1వ అంతస్తు, పోలీస్ స్టేషన్ పక్కన, పోతిరెడ్డిపల్లి "X" రోడ్డు, సంగారెడ్డి (సంగారెడ్డి జిల్లా)**

జోగిపేట(AP)(4443) - MSL- 9102,

గమనిక:- వేలం వేసే తేదీ (16.06.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : నిజామాబాదు
Date : 13.06.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

## FEDBANK — FEDBANK FINANCIAL SEVICES ITD. — స్వాధీనతా ప్రకటన

నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.1101, 11వ అంతస్తు , సిగ్నస్, ప్లాట్ నెం.71ఎ, వై, పాస్‌పోలి, ముంబయి-400087

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **16.01.2025 తేదీతో** గల డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు : **1) శ్రీమతి శెర్పల్లి పద్మ (రుణగ్రహీత) (2) శ్రీ శెర్పల్లి యెల్లేష్ (సహ- రుణగ్రహీత)**లను సదరు నోటీసులో తెలిపిన మొత్తము **రుణ ఖాతా నెం. FEDBPP0HL0529749, తేది: 11.01.2025** నాటికి రూ. **27,03,298.43 (రూపాయలు ఇరవై ఏడు లక్షల మూడు వేల రెండు వందల తొంభై ఎనిమిది మరియు పైసలు నలభై మూడు మాత్రమే)** అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ + అన్ని వ్యయాలు, చార్జీలు మరియు అనుషంగిక ఖర్చులు మొదలైన వాటితో పాటు సదరు డిమాండ్ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
పైన తెలిపిన రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు పైన తెలిపిన మొత్తాన్ని నిర్దిష్టమైన కాలవ్యవధిలోగా తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారం వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని **09 జూన్, 2025**న **లాంఛనప్రాయంగా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(ల), హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా దిగువ తెలిపిన ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఒకవేళ జరిపినట్లయితే ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం **రుణ ఖాతా నెం. FEDBPP0HL0529749, తేది: 11.01.2025** నాటికి **రూ. 27,03,298.43 (రూపాయలు ఇరవై ఏడు లక్షల మూడు వేల రెండు వందల తొంభై ఎనిమిది మరియు పైసలు నలభై మూడు మాత్రమే)** + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, చార్జీలు, అనుషంగీక ఖర్చులు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)ను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**తనఖా ఆస్తి వివరణ: షెడ్యూల్-1 : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, శామీర్‌పేట్ మండలం, బాబాగూడ గ్రామం మరియు గ్రామపంచాయతీలో గల గ్రామకంఠంలో గ్రౌండ్‌ఫ్లోర్‌పై 540 చ.అ.ల (ఆర్‌సిసి) ప్లింత్ ఏరియాతో 195 చ.గ.లు లేదా 163.02 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీ స్థలంలో నిర్మించిన నెం.7-92/1 (అసెస్‌మెంట్ నెం.52) గల నివాస ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : రోడ్, పడమర : కెందాడి రాంరెడ్డి ఇల్లు, ఉత్తరం : రోడ్డు మరియు ఖాళీ స్థలం, దక్షిణం : నార్మల సుగుణ ఇల్లు.**

తేది : 13.06.2025, ప్రదేశం : మేడ్చల్-మల్కాజిగిరి
సం/- అధీకృత అధికారి, ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: 07.06.2023 | డిమాండ్ నోటీసు తేదీ: 19.05.2025 |
|---|---|---|
| **1. శ్రీ శ్రీనివాస రైస్ ట్రేడర్స్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ ముత్తంగి శ్రీనివాస్, తండ్రి ఎం. గోపాల్,** వయస్సు: 41 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 7-74, భానూర్ (గ్రా॥), పటాన్‌చెరు (మం॥), సంగారెడ్డి జిల్లా, పిన్: 502305, ఫోన్: 9705565173. **2. ముత్తంగి శ్రీనివాస్ తండ్రి ఎం. గోపాల్,** వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: రైస్ ట్రేడింగ్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 1-94, భానూర్ (గ్రా॥), పటాన్‌చెరు (మం॥), సంగారెడ్డి జిల్లా, పిన్: 502305, ఫోన్: 9948965173. **3. ముత్తంగి శకుంతల, భర్త ఎం. శ్రీనివాస్,** వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 1-94, భానూర్ (గ్రా॥), పటాన్‌చెరు (మం॥), సంగారెడ్డి జిల్లా, పిన్: 502305, ఫోన్: 7416965173. **4. అబ్దుల్ హఫీజ్ తండ్రి అబ్దుల్ గఫార్,** వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 3-53, భానూర్ (గ్రా॥), పటాన్‌చెరు (మం॥), సంగారెడ్డి జిల్లా, పిన్: 502305, ఫోన్: 9948784873. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు. | రుణము మొత్తం రూ. 20,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 19,25,388/- |

**AMRPTTF2202180002 - స్థిరాస్తి యొక్క వివరణ: ఐటం నెం. 1:** సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మం॥, భానూర్ గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెంబు. 217/ఎఎలో 278.5 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ముత్తంగి మధుసూదన్ యొక్క ఖాళీ ప్లాటు, **దక్షిణం:** 9' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ఉట్ల నారాయణ యొక్క ఖాళీ స్థలం, **పడమర:** ముత్తంగి యాదమ్మకు అమ్మబడిన మొహమ్మద్ ఇబ్రహీం యొక్క భూమి.
**ఐటం నెం. 2:** సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మం॥, ఇంద్రేశ్వరం గ్రా॥, ఆనంద్‌నగర్ వద్ద సర్వే నెంబు. 35/ఎ, 36/ఎ, 35/ఇ, 36/ఇ, 35/ఇఇ, 36/ఇఇ, 35/ఎ & 36/ఎఎ లలో 150 చ॥గ॥లు దానికి సమానమైన 125.4 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 195 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 196, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 202.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 19.05.2025,
ప్రదేశం: పటాన్‌చెరు (మం॥), సంగారెడ్డి (జిల్లా)
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పోషణతో కూడిన విద్య అందించడం లక్ష్యం

### కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి



**కోరుట్ల, (నినాదం న్యూస్) :** అంగన్ వాడీ కేంద్రాలలో పోషణతో కూడిన విద్యను అందించడమే లక్ష్యమని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని బుడిగ జంగాల కాలనిలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్మ మాట – అంగన్ వాడి బాట కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణతో కూడిన విద్యను అందించేందుకు అంకితభా వంతో కృషి చేస్తున్నామని వెల్లడించారు. మూడు నుంచి ఆరేళ్ల పిల్లల నమోదు, ప్రీస్కూల్ హాజరు పెంచడం అమ్మ మాట అంగన్ వాడీ బాట లక్ష్యం అన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా అంగన్ వాడీ కేంద్రం బదులలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి సిలబసును రూపొందించారని, ఆటపాటలతో పిల్లలకు విద్య, సృజనాత్మక వెలికితీయడం జరుగుతుందని అన్నారు. అంగన్ వాడీల్లోని పిల్లలకు ప్రభుత్వం యూనిఫాం, ఆట వస్తువులు, ఫర్నిచర్, మ్యాట్లు, ప్రియ దర్శిని పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలకు అమ్మ ఒడి అనంతరం అంగన్ వాడి బడి ఒడి ద్వారా మెరుగైన సేవలు అందజేయను న్నామని తల్లిదండ్రులు దగ్గరున్న అంగన్ వాడీల్లో పిల్లల చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ సరిత, ఆయా, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


సంపాదకీయం

# పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి !

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేష్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఏపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలను మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్న విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగింది. బిఆర్ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికి కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పొలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామిక వ్యవస్థపై ఉన్నాయి. ప్రాంతీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్ధానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లోకి ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాల ఎందరో రాజకీయంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నా కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీకోసం ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండటం ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. గతేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధించినా, రాష్ట్రాన్ని పక్కదారి పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిపి తన పోరాటాన్ని వీడలేదు. కాలగుణంగా ఎన్‌డిఎతో కలసి పోరాడింది. అంతిమంగా ఏపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్ల అధికారంలో, ఓ 15 ఏళ్ల విపక్షంలో ఉన్నా. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేశారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్ఎస్ నేడు నిర్మాణాత్మక సంక్షోభంలో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కెసిఆర్ పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చు కోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. ప్రజాస్వామ్యబద్దంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఏ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారు. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను కోకుండా పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేశారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరు. దేశం కావచ్చు, రాష్ట్రం కావచ్చు ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగాలి.

# కాకలు తీరిన కమ్యునిస్టు యోధుడు నంబూద్రిపాద్

**జూన్ 13 నంబూద్రిపాద్ జయంతి**



నంబూద్రిపాద్ భారతీయ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన రాజకీయవేత్త, సిద్ధాంతకర్త. దేశ చరిత్ర లో గుర్తింపు పొందిన గొప్ప కమ్యూనిస్టు నాయకులు. భారత దేశంలో కాంగ్రెసేతర సంబంధిత కమ్యునిస్టు పార్టీ పక్షాన ఎన్నికైన తొలి ముఖ్యమంత్రిగా వినుతి కెక్కారు. మార్క్సు వాద సూత్ర బద్ధుడు, విప్లవవాది, రచయిత, చరిత్రకారుడు. మార్క్సు వాద కమ్యూనిస్టు పార్టీ ఆచరణ వాదిగా, క్రియాశీలక నేతగా, 14 యేళ్ళ పాటు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన తీసుకున్న చొరవ, ముందుచూపు గల నిర్ణయాలవలనే దేశంలో ఈనాడు జాతీయ స్థాయి సంకీర్ణ ప్రభుత్వ రాజకీయాలకు భూమిక అయిందన్న మాట వాస్తవం. నంబూద్రిపాద్ కేరళలో శ్రీకారం చుట్టిన మౌలికమైన భూ సంస్కరణలు, విద్యా సంస్కరణలను అనుకరించే ప్రయత్నాలు ఈ నాటికి ఇతర భారతీయ రాష్ట్రాలలో జరుగుతూనే ఉన్నాయి. సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి ఉన్నా, భూస్వామి కుటుంబంలో పుట్టినా శ్రామిక వర్గ లక్ష్యాలకు అంకితమై శ్రామిక విప్లవ ఉద్యమంలో అగ్ర నాయకుడిగా ఎదిగారు. ఇఎంఎస్ నంబూద్రిపాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, మార్క్సిస్టు రుషి, నిరంతర క్రియాశీలి. అవిశ్రాంత కలం యోధులు. సాహితీ విమర్శకులు. సాంస్కృతిక సైనికుడు. పాలనా చతురులు. సిద్ధాంత, ఆచరణల సంగమం. విప్లవ మేధావి. భావిత రాలకు చెరగని ఆదర్శం. ఒకనాటి భారత రాష్ట్రపతి కెఆర్ నారాయణన్ అభివర్ణించి నట్లుగా 20వ శతాబ్దపు మహెూన్నత వ్యక్తి. ఇ.ఎం.ఎస్. అనే పేరుతో ప్రసిద్ధికెక్కిన ఏలాంకుళం మనక్కళ్ శంకరన్ నంబూద్రిపాద్, (1909 జూన్ 13 - 1998 మార్చి 19) 1909 జూన్ 13 నాడు, ప్రస్తుత మలప్పురం జిల్లా పెరింతాళ్ మన్న తాలూకా ఏలాంకుళం గ్రామంలోని అగ్ర బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి పేరు పరమేశ్వరన్ నంబూద్రిపాద్. విద్యార్థి దశనుంచే శాస్త్రీయ భావాలు అలవరుచు కున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు. చిన్న వయసులోనే ఆయన వి.టి.భట్టాద్రిపాద్ మొదలయిన పెద్దవారికి చేయూతగా, కేరళ నంబూద్రి కుటుంబాలలో పాతుకు పోయిన కులవివక్ష, సాంప్రదాయ వాదం ధోరణులకు వ్యతిరేకంగా పోరాడారు. చదువుకునే రోజుల్లో భారత జాతీయ కాంగ్రెస్ సహచర్యంతో స్వాతం త్ర్య సంగ్రామంలో తీవ్ర కృషి చేసారు. 1931 లో కాలేజీని వదిలి స్వాతంత్ర్య పోరాటంలో చేరారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. అప్పటినుంచి ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన కాంగ్రెస్ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించారు. కేరళలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ స్థాపకుల్లో ఒకరుగా వున్నారు. 1934 లో ఆయన కాంగ్రెస్ పార్టీ సోషలిస్టు పార్టీ అఖిల భారత ఉమ్మడి కాలంలో కాంగ్రెస్ పార్టీకి, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్య దర్శిగా మార్క్సిజంతో పరిచయం చేశారు. 1936 లో కేరళలో కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక బృందాన్ని ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల్లో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ కేరళలో ఒక శక్తివంతమైన కమ్యూనిస్ట్ ఉద్యమం అభివృద్ధికి పునాదులు వేశారు. సామ్రాజ్య వాద వ్యతిరేక పోరాటం, భూస్వామ్య వ్యతిరేక పోరాటం. రెండు పోరాటాలకు ఆయన ప్రాతినిధ్యం వహించారు. కేరళను ఏకీకృత భాషా రాష్ట్రంగా ఏర్పర్చడానికి దారితీసిన ఐక్య కేరళ ముఖ్య ప్రతిపాదకులలో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ మొట్టమొదట 1939 లో మద్రాసు ప్రొవిన్షియల్ శాసనసభకు ఎన్నికయ్యారు. కమ్యునిస్ట్ పార్టీని విస్తృత పరచడానికి ఆయన తన వాటగా వచ్చిన ఆస్తిని పార్టీకి విరాళంగా ఇచ్చాడు. అతను 1939-42 మరియు 1948-50 మధ్య అజ్ఞాతంలోకి వెళ్ళారు. ఆయన 1941 లో భారత కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీకి ఎన్నికయ్యారు. డిసెంబరు, 1950 లో సిపిఐ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, సెక్రటేరియట్ సభ్యునిగా పని చేశారు. 1957 లో కేరళ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన మొదటి ఎన్నికలలో కమ్యూనిస్ట్ పార్టీ మెజారిటీ సాధించడంతో 1957 ఏప్రిల్ 5 నాడు కేరళ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి భారత దేశంలో మొట్టమొదటి కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రిగా రికార్డులకెక్కారు. త్వరలోనే భూ సంస్కరణల చట్టాన్ని,విద్యా చట్టాన్ని తీసుకు వచ్చారు. వివాదాస్పదమైన పరిస్థితుల్లో 1959 లో కేంద్ర ప్రభుత్వం, భారత రాజ్యాంగం లోని 356 వ ప్రకరణం అనుసరించి రాష్ట్రపతి పాలన విధిస్తూ ఆ ప్రభుత్వాన్ని కూల్చి వేసింది. కేరళ శాసన సభకు 1960-64, తిరిగి 1970-77 కాలంలో ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరించారు.1967 లో రెండవసారి ముఖ్యమంత్రి కావడానికి నంబూద్రిపాద్ ముస్లిమ్ లీగ్ తో సహా 7 పార్టీల మద్దతు స్వీకరించారు. 1964 లో సిపిఐ (ఎం) ను స్థాపించిన తరువాత ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి అందులో చేరారు. 1964 లో జరిగిన అఖిల భారత మహాసభలో పార్టీలో కేంద్ర కమిటీ మరియు పార్టీ పొలిట్ బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆయన మరణం వరకు ఈ పదవిలో కొనసాగారు. 1977 లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా పదవిని చేబట్టి 1992 వరకు ఆ బాధ్యతలను నిర్వహించారు. అన్ని వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులను సమీకరించడంలో ఆయన నాయకత్వం అమూల్యమైనది. ఒక తెలివైన మార్క్సిస్ట్ సిద్ధాంతకర్తగా, భారతీయ సమాజంలో పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజం - లెనినిజం అన్వయించడంతో పాటు భారతీయ విప్లవం యొక్క వ్యూహానికి అనుగుణంగా సాగించాల్సిన, సాగించిన కృషిని ఆయన రచించారు. ఆయన వ్రాసిన పలు గ్రంథాలలో కేరళ చరిత్ర అనే పుస్తకం బహుళ ప్రాచుర్యం పొందింది. భూమి సంబంధాలు, కేరళ, సమాజం, రాజకీయాలు, మార్క్సిస్టు తత్వశాస్త్రం, సాహిత్యం మరియు చరిత్రలపై ఆయన వ్రాసిన రచనలతో ఆయన్ను దేశంలోనే గాక ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన కమ్యూనిస్టు ఆలోచనా పరులలో ఒకరిగా గుర్తించ బడ్డాయి. విశిష్ట మార్క్సిస్ట్ సూత్రవేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ఆయన ముందు చూపుకు నిజాయితీ నిబద్ధతలకు కేరళ సాధించిన అభివృద్ధే తార్కాణం. ప్రజల యోజన ద్వారా కేరళలో అధికార, వనరుల వికేంద్రీకరణకు, అక్షరాస్యతా ఉద్యమానికి కృషి చేసారు. ఆంగ్ల, మలయాళ భాషల్లో అనేక పుస్తకాలు రచించిన నంబూద్రిపాద్ పత్రికా విలేఖరిగా కూడా సుపరిచితుడే. ఈ నాటికీ కేరళలో ఆయన పేరు, ఒకప్పటి ఈయన ప్రభుత్వ పనితీరుల గుఱించి దినదినం గొప్పగా చెప్పుకుంటూనే ఉంటారు. నంబూద్రిపాద్ 1998 మార్చి 19న మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# అన్ని దానాలలో కెల్లా రక్త దానం మిన్న'



రక్తదానం ప్రాణదానం తో సమానం. అత్యవసర సమయాలలో శస్త్రచికిత్స సమయంలో రక్తం అవసరం ఉంటుంది. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందక చనిపోయిన వారు అధిక సంఖ్యలో ఉంటున్నారు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన ప్రపంచ రక్త దాతల దినోత్సవంగా జరుపు కుంటారు. రక్త వర్గాలను కార్ల ల్యాండ్ స్టీనర్ కనుగొన్నారు 1975 సంవస్సరము లో స్వరూప కృష్ణన్,డా.జె.జి.జొలిల చొరవతో ఈ రక్త దాన దినోత్సవం ప్రారంభం అయినది. రక్త దానం చేయాలని ప్రోత్స హిస్తూ రక్త దానం ఆవశ్యకతను తెలియ పరచడం రక్తదాన దినోత్సవం ప్రాముఖ్యత గా చెప్పవచ్చు.నేటికీ గ్రామీణ ప్రాంతాలలో రక్తదానంపై ప్రజలకు యువతకు అవగాహన లేదు. రక్త దానం చేస్తే నీరసించి పోతామని, బలహీనపడి పోతామని అపోహ ప్రజల్లో బలంగా ఉంది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, రెడ్క్రాస్ లాంటివి గ్రామాల్లో ,పట్టణాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తంని సేకరిస్తున్నారు. ముఖ్యంగా యువత మాత్రం రక్తదానం అంటేనే రెండు అడుగులు వెనక్కి వేస్తున్నారు. ఒకవేళ స్వచ్ఛందంగా రక్తదానం చేసే వారికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల నుండి ప్రోత్సాహం లేకపోవడంచే రక్తదానం చేయడానికి అనేకమంది వెనుకంజ వేస్తున్న సంఘటనలు కోకొల్లలు.. రక్తదానము ఎవరు చేయవచ్చుబీ ప్రతి ఆరోగ్యవంతుడి లో సుమారు 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుంది 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపు ఉన్న ఎవరైనా రక్తదానం చేయడానికి అర్హులు. ఆరోగ్యవంతులు ప్రతి మూడు నెలలకు ఓమారు అనగా సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చు. 45 కిలోల బరువు పైన ఉన్న వారు మాత్రమే రక్తదానం చేయడానికి అవకాశం ఉంటుంది. సాధారణంగా ఒక వ్యక్తి నుండి రక్తదాత 350 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. రక్తదానం చేసే వ్యక్తిని వైద్యుల సంరక్షణలో కొన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. హైపటైటిస్ బి, హెచ్ ఐ వి ,రక్తహీనత ,బలహీనత, షుగర్ ,దీర్ఘకాలిక వ్యాధులతో, బాధపడేవారు రక్తదానం చేయడానికి అనర్హులు. ఒకవేళ తెలియక చేసి రక్తం ఉపయోగపడదు. రక్తదానం చేసిన వారికి పూర్తిస్థాయిలో రక్తం 21 రోజుల్లో తిరిగి ఉత్పత్తి అవుతుంది. రక్తంలో మొత్తం ఎనిమిది గ్రూపులు ఉన్నాయి 4 నెగటివ్ గ్రూపులు నాలుగు పాజిటివ్ గ్రూపులు రక్తదానం చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 184 ద్వారా ఆ రోజు స్పెషల్ క్యాజువల్ మంజూరు చేయబడుతుంది. ప్రపంచంలో అధిక మొత్తంలో ఓ పాజిటివ్ వారే అధికంగా ఉన్నారు. ఒక యూనిట్ సుమారు 500 మిల్లీ లీటర్లు రక్తంలో మూడు నిండు ప్రాణాలు కాపాడవచ్చు. రక్త దానం చేసే వారు మిగతా వారికన్నా చాలా చురుకుగా ఆరోగ్యంగా ఉంటారు. రక్త గ్రూపులు దేశవ్యాప్తంగా వాని శాతం ఓ పాజిటివ్ 46% ,ఏ పాజిటివ్ 37 శాతం, బి నెగిటివ్ 8 శాతం, యే నెగిటివ్ 4 శాతం, నెగిటివ్ 2, ఏ బి నెగిటివ్ ఒక శాతం.ఒక శాతం ఏ బి పాజిటివ్. ఒక శాతం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రెడ్ క్రాస్ అనే అంతర్జాతీయ సంస్థ, మరియు ఆయా జిల్లాల ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న రక్తనిధి కేంద్రాలు అధిక సంఖ్యలో రక్తాన్ని సేకరిస్తున్నాయి. ప్రతి ఏటా వందలాది రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ వేల యూనిట్ల రక్తం సేకరిస్తున్నారు. అలాగే జిల్లా కేంద్రాలు, డివిజన్ కేంద్రాలలో రక్తదాన కేంద్రాలు ఉన్నాయి. అనేక మంది తమ జన్మదినాలు ,పెళ్లి రోజును పురస్కరించుకొని కూడా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ తమ మిత్రులు, బంధువులు, సన్నిహితుల ద్వారా రక్తాన్ని సేకరిచాటుకున్నారు.బ్లడ్ బ్యాంకు కులకు అందజేస్తూ తమ దాతృత్వంతో,ఉదారతను చాటుతున్నారు. ప్రైవేటు బ్లడ్ బ్యాంకులలో కల్తీ రక్తమును విక్రయిస్తున్నట్లు కూడా వార్తలు వినవస్తున్నాయి.రెడ్ క్రాస్,ప్రభుత్వ రక్త నిధి కేంద్రాలలో నామమాత్రపు డబ్బులతో రక్తమును విక్రయిస్తున్నారు. సమాజంలో ఇప్పటివరకు రక్త దానం చేయని వారు అధిక సంఖ్యలో ఉన్నారు. రక్తదానం చేయడం అంటే ఓ మనిషిని బ్రతికించేధి. రక్తంఎవరికో ఒకరికిఉపయోగపడుతుంది. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన కొరవడింది .ప్రభుత్వము, స్వచ్ఛంద సంస్థలు కరపత్రాలు, గోడ పత్రికలు, సదస్సుల ద్వారా గ్రామ ప్రజలు యువతలో, మహిళా సంఘాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. రక్త దానము మించిన దానం లేదు అనే నినాదాన్ని విశ్వవ్యాప్తం చేయాలి. అధిక సార్లు రక్తదానం చేసిన వారికి విద్య ,ఉద్యోగాలలో ప్రమోషన్లలో సముచిత స్థానం కల్పించాలి .రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి..ఆయా గ్రామాల,పట్టణాల యువత,స్వచ్ఛంధ సంస్థలు,దేశ వ్యాప్తంగా లక్షలాది రక్త దాన శిబిరాలు నిర్వహించి రక్తంని ప్లాస్మా దానం చేసిన వారు వున్నారు.మనం కూడా రక్త దానం యొక్క ప్రయోజనాలు, ఆవశ్యకత ని ప్రతి ఒక్కరికి వివరించుధాం.రక్త దానం చేయడాకిని ముందుకు వద్దాం. రక్త దాతలను ప్రభుత్వం గుర్తించాలి. కామిడి సతీష్ రెడ్డి, జడలపేట,జయశంకర్ భూపాలపల్లి జిల్లా జూన్ 14 తేదీ ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా 72సార్లు స్వచ్ఛంద రక్తదాత,ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ అవార్డు గ్రహీత. 9848445134.

# వివేకవంతంగా సాగాలి !

(ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల, జూన్ 12 (నినాదం న్యూస్) :** ధర్మ పక్షపాతులైన పాండవుల శక్తిని గ్రహించక, అహంకరించి దుర్యోధనుడు అనుజులతో సహా పతనమైపోయాడు. ధర్మస్వరూపుడు శ్రీరాముడి శక్తిని గ్రహించలేని మూర్ఖుడు దశకంఠుడు రావణుడు నిహతుడైపోయాడు. గోపికల మనసులను చదివిన కృష్ణ పరమాత్మ వారికి తోడునీడై ఆదుకున్నాడు. మనిషిని చూడ్డానికి కళ్లు చాలు, కనిపించనిదాన్ని చూడటానికి వివేకం కావాలి. ఇతరులను అర్థం చేసుకోలేనివాడు సమాజంలో జీవించలేడు. మనకు ఆపదలు వచ్చినప్పుడే అసలైన బంధువులు, మిత్రులు, హితైషులు ఎవరో తెలుస్తుంది. విశ్వసనీయుడని సాటి మనిషిని గ్రహించగలిగితే, ఆనందం మనకు నీడలా వెన్నంటే ఉంటుంది. మనతో కలిసి నవ్విన మనిషిని మరిచిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలిసి దుఃఖించే మనిషిని మాత్రం మరచిపోకూడదు. అహంకారంతో దుర్యోధనుడు అనుజులతో సహ పతనమైపోయాడు. అతని అహంకారమే అతడిని అంతమొందించింది. రాజ్యంమీద ఆశ అతడిని సర్వనాశనం చేసింది. ధర్మస్వరూపుడు శ్రీరాముడి శక్తిని గ్రహించలేని మూర్ఖుడు దశకంఠుడు రావణుడు నిహతుడైపోయాడు. గోపికల మనసులను చదివిన కృష్ణ పరమాత్మ వారికి తోడునీడై ఆదుకున్నాడు. మనిషిని చూడ్డానికి కళ్లు చాలు, కనిపించనిదాన్ని చూడటానికి వివేకం కావాలి. ఇతరులను అర్థం చేసుకోలేనివాడు సమాజంలో జీవించలేడు. మనకు ఆపదలు వచ్చినప్పుడే అసలైన బంధువులు, మిత్రులు, హితైషులు ఎవరో తెలుస్తుంది. విశ్వసనీయుడని సాటి మనిషిని గ్రహించగలిగితే, ఆనందం మనకు నీడలా వెన్నంటే ఉంటుంది. మనతో కలిసి నవ్విన మనిషిని మరిచిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలిసి దుఃఖించే మనిషిని మాత్రం మరచిపోకూడదు. రాజకీయాల్లోనూ పాలకులు మన పూర్వీకులను గుర్తెరిగి పాలన సాగించాలి. ప్రజలను విస్మరించిన నాడు దుర్యోధనుడు,దశకంఠుడికి పట్టిన గతే పడుతుంది.

# రైతులకు అండగా ప్రభుత్వం

- **దిగుబడులతో రైస్‌బౌల్‌గా తెలంగాణ**

**హైదరాబాద్, జూన్ 12 (నినాదం న్యూస్) :** తెలంగాణ వ్యవసాయం గాడిన పడుతోంది. అన్నదాతకు అన్ని విధాలుగా అండ దొరికిన ఏకైక రాష్ట్రం గా తెలంగాణ నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ముందుకు నడిపించేదిగా ఉంటోంది. తెలంగాణ దేశానికి రైస్ బౌల్‌గా మారిందని ఇటీవలే మంత్రి తుమ్మల ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మృగశిర ప్రవేశించి మళ్లీ నాట్లు పడుతున్న వేళ ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదు. అయితే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగినా ఇంకా ధాన్యం వస్తూనే ఉంది. ఇదంతా కూడా పెరిగిన ధాన్యం దిగబడులకు నిదర్శనంగా చూడాలి. వ్యవసాయాభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల వరి సదస్సులో మంత్రి చేసిన ప్రక టన ఇందుకు నిదర్శనంగా చూడాలి. ఉచిత విద్యుత్ వంటి చర్యలు ధాన్యం దిగుబడులకు నిదర్శనంగా చూడాలి. అయితే ధాన్యం చేతికొచ్చే సమ యంలో కొనుగోళ్లలో గట్టి నిర్ణ యాలు తీసుకో వాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ఉన్న ప్రేమ, వ్యవసాయం పట్ల ఉన్న అవగా హన వల్ల తెలంగాణ రైతాం గానికి మంచిరోజులు రానున్నాయి. అప్పుడే తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి ఆదర్శంగా మారుతుంది. ఇప్పటికే రైతుల కోసం పలు కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కేం దుకు వీలుగా వ్యవసాయ విధానాన్ని రూపొం దించి ముందుకు సాగాలి. వ్యవసా యంలో లాభాలు రావాలంటే ప్రధానంగా కరెంట్, నీళ్లు, రైతుకు దన్నుగా నిలువడం, వారిలో మేమున్నామనే ధైర్యాన్ని వ్వడం అవసరం. ఇటీవల ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని కొన్ని చోట్ల ఆందోళనలు కూడా జరిగాయి. దేశానికే అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరిందన్న ప్రచారం కన్నా..రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్న పరిస్థితి రావాలి. పండించిన పంటలకు ప్రభుత్వమే జవాబుదా రీగా ఉంటే మరీ మంచిది. అందరూ ఒకే పంట వేయడంతో డిమాండ్ లేక పంట కు సరైన ధర రాదు. రైతు తన భూమిలో వివిధ రకాల పంటలు వేసినట్లయితే డిమాండ్ పెరిగి ధరకూడా ఎక్కువ వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. పంటమార్పిడి నియంత్రిత పద్ధతిలో పంటలు సాగుచేసేందుకు పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలి. రైతుకు అండగా రాష్ట్రస్థాయి వరకు అనేక రకాలుగా రైతులకు భరోసా ఇచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలి.

# మోగిన బడిగంటలు

- **ముగిసిన వేసివి సెలవులు**
- **తెరుచుకున్న స్కూళ్లు**



**హైదరాబాద్, జూన్ 12 (నినాదం న్యూస్) :** బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించు కొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠ శాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచు కున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచే యనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపు స్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టను న్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టను న్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం



అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియ చేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాల వుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమ యానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసుపత్రులు, హెూటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హెూర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించ టానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసు కోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయబడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచార మందించాలి. అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటు కున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**


# ఫార్మాసిటీలో ప్రమాదం




**అమరావతి, జూన్12 (నినాదం న్యూస్):** అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలో ప్రమాదం జరిగింది. ఎస్ఎస్ (సాయి శ్రేయాస్) ఫార్మాసిటీలో బుధవారం అర్ధరాత్రి విషవాయువులు లీకై ఇద్దరు ఉద్యోగులు మరణించారు. కంపెనీలోని ఎస్టీపీ దగ్గర లెవల్స్‌ను చెక్ చేయడానికి బుధవారం అర్ధరాత్రి ముగ్గురు కార్మికులు వెళ్లారు. ఆ సమయంలో విడుదలైన విషయవాయువులను పీల్చడంతో ఇద్దరు సేఫ్టీ ఆఫీసర్లు చంద్రశేఖర్, కుమార్ అస్వస్థతకు గురై మరణించారు. మరో కార్మికుడి పరిస్థితి విషమంగా మారింది. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం షీలానగర్‌లోని ఆస్పత్రికి తరలించారు.

# చంద్రబాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

## 15న కలిసేందుకు అపాయింట్‌మెంట్



**అమరావతి, జూన్12 (నినాదం న్యూస్):** టాలీవుడ్‌లో ఆసక్తిపరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఆంధ్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొచ్చింది. ఈ కాలంలో టాలీవుడ్ ప్రముఖులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవకపోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. తన అసహనాన్ని బహిర్గతం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు పవన్ సూచనలను సానుకూలంగా తీసుకున్నారు. దిల్ రాజు అయితే, 'పవన్ గారు నాకు అన్నలాంటివారు. ఆయన చెప్పినదాన్ని పరిశీలించకుండా ఉండలేం' అని పేర్కొన్నారు. దీంతో టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఏపీ సీఎం చంద్రబాబును కలవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు అప్పాయింట్ మెంట్ కోరినట్టు- సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు- తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్రబాబుకు వివరించనున్నారు. చంద్రబాబును కలిసే ప్రక్రియకు పవన్ కళ్యాణ్ సారథ్యం వహించనున్నట్లు- సమాచారం.

ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, పవన్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా థియేటర్లపై తీసుకున్న కొన్ని నిర్ణయాలు పవన్ కళ్యాణ్‌కి నచ్చకపోవడంతో, సినీ రంగంపై నేరుగా వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ సమయంలో అల్లు అరవింద్, దిల్ రాజు వంటి నిర్మాతలు స్పందిస్తూ పవన్ కళ్యాణ్ సినిమాని ఆపే దమ్ము ఎవరికి ఉందని కామెంట్ చేశారు. ఏది ఏమైన ఇప్పుడు టాలీవుడ్ ప్రముఖులు చంద్రబాబుతో భేటి కానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# చిత్రపరిశ్రమలో మరో విషాదం

- నిర్మాత కె.మహేంద్ర మృతి



**గుంటూరు, జూన్12(నినాదం న్యూస్):** ప్రముఖ దర్శకుడు ఏఎస్ రవి కుమార్ మృతిని మరిచిపోకముందే టాలీవుడ్ ఇండస్ట్రీలో మరో విషాదం చోటుచేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో సీనియర్ నిర్మాతగా, ఏఏ ఆర్ట్స్ అధినేతగా పేరు గాంచిన కె. మహేంద్ర (79) బుధవారం అర్ధరాత్రి కన్నుమూయడంతో ఇండస్ట్రీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కె. మహేంద్ర మరణవార్తతో పలువురు సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కే మహేంద్ర పూర్తి పేరు కావూరి మహేంద్ర కాగా, ఆయన స్వస్థలం గుంటూరు. ఫిబ్రవరి 4, 1946లో జన్మించారు. దర్శకుడు కావాలని అనుకున్నారు. సీనియర్ దర్శకులు కే ప్రత్యగాత్మ, కే హేమాంభరధర రావు దగ్గర దర్శకత్వ శాఖలో పని చేశారు. ప్రొడక్షన్ కంట్రోలర్ కింద పలు చిత్రాలకు ఆయన సేవలు అందించారు. 'ప్రేమించి పెళ్లి చేసుకో (1977) చిత్రం సినిమాతో నిర్మాతగా మారారు. ఆ తర్వాత 'ఏది పుణ్యం? ఏది పాపం?', 'ఆరని మంటలు', 'తోడు దొంగలు', 'బందిపోటు- రుద్రమ్మ', 'ఎదురులేని మొనగాడు', 'ధాకూరాణి', ప్రచండ భైరవి', 'కనకదుర్గ వ్రత మహాత్మ్యం' తదితర చిత్రాలు మహేంద్ర నిర్మించారు. శ్రీహరిని హీరోగా పరిచయం చేస్తూ 'పోలీస్' చిత్రం నిర్మించిన ఆయన మళ్లీ శ్రీహరితోనే 'దేవా' సినిమాను నిర్మించారు. మహేంద్రకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన కుమార్తెను మాదాల రవి వివాహం చేసుకున్నారు. కొద్దికాలం క్రితమే మహేంద్ర తనయుడు జీతు మరణించాడు. కాజల్ అగర్వాల్ తెలుగు తెరకు పరిచయమైన నందమూరి కళ్యాణ్ రామ్ - దర్శకుడు తేజల 'లక్ష్మీ కళ్యాణం' నిర్మించింది మహేంద్రనే. యాంగ్రీ స్టార్ రాజశేఖర్ హీరోగా 'అర్జున్', ఊహ నటించిన 'ప్రేమ లేని పుట్టిల్లు', కరోనాకు ముందు పోసాని కృష్ణమురళి నటించిన 'దేశముదుర్లు' సినిమాలు కూడా మహేంద్ర కూడా ఈయన నిర్మాణంలో రూపొందినవే.. రాజశేఖర్ నటించిన 'అర్జునా' సినిమా ఇంకా విడుదల కాలేదు. అయితే కుమారుడి మరణం మహేంద్రను మానసికంగా కుంగదీసిందని సన్నిహితుల సమాచారం.

# జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం

- పుస్తకాన్ని విడుధల చేసిన వైకాపానేత సజ్జల
- ఏడాదిలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శ




**అమరావతి, జూన్12 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావడంతో, వైఎస్సార్సీపీ స్పందనగా విమర్శలతో కూడిన పుస్తకాన్ని విడుదల చేసింది. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. 'జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం' అనే శీర్షికతో ఈ పుస్తకం విడుదలైంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజనీతో పాటు- పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. గత ఏడాది మూడు పార్టీల కలయికగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోయారు. ప్రజల గొంతు వినకుండా, రాజ్యాంగాన్ని విరుద్ధంగా ఉపయోగించి పాలన చేస్తున్నారని ఆరోపించారు. అలాగే సజ్జల మాట్లాడుతూ.. 2019లో వైఎస్సార్సీపీ ఒంటరిగానే ఘన విజయం సాధించింది. జగన్ తొలి ఏడాది పాలనలో బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశారు. ప్రతి రంగానికి విశ్వసనీయతను అందించారని పేర్కొన్నారు. అయితే, ఈ కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల ప్రజలకు వెన్నుపోటు- పొడిచింది. చంద్రబాబు నాయుడు ఈ వెన్నుపోటు-కు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వీర్యం చేసి, అన్ని రంగాలను ధ్వంసం చేశారని విమర్శలు గుప్పించారు. ఈ పుస్తకం ప్రజలకు నిజాలను తెలియజేయాలనే ఉద్దేశంతో విడుదల చేశామన్నారు.

# అహ్మదాబాద్ విమాన దుర్ఘటన

- ఎపి ప్రభుత్వ విజయోత్సవ సభ నేటికి వాయిదా

**అమరావతి, జూన్12 (నినాదం న్యూస్):** అహ్మదాబాద్ విమాన ప్రమాదం నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ సభను శుక్రవారానికి వాయిదా వేసింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా సభను వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాం÷-రతిని వ్యక్తం చేశారు. విమాన ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. ఘోర దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం గురువారం సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కాగా.. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బంది కలిసి మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ప్రస్తుతం ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రుపానీ కూడా మరణించారు.

# విమాన ప్రమాదంపై చంద్రబాబు షాక్

- మృతుల కుటుంబాలకు బాబు, లోకేశ్ సంతాపం




**అమరావతి, జూన్12(నినాదం న్యూస్):** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమానం ప్రమాదంతో షాక్‌కు గురైనట్లు సీఎం తెలిపారు. చనిపోయిన ప్రయాణికుల కుటు-ంబాలకు, సిబ్బంది కుటు-ంబాలకు, స్థానిక ప్రజల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా లండన్‌కు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విషాదకరమైన ప్రమాదంతో దిగ్భ్రాం÷-రతికి గురైనట్లు- తెలిపారు. ఈ ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 242 మందితో ప్రయాణిస్తున్న విమానం మేఘని నగర్ సమీపంలో బయలుదేరిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటు-ంబాలకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. ఈ వినాశకరమైన సంఘటనలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. త్వరితగతిన రక్షణ, ఉపశమనం, కారణంపై సమగ్ర దర్యాప్తును చేపట్టాలని కోరారు. మృతుల కుటు-ంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కేంద్రానికి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# కందిపప్పు సేకరణ గడువు 15 రోజులు పొడిగింపు

**అమరావతి, జూన్12 (నినాదం న్యూస్):** రాష్ట్ర రైతులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. కందిపప్పు సేకరణ గడువును పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. కందిపప్పు సేకరణను మరో 15 రోజులకు పొడిగింపుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుపుతూ.. ఈ నిర్ణయంలో త్వరితగతిన సహకరించి రైతులకు ఎంతో ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్ట్ కృష్ణంరాజుకు రిమాండ్



**అమరావతి, జూన్12 (నినాదం న్యూస్):** ఏపీ రాజకీయాల్లో అమరావతి మహిళలపై జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. అమరావతిని వేశ్యల రాజధాని అంటూ అసభ్యకర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు పై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమరావతి మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా చేసిన తీవ్ర వ్యాఖ్యల కేసులో ఏ1గా ఉన్న జర్నలిస్ట్ కృష్ణంరాజును తుళ్లూరు పోలీసులు నిన్న(బుధవారం) విశాఖలో అరెస్ట్ చేశారు. ఈ తరుణంలో ఈ రోజు(గురువారం) మధ్యాహ్నం ఆయనను కోర్టులో హాజరుపరచగా, ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ నెల(జూన్) 26వ తేదీ వరకు అంటే 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జర్నలిస్ట్ కృష్ణంరాజును భారీ భద్రత నడుమ గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఇదే కేసులో ఏ2గా ఉన్న కొమ్మినేని ఇప్పటికే అరెస్టై రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయనకు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

# విమాన ప్రమాదంపై పురందేశ్వరి దిగ్భ్రాంతి



**అమరావతి, జూన్12 (నినాదం న్యూస్):** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 242 మంది ప్రయాణికులతో లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన క్షణాల్లోనే కుప్పకూలింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. విమానం కూలిన వెంటనే ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ అలుముకుంది. కిలోమీటర్ల దూరం వరకు ఈ పొగలు వ్యాపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఈ విషాద ఘటన పై సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, ఇతర సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే.. ఈ ఘటనపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ విమానాశ్రయంలో జరిగిన విషాదకరమైన ఎయిర్ ఇండియా ప్రయాణీకుల విమాన సంఘటన షాక్‌కు గురి చేసిందన్నారు. ఈ విషాద ఘటన పై ఆమె విచారం వ్యక్తం చేశారు. అందరూ క్షేమంగా ఉండాలని ఆమె భగవంతుడిని ప్రార్థించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఎంపీ పురందేశ్వరి వెల్లడించారు.

# కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి..

- రాష్ట్ర ప్రజలకు మంత్రి కీలక హామీ




**గుంటూరు, జూన్12(నినాదం న్యూస్):** ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజయంగా సాగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో కూటమి పాలన ప్రారంభమై విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఎన్డీయే కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, మహిళా నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచి, శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుక చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం పట్ల ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి రూ.120 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. గత వైసీపీ పాలకులు చేసిన తప్పులు సరిచేసి, ప్రజా సంక్షేమాన్ని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, ప్రజల అభిప్రాయలకు విలువిస్తూ వారి ఆలోచనలు, ఆకాంక్షలను నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలు, నేరాలకు నిలయంగా మారిన రాష్ట్రాన్ని రక్షించుకోవాలన్న లక్ష్యంతో కూటమి పాలన సాగిస్తుందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రామచంద్రపురం నియోజకవర్గాన్ని సువర్ణ రామచంద్రపురంగా అభివృద్ధి పరిచి ప్రజా పరిపాలన కొనసాగిస్తామన్నారు. కూటమి ఏడాది పాలన సందర్భంగా తల్లికి వందనం పథకం అమలు చేయడం గర్వకారణం అన్నారు. ఏడాది కాలంలో నియోజవర్గం తో పాటు, కార్మిక శాఖను, కార్మికుల సంక్షేమాన్ని మరింత పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో నిరుద్యోగ యువత కోసం సుమారు 24 జాబ్ మేళాలు నిర్వహించి ప్రఖ్యాత కంపెనీలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా, అందుబాటులో ఉంటామని మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు.

# ఈ ఏడాదిలో పాఠశాలలకు 83 రోజులు సెలవులు..

- ప్రభుత్వం షెడ్యూల్ విడుదల



**అమరావతి, జూన్12 (నినాదం న్యూస్):** ఏపీ విద్యాశాఖ విద్యాసంస్థలకు సంబంధించి సెలవుల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలకు మొత్తం 83 సెలవులు ఉండనున్నాయని ఏపీ విద్యాశాఖ వెల్లడించింది. అయితే మొత్తం 233 పాఠశాల పని దినాలలో ముఖ్యమైన పండుగలకు సంబంధించిన హాలిడేస్ ఉన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందుగానే ఈ హాలిడేస్‌లను గమనించాలని సూచించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలకు మొత్తం 83 సెలవులు ఉండనున్నాయి. మొత్తం 233 పాఠశాల పని దినాలు ఉండగా, వీటిలో ముఖ్యమైన పండుగలకు సంబంధించిన సెలవులు కూడా ఉన్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సెలవులను ముందుగానే గమనించుకోవాలి.

**ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం..**

సాధారణ పాఠశాలలకు దసరా సెలవులు సెప్టెంబర్ 24వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఉండనున్నాయి. అలాగే సంక్రాంతి సెలవులు జనవరి 10వ తేదీ నుంచి18వ తేదీ వరకు కొనసాగనున్నాయి. వేసవి ఎండలనే దృష్టిలో ఉంచుకుని మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు తీసుకుంటున్నట్లు విద్యాశాఖ తెలిపింది.

**వర్షాకాలంలోనూ సెలవులు**

సాధారణంగా వేసవిలో విద్యాసంస్థలకు సెలవులు వస్తాయి. కానీ కొన్నేళ్లుగా వర్షాకాలంలో కూడా సెలవులు వస్తున్నాయి. భారీ వర్షాలు, వరదల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తుగా చర్యలు చేపడుతుంటుంది. ఈ సమయంలో విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా పాఠశాలలకు సెలవులను ప్రకటిస్తుంటుంది. అయితే ఈ సెలవులు ఒక్కోసారి రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలకు వర్తిస్తున్నాయి. కొన్ని సందర్భాలలో ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా వర్షాలు ఉంటాయో ఆ ప్రాంతాలకు మాత్రమే పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తుంటారు.

**మైనారిటీ స్కూళ్లకు ప్రత్యేక సెలవులు:**

మైనారిటీ పాఠశాలలకు ప్రత్యేక సెలవులు ఉండనున్నాయి. ఈ సెలవుల్లో కొన్ని మార్పులు ఉండనున్నాయి.

దసరా సెలవులు: సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 2 వరకు
క్రిస్మస్ సెలవులు: డిసెంబర్ 21 నుంచి 28 వరకు
సంక్రాంతి సెలవులు: జనవరి 10 నుంచి 15 వరకు

ఈ సెలవుల షెడ్యూల్ అన్ని విద్యాసంస్థలు పాటించాల్సి ఉంటుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# మహిళలపై రాళ్ల దాడి..

- 9 మంది వైసీపీ నాయకుల అరెస్ట్



**ప్రకాశం, జూన్12 (నినాదం న్యూస్):** ప్రకాశం జిల్లా పొదిలిలో వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో మహిళలపై రాళ్ల దాడి జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ దాడికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. 9 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా అమరావతి రైతులు, మహిళలపై సాక్షి ఛానల్‌లో సీనియర్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస్, జర్నలిస్ట్ కృష్ణంరాజు కించపరుస్తూ డిబేట్ చేశారని, అందుకు క్షమాపణలు చెప్పాలని జగన్ పర్యటన నేపథ్యంలో నిరసన పొదిలిలో మహిళలు, టీడీపీ కార్యకర్తలు వ్యక్తం చేశారు. అయితే వారిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాళ్లదాడి చేశారు. ఈ ఘటనలో పలువురితో పాటు పోలీసులకు సైతం గాయాలయ్యాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని ఏఎస్పీ కె. నాగేశ్వరరావు మీడియాకు వివరించారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి

**ఆగిరిపల్లి, జూన్12 (నినాదం న్యూస్):** పాఠశాల విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను మంత్రి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల ప్రారంభం రోజే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పేరుతో 9 రకాల వస్తువులతో కిట్లు పంపిణీకి విద్యాశాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. అదే విధంగా సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు అందిస్తామన్నారు. దీనివల్ల జిల్లాలో 1768 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,17,598 మంది, 132 వసతి గృహాల్లోని 19,993 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు.

# ఆ దమ్ము చంద్రబాబు, పవన్, జగన్.. ముగ్గురికీ లేదు

- షర్మిల షాకింగ్ ట్వీట్



**అమరావతి, జూన్12 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై నేటితో సరిగ్గా ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పనితీరుపై కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ఆసక్తికర ట్వీట్ పెట్టారు. 'చంద్రబాబు పాలనకు ఏడాది. ఈ ఏడాదిలో సాధించినది గొప్పలు చెప్పడమే. ఉద్ధరించినట్లు విజయపత్రం ఇచ్చారు. అది ఎన్నికల ప్రచార పత్రంలా ఉంది. ఏడాది గడిచినా సూపర్ సిక్స్‌కు దిక్కు లేదు. ఇప్పటివరకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. పండుగల పేరు చెప్పి కాలయాపన చేశారు. నిరుద్యోగ భృతి లేదు. ఉద్యోగాల కల్పన లేదు. రైతులను ఆదుకున్న పరిస్థితి లేదు. ఎన్నికల మేనిఫెస్టో అంటే ఐదేళ్ల కాలపరిమితి ఉండాలి. ఇష్టం వచ్చినప్పుడు అమలు చేయడం కాదు. తల్లికి వందనం కింద రాష్ట్రంలో 87 లక్షల మంది విద్యార్థులు ఉంటే.. 67 లక్షల మందికి ఇస్తారట. అంటే మిగిలిన 20 లక్షల మంది విద్యార్థులను మోసం చేయడమే కదా. మొత్తం 87 లక్షల మంది విద్యార్థులకు ఇవ్వాలి. ఇక అన్నదాత సుఖీభవ కూడా మోసమే. రాష్ట్రంలో 93 లక్షల మంది రైతులు ఉన్నారు. కత్తెర పేరుతో... 45 లక్షల మంది రైతులకు ఇస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ ఇవ్వాలి. ఉద్యోగాల పేరుతో బాబు చేసింది మోసమే. ఏడాది గడిచినా మహిళా శక్తి పథకం ఊసే లేదు. ప్రతి మహిళలకు నెలకు రూ.1500 ఇస్తాం అన్నారు. కానీ ఎప్పుడు ఇస్తారో తెలియదు. సూపర్ సిక్స్ కాకుండా.. దాదాపు 140కి పైగా హామీలు ఇచ్చారు. ప్రతి ఏటా జనవరిలో క్యాబ్ క్యాలెండర్ అన్నారు. జనవరి దాటినా జాబ్ క్యాలెండర్ రాలేదు. రాష్ట్రంలో దాదాపు 2.70 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఎప్పుడూ భర్తీ చేస్తారో తెలియదు. ఏడాదిలో బాబు సాధించిన ప్రగతి రూ.17 వేల కోట్ల విద్యుత్ బిల్లుల భారం. సర్దుబాటు పేరుతో రెండు సార్లు భారం మోపారు. చంద్రబాబు సాధించిన ప్రగతి అప్పులు తీసుకోవడం. ఏడాదిలో దాదాపు లక్ష కోట్లు అప్పు తెచ్చారు. గతంలో జగన్ 6 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఇద్దరు కలసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ చేశారు. ఇక అమరావతి పేరుతో కూడా దాదాపు రూ.80 వేల కోట్లు అప్పులు తెస్తున్నారు. ఇన్ని అప్పులు ఎందుకు అని అడుగుతున్నాం. ఈ అప్పులు ఎలా తీరుస్తారు అని అడుగుతున్నాం. బీజేపీ మోసం చేస్తుంటే బాబు నోరు మెదపడం లేదు. ప్రత్యేక హోదా హామీ ఏమయ్యింది అని అడిగే ధైర్యం బాబు, పవన్‌కి లేదు. బాబు, జగన్, పవన్ ముగ్గురు బీజేపీకి తొత్తులు. ఒకరిది అక్రమ పొత్తు, మరొకరిది సక్రమ పొత్తు. ఇదే కడప జిల్లాలో ఇచ్చిన కడప స్టీల్ ప్లాంట్ హామీ ఇంతవరకు నెరవేరలేదు. బాబు ఏడాది పాలన అరచేతిలో వైకుంఠం, 3%ణ% గ్రాఫిక్స్, మాయాజాలం. కాంగ్రెస్ పార్టీ పక్షాన చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నాం. బీజేపీకి మద్దతు విరమించుకోవాలి. ఈ రాష్ట్రంలో బీజేపీని వ్యతిరేకించే దమ్మున్న పార్టీ కాంగ్రెస్. కాంగ్రెస్ పార్టీ మాత్రమే రాష్ట్రానికి ప్రత్యామ్నాయం' అని ట్వీట్‌లో షర్మిల పేర్కొన్నారు.

## తిలక్‌ను అభినందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల



ఖమ్మం,జూన్ 12(నినాదం న్యూస్): ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అభినందించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అంతర్గత సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తిలక్ తనకు అప్పగించిన బాధ్యతలను వెంటనే నిర్వర్తించి నివేదిక సమర్పించారని ఆయన అన్నారు. ఖమ్మం నగరంలో కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణానికి 15మందికి ప్రాంతాల వారిగా డి.సి.సి బాధ్యతలను అప్పగించింది. తిలక్ తనకు కేటాయించిన 36 46 47 48 డివిజన్ సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణుల సూచనల మేరకు డివిజన్ అధ్యక్షుల ప్రతిపాదిత పేర్లతో కూడిన నివేదికను డిసిసి కి అందజేశారు. 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా గూడెపు నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నివేదికలో తిలక్ పేర్కొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

- డాక్టర్ పద్మావతి





ఖమ్మం,జూన్ 12 (నినాదం న్యూస్): నేటి సమాజంలో స్త్రీ పురుషులు అని భేదం లేకుండా మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని అటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మానవ సమాజం సంపూర్ణంగా జీవించాలంటే యోగ ఒక్కటే సరైన మార్గం అని యోగ ప్రతిజ్ఞకుర విధిగా చేయాలని తెలియజేస్తూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ఈరోజు గురువారం పెవిలియన్ గ్రౌండ్ లో ఆయుష్ ఆధ్వర్యంలో యోగా అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి కె. పద్మావతి ఆధ్వర్యంలో యోగా నిపుణురాలు శ్రీమతి సంధ్యారాణి చే పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులతో నేటి జబ్బులు వాని పరిష్కార మార్గ ఆసనాలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించుకోవచ్చునో డాక్టర్ పద్మావతి చక్కని అవగాహన కలిగించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈరోజు జరిగిన యోగ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకులు రామనాథం,రాకం శ్యామ్ బాబు,విజయ్ కుమార్, మందా వెంకటేశ్వర్లు, మంద సుశీల, చంద్రశేఖర్,వెంకట్,భాస్కర్,రమా శేఖరం,పద్మ, సబిత పాల్గొన్నారు.

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య..

- పాఠశాల ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ
- పాఠశాలకు ఆకర్షణీయమైన బొమ్మలతో వాల్ పెయింట్ వేయించాలి
- రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్‌లో మండల ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన కలెక్టర్





ఖమ్మం, జూన్ 12(నినాదం న్యూస్): ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ లో మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలని పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు పిల్లలు సాయంత్రం పూట కొంత సమయం చదువుకోవాలని, కొంత సమయం ఆడుకోవాలని అన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. బాల్యంలో చదువు, ఆటలు, ఆరోగ్యం చాలా కీలకమని అన్నారు. ఇంటి భోజనంతో మంచి ఆరోగ్యం వస్తుందని, బయటి ఫుడ్ తినవద్దని అన్నారు. పిల్లలు తమ లక్ష్యాలను ఒక పుస్తకంలో రాసుకొని ప్రతి రోజూ గుర్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ వేసవి సెలవులు అనంతరం సంతోషంగా పండుగ వాతావరణంలో పాఠశాలలను ప్రారంభించుకోవడం జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. ప్రతి వర్గానికి చెందిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జిల్లాలో మూతపడిన పాఠశాలలను పునః ప్రారంభిస్తున్నామని, పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పిల్లవాడిలో మంచి టాలెంట్ ఉంటుందని, దానిని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ పాఠశాలల్లో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేలా పకడ్బందీగా కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాలలో ఏఐ టూల్స్ వినియోగించుకొని నాణ్యమైన ఆంగ్ల విద్య అందిస్తున్నామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. గతంలో వైరా మండలం నారపనేనిపల్లిలో ఒకే విద్యార్థిని ఉన్న పాఠశాలలో 20 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని, అక్కడ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించామని అన్నారు. ఉపాధ్యాయులు చాలా నిబద్ధతతో పని చేస్తున్నారని, సమన్వయం చేసుకుంటూ పక్కాగా విద్యార్థులకు బోధన అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వంట గది, పిల్లల రూంను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పూర్వ ప్రాథమిక పాఠశాల క్రింద అంగన్వాడీ పని చేయాలని, పిల్లలకు ఆట వస్తువులతో చిన్న, చిన్న పాఠాలు సిలబస్ ప్రకారం బోధించాలని అన్నారు. పిల్లల ఎదుగుదల నిరంతరం మానిటరింగ్ చేయాలని, పిల్లలకు రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బి. పురంధర్, రఘునాథపాలెం మండల తహసిల్దారు ఎస్. శ్వేత, ఎంపిడిఓ అశోక్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి, గ్రామ కార్యదర్శి వై. రాంబాబు, ఐసిడిఎస్. సూపర్వైజర్ జి. వెంకటలక్ష్మి, అంగన్వాడి టీచర్ జి. విజయ కుమారి, అంగన్వాడి హెల్పర్ బి. శ్రావణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటకృష్ణ ప్రసాద్‌కు నివాళులర్పించిన మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం,జూన్ 12(నినాదం న్యూస్): ఖమ్మం జిల్లా టీఎన్జీవో మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు శభాసు జ్యోతి భర్త హెడమాస్టర్ వెంకటకృష్ణ ప్రసాద్ ఇటీవల మరణించగా వారి దశదిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. అజయ్ వెంట బి ఆర్ ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేట్ కృష్ణ, టీఎన్జీవో నాయకుడు అఫ్జల్ హసన్ తదితరులు ఉన్నారు.



## సౌకర్యవంతంగా వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలి

- కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మార్కెట్‌లో అవసరమైన వసతులు
- పాత బస్టాండ్ వీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం, జూన్12(నినాదం న్యూస్): వ్యాపారులు, కొనుగోలుదారులకు అనుగుణంగా సౌకర్యవంతంగా వీధి వ్యాపారుల ప్రాంగణంను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మార్కెట్ కు కావాల్సిన అదనపు వసతులు, జరుగుతున్న నిర్మాణ పనులపై కలెక్టర్ పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వీధి వ్యాపారుల ప్రాంగణంలో కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మరిన్ని వసతులు కల్పించాలని తెలిపారు. మార్కెట్ బయట ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను మరొక ప్రాంతంలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం బయట ఉన్న టాయిలెట్స్ తీసివేసి, రోడ్డు నుంచి మార్కెట్ లోపలికి అందంగా ఉండేలా చిన్న ఎత్తులో గోడ నిర్మించాలని, ఆ గోడకు గ్రిల్స్ ఏర్పాటు చేసి, పార్కింగ్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ షిఫ్టింగ్ పనులు వారం రోజులలో, మరో రెండు వారాలలో గోడ నిర్మాణం పనులు పూర్తిచేయాలని అన్నారు. వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ లో ఏర్పాటు చేస్తున్న షెడ్ ల నిర్మాణం, మార్కెట్ లోపల స్త్రీ, పురుషులకు వేరు వేరుగా నిర్మిస్తున్న టాయిలెట్ నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మార్కెట్ లో ఉన్న వ్యాపారస్తులకు చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునే విధంగా ఆర్థిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్నెస్ సెంటర్‌లోని సమస్యలను పరిష్కరించాలి

- మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లిన రిటైర్డ్ ఉద్యోగులు
- వెల్నెస్ సెంటర్‌కు కావలసిన మందులు పంపించండి
- మంత్రి తుమ్మల ఆదేశం



ఖమ్మం,జూన్ 12(నినాదం న్యూస్): ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఉన్న వెల్నెస్ సెంటర్ ను సందర్శించి అక్కడ నెలకొన్న పరిస్థితులను మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి వీడియో కాల్ ద్వారా పంపించడం జరిగింది. వెల్లి సెంటర్లో మందులు లేవు డాక్టర్లు సరిపడా లేరు గదులు లేవు రక్త పరీక్షలు చేసే వారు లేరు కనీసం ఈరోజు బీపీ చెక్ అప్ చేసే వారు కూడా లేరు ఇన్ని సమస్యలు ఉండి జిల్లా కేంద్రంలో ఉన్న వెల్నెస్ సెంటర్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అనేక పర్యాయాలు జిల్లా కలెక్టర్ కు తెలుపటం జరిగింది. అయినా నేడు కనీస మందులు కూడా లేవకపోవడం దురదృష్టకరం. పాత బిల్డింగులు వర్షం వస్తే కురిసే అటువంటి పరిస్థితులు ఉండి ఆ వరండాలోనే అనేక రకాల మెటీరియల్స్ ను డంపు చేసి ఒక స్టోర్ రూమ్ గా ఉన్నటువంటి కొన్ని గదులలో వెల్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయటం చూపరులు ఎవరినైనా బాధపెడుతుంది. ప్రభుత్వ రంగంలో జిల్లా అధికారుల నుండి మామూలు స్థాయి ఉద్యోగులుగా 30 సంవత్సరములు పైగా పనిచేసి రిటైర్ అయిన తర్వాతే ప్రభుత్వ వైద్య సదుపాయం కోసం వస్తున్న వారి వెతలు చెప్పలేనివి. అలాంటి పరిస్థితులను నేడు వీడియో కాల్ ద్వారా మంత్రికి చెప్పడంతో వెంటనే వారి స్పందించి జిల్లా కలెక్టర్ కి ఫోన్ ద్వారా వెంటనే రేపటిలోగా వెల్నెస్ సెంటర్కు అవసరం ఉన్న మందులను పంపించాలని అక్కడ నెలకొన్న సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు అట్టి విషయాన్ని మరల మంత్రి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ బాధ్యులకు ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రిని అభినందిస్తూ వెళ్లే సెంటర్లోనూ పరిపూర్ణంగా తీర్చిదిద్దేందుకు కొత్త బిల్డింగ్ లోనికి సెంటర్ ను మార్చి పూర్తి సౌకర్యం కల్పించాలని వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు. నగర శాఖ నెహ్రూ నగర్ అధ్యక్షులు రాధాకృష్ణ గాంధీ చౌక్ యూనిట్ ప్రధాన కార్యదర్శి బి ఆదినారాయణ నగర్ శాఖ సీనియర్ నాయకులు రాంబాబు శ్రీనివాస్ శంకర్ పూర్వ డైట్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



,నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 12 (నినాదం న్యూస్) : నగరంలోని కోటగల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కోటగల్లి (శంకర్ భవన్) పాఠశాల పున ప్రారంభం సందర్భంగా పాఠశాల కు వచ్చే విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు గురువారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి మీ చుట్టుపక్కల ఉన్న బడి ఈడు బడి బయటి పిల్లలను పాఠశాలలో నమోదు చేయడానికి సహకరించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు దయానంద్, ప్రసన్నలక్ష్మి, సవిత, మమత, సౌందర్య, ముకుంద్, సంతోష్,నందిని తో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక నిధికి రూ.లక్ష విరాళం



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 12 (నినాదం న్యూస్) : భారత దేశ రక్షణ కొరకు, భారత ప్రజల సుఖశాంతుల కొరకు పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు మరవలేనివని వారి సంక్షేమానికి భారత దేశ పౌరునిగా సాయుధ దళాల పతాక నిధికి లక్ష రూపాయల చెక్కును కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) విద్యుత్ శాఖ ఉద్యోగి (రిటైర్డ్) కామారెడ్డి వాస్తవ్యులు ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల అధికారి.డి.రమేష్ కి అందజేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి రమేష్ రిటైర్డ్ అధికారి కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) ని శాలువతో సత్కరించి అభినందించారు. కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) ని స్ఫూర్తిగా తీసుకొని కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుండి వ్యాపారస్తులు, ప్రజలు దేశ రక్షణలో విధులు నిర్వహిస్తున్న సైనికులకు,వారి కుటుంబాలకి స్వచ్ఛందముగా విరాళాలను అందించి ఆదుకోవాలని కోరారు. దేశ రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గరేవుంచి ఎక్కడో దేశ సరిహద్దులలో పని చేస్తున్న వారి త్యాగాలకన్న మించిన త్యాగం మరి ఏది లేదని కొనియాడినారు. ఈ సన్మాన కార్యక్రమములో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి డి.రమేష్, కార్యాలయ సిబ్బంది బదాం గంగామోహన్, ఉమేర్ పాల్గొన్నారు.

## ఘోర విమాన ప్రమాదంపై ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి

ఖమ్మం,జూన్ 12(నినాదం న్యూస్): గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ వద్ద చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ పయనమైన విమానం కొద్దిసేపట్లోనే ఒక కాలేజీ భవనంపై కుప్పకూలడం, ప్రయాణికులతో పాటు స్థానికులు, మెడికోలు మృతి చెందడం బాధాకరమని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరుగకుండా కేంద్ర ప్రభుత్వం అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.




## వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌ది

- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి కేసీఆర్ తెలంగాణను సస్యశ్యామలంగా చేశారు
- కేసీఆర్‌కు భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలి : ఎంపీ వద్దిరాజు



ఖమ్మం,జూన్ 12(నినాదం న్యూస్): వ్యవసాయాన్ని, రైతన్నలను గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ ని కాళేశ్వరం కమిషన్ విచారించడం తీవ్ర అభ్యంతరకరం అని ఎంపీ వద్దిరాజు అన్నారు. గురువారం కర్ణాటక రాష్ట్రం రాయచూర్ లో ఏరువాక ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ నిర్మించి బీడు వారిన రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును భారతరత్న పురస్కారంతో గౌరవించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు భిన్నంగా కాంగ్రెస్ పాలకులు కమిషన్ ఏర్పాటు చేసి కేసీఆర్ ను విచారించడం అక్రమం, అన్యాయం, తీవ్ర అభ్యంతరకరమన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ రికార్డ్ సమయంలో నాలుగేళ్లలోనే పూర్తి చేయించి 2కోట్ల 42లక్షల ఎకరాలకు సమృద్ధిగా నీళ్లిచ్చి చెరువులు,కుంటలు నింపి, భూగర్భ జలమట్టాలను బాగా పెంచి రాష్ట్రాన్ని ఆకుపచ్చగా తీర్చిదిద్దారని ఎంపీ రవిచంద్ర వివరించారు. సమైక్య రాష్ట్రంలో దండుగ అనుకున్న వ్యవసాయాన్ని తెలంగాణ సాధించాక కేసీఆర్ ఆచరణలో పండుగ చేసి నిరూపించారని ఎంపీ వద్దిరాజు తెలిపారు. రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతుల కష్టాలను కడతేర్చి దేశానికి ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ ను భారతరత్న పురస్కారంతో గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా కర్ణాటకలోని రాయచూరులో గురువారం జరిగిన ముగింపు ఉత్సవాలకు ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు సీ.విఠల్, సర్దార్ పుటం పురుషోత్తమ రావు, రౌతు కనకయ్య, ఆకుల రజిత్ కుమార్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు,దివి రాంకుమార్ తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాయచూరు మున్నూరుకాపు సమాజం అధ్యక్షులు బెల్లం నర్సారెడ్డి,ముంగారు సాంస్కృతిక రాయచూరు అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డిల ఆధ్వర్యాన నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎంపీ రవిచంద్ర,ఆయన సన్నిహితులు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి ఎడ్ల పందేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కాపులం అంటే కష్ట జీవులమని,రైతు బిడ్డలమని, అన్నదాతలమని చెప్పారు. మున్నూరు కాపు, బలిజ, కాపు,తెలగ, తూర్పు కాపు,ఒంటరి అనే వేర్వేరు పేర్లతో పిలువబడుతున్న మనమందరం అన్నదమ్ముల పిల్లలమేనని పేర్కొన్నారు. మనం దేశంలో గణనీయమైన సంఖ్యలో ఉన్నామని,వచ్చే ఏడాది జరిగే జనగణన-కుల గణన సందర్భంగా మున్నూరుకాపు అని తప్పనిసరిగా నమోదు చేసుకుందామన్నారు. మన పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దుకుంటూ వ్యాపార,రాజకీయ రంగాలలో కూడా ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. మున్నూరుకాపులం ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ,పరస్పర సహకారంతో రాజ్యాధికారం దిశగా వడివడిగా అడుగులేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళీకరణ విధానాలతో పెట్టుబడులు తరలివచ్చి హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా 25 ఏండ్ల నుంచి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న పాపారెడ్డికి తెలంగాణ మున్నూరుకాపు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని, ఇదేవిధంగా మరో 25 సంవత్సరాలు జరుపుతూ నిండూ నూరేళ్లు ఆయు రారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాం క్షించారు. పాపారెడ్డి, నర్సారెడ్డిలు రవిచంద్ర,విఠల్, పురుషోత్తమ రావు,కనకయ్య,రజిత్ కుమార్,సుధీర్ కుమార్,రఘు, రాంకుమార్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,భేతి శ్రీధర్,కొట్టే వెంకట నారాయణ తదితర ప్రముఖులను పూలమాలలు,శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పోటీలలో విజేతలుగా వాటి యజమానులకు ఎంపీ వద్దిరాజు,పాపారెడ్డిలు నగదు బహుమతులు అందజేశారు. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో చౌకీమఠ్ జగద్గురు సిద్ధలింగ మహాస్వామి,స్థానిక ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు.


## రాంభూపాల్‌ను సన్మానించిన బిసిటియు నాయకులు



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 12 (నినాదం న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియామకమైన రాంభూపాల్ ను బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శాలువా పూల బొకే తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలు గా బిసిల అభివృద్ధి కై అహర్నిశలు పోరాడుతున్న రాంభూపాల్ కు సముచిత ప్రాధాన్యం కల్పించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ. మోహన్, సలహాదారులు రమణ స్వామి, విజయ్ కుమార్, నాయకులు దాసు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన సిఐటియు, టియుసిఐ, ఎఐటియుసి నాయకులు




నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 12 (నినాదం న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ, సిఐటియు, ఏఐటియుసి సంఘాల బాధ్యులు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల పారిశుద్ధ్య కార్యక్రమం పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులతో ఆదివారం, పండగ సెలవులు కూడా ఇవ్వకుండా పని చేయిస్తున్నారన్నారు. ఒకవైపు వర్షాలు కురుస్తుండడం, తగిన పనిముట్లు, భద్రతా పరికరాలు లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. సెలవులు లేకుండా విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నార న్నారు. కార్మికులకు పనిముట్లు, రైన్ కోట్లు గ్లౌజులు, బూట్లు ఇవ్వలేదన్నారు. పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా అన్ని రకాల పనిముట్లు, భద్రత పరికరాలు అందివ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. డిమాండుకు సరిపడా కార్మికుల సంఖ్య లేకపోవడంతో కార్మికులపై అధిక పనివారం పడుతుందన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ ఆదివారం, పండగ సెలవులు అమలు చేస్తామని, ఐడి కార్డులు, పనిముట్లు కార్మికులందరికీ త్వరలోనే అందజేస్తామని, మిగతా సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరసింగరావు, నాయకులు ఫిరోజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ స్థలంలో స్మశానవాటిక ఏర్పాటుకు చర్యలు

- జలగంనగర్ స్మశానవాటికను పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం, జూన్12(నినాదం న్యూస్): ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలంలో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ వద్ద ఉన్న డాడీ లంబాడ స్మశాన వాటికను అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వరదల నుండి రక్షణ కోసం నిర్మించే కరకట్ట డిజైన్ లో ఎటువంటి మార్పులు, తగ్గించడం అవసరం లేదని అన్నారు. సర్వే నెంబర్ 156, 167 లో ఉన్న 30 గుంటల పట్టా భూమిలో ప్రస్తుతం స్మశాన వాటిక ఉందని, కరకట్ట నిర్మాణంలో శ్మశాన వాటిక భూమి కొంత మేరకు కోల్పోతున్నందున, క్రొత్తగా సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో శ్మశాన వాటిక ఏర్పాటు చేసి అక్కడ రోడ్డు, కాంపౌండ్ వాల్, ఇతర సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్మశాన వాటిక సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించి వారం రోజులలో అనుకూలమైన స్థలం ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ఎంపిడివో కుమార్ సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాధి కల్పనకే.. భూమి కొనుగోలు పథకం

## • అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్



**భూపాలపల్లి జూన్ 12, (నినాదం న్యూస్):** భూమిలేని పేద దళిత కుటుంబాలకు స్థిర జీవనోపాధి కల్పించే లక్ష్యంతో భూమి కొనుగోలు పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. జిల్లాషెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో భూమిలేని నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాల మహిళలకు 3 ఎకరాల వ్యవసాయ భూమిని వంద శాతం సబ్సిడీతో అందించడం కోసం గురువారం కొత్తపల్లి గోరి మండలం జగ్గయ్యపేట, చెన్నపూర్ గ్రామాల్లో ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లక్ష్మి రాజయ్య తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి, పట్టా వారి పేరిట రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు సాగు చేయుటకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తామన్నారు. ఈ పథకం అమలుతో లబ్ధిదారులు వ్యవసాయం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అవకాశం లభిస్తోందని అన్నారు. జిల్లాలో భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా ప్రభుత్వ నిబంధనల మేరకు కొనసాగుతోందని, ఎంపిక ప్రక్రియలో సమీక్ష, ధృవపత్రాల పరిశీలన, గ్రామస్థాయి సమావేశాల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సంకల్పించిన ఈ పథకం ద్వారా దళితుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

### • ఎస్పీ కొత్తపల్లి నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి జూన్ 12 (నినాదం న్యూస్) :** విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నెంబర్ టు ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వాలు విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నాయని సూచించారు. తాను జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి నేడు ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. విద్యార్థులు పుస్తక పఠనం చేయాలని చెడు వ్యసనాలకు చరవాణిలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు నిరంతరం యోగా చేయడంతో జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. పదవ తరగతి వార్షిక సంవత్సరంలో అధిక మార్కులు తెచ్చుకున్న ప్రథమ విద్యార్థికి 10116, ద్వితీయ స్థానం విద్యార్థికి 5116 రూపాయలను బహుమతిగా అందిస్తానని అన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను నోట్ బుక్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్ పాఠశాల హెడ్ మాస్టర్ ఉదయశ్రీ ,పట్టణ సిఐ రాజశేఖర్, ఎస్ఐ ఏడుకొండలు, సాయిరాం , మురళీకృష్ణ ,వెంకన్న, కరుణాకర్ ,రమేష్ ,సుజాత, లలిత ,దివ్య ,అరుణ, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లోనే సకల సౌకర్యాలు

### • ఎంపీడీఓ శ్రీనివాసరావు



**మహాముత్తారం, జూన్ 12, (నినాదం న్యూస్):** పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందుతుందని ఎంపీడీఓ ఎం.శ్రీనివాసరావు అన్నారు. గురువారం మహాముత్తారం మండలం ఎంపిపిఎస్ యామన్ పల్లి పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అనేక రకాల సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని వీటిని పేద విద్యార్థులు వినియోగించుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. మారుమూల అటవీ ప్రాంతమైన పాఠశాల అయినప్పటికీ ఇక్కడ కొంతమంది దాతలతోని కూడా ఇక్కడి పాఠశాల అధ్యాపక బృందం సౌకర్యాలు కల్పిస్తున్నారని ఇది సంతోషదాయకమని ప్రోత్సహించారు. యామన్‌పల్లి పాఠశాల విద్యార్థులు ఇలాంటి సౌకర్యాలను ఉపయోగించుకొని బావితరాలకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రమేష్, ఉపాధ్యాయులు ఏ తిరుపతి, సిహెచ్ విజయ్ కుమార్, భాగ్యలక్ష్మి, అరుణ, ప్రమోద, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

**బడిబాటను విజయవంతం చేద్దాం**

మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం వినూత్న రీతిలో బడిబాట నిర్వహించారు. బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో ఉండాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ శైలజ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి, ఉపాధ్యాయులు రాంసింగ్, కవిత, అపర్ణ అనిల్, శారద, దేవ్ సింగ్, రోజా శ్రీను విద్యార్థులు పాల్గొన్నారు.

## జలదోపిడీపై రాష్ట్ర ప్రజలు చైతన్యం కావాలి

### • మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, జూన్ 12(నినాదం):** రాష్ట్రంలో జరుగుతున్న జల దోపిడి పైన రాష్ట్ర ప్రజలు రైతంగం చైతన్యం కావాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు. గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించడానికి కాళేశ్వరం పైన అవినీతి కుట్రలు రేవంత్ సర్కార్ చేస్తున్నదని ఆరోపించారు.ఆంధ్ర ప్రదేశ్ లోని చంద్రబాబు ప్రభుత్వంతో రేవంత్ కుమ్మక్కై ఆంధ్ర ప్రాజెక్టులకు సహకరిస్తున్నడన్నారు. తన గురువు చంద్రబాబు కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన బురదజల్లే ప్రయత్నంరేవంత్ చేస్తున్నాడన్నారు. రెండు సంవత్సరాల నుంచి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిగా వినియోగించకుండా రైతుల పొలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగడుతున్నదన్నారు.ఆంధ్రాలో నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు కోసం గోదావరి నీటిని లిఫ్ట్ చేయడం లేదన్నదన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో కలిసి తెలంగాణలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ఎండబెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేసే దేవాదుల ప్రాజెక్టు సీతారామ ప్రాజెక్టు,రామప్ప,పాకాల, రంగాయచెరువు లాంటి ప్రధాన ప్రాజెక్టులను ఎండబెట్టే కుట్ర జరుగుతుందన్నారు.తెలంగాణలోని గోదావరి నది పైన నిర్మించిన ప్రాజెక్టులను ఎండబెట్టి ఆంధ్ర ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటిని తరలించే కుట్రకు గురుశిష్యులు తెరలేపారన్నారు. గోదావరి జలాల పైన తెలంగాణ నీటి వాటా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.నిన్న తెలంగాణ జాతిపిత కెసిఆర్ ను గోష్ కమిషన్ ముందు పిలిపించి రాక్షసానందం పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆరు గ్యారెంటీలు,420 హామీలు అమలు చేయలేక ప్రజలకు దూరంగా తప్పించుకు తిరుగుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉన్నందునే స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.గ్రామాలలో,పట్టణాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది ధీమా వ్యక్తం చేశారు.

## అన్ని దానాల కన్నా గొప్పది అన్నదానం

### • సీఐ బండారి కుమార్



**వెంకటాపురం(నూగూరు), జూన్ 12, నినాదం న్యూస్ :** అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని వెంకటాపురం సిఐ బండారి కుమార్ అన్నారు గురువారం మండల కేంద్రంలో నివేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని సాయిబాబా మందిరం వద్ద ప్రతి గురువారం దాతలు భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ కుమార్ ఎస్సై కొప్పుల తిరుపతిరావు మాట్లాడారు ప్రతి గురువారం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టడం హర్షనియమని సాయి బాబా భక్త మండలి మండలంలోని పేద అనాథ పిల్లల శ్రేయస్సు కోసం కృషి చేయాలని సూచించారు అనంతరం ఈ కార్యక్రమనికి సహకరించిన ప్రతి ఒక్కరిని శాలువాలతో ఘణంగా సన్మానించారు అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం లో పాల్గొని తానే స్వయంగా వడ్డించారు ఈ కార్యక్రమంలో ఏం పీ డి ఓ రాజేంద్ర ప్రసాద్ ఎస్సై తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సైయ్యద్ హుస్సేన్ సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రావు ఆలయ కమిటీ అధ్యక్షులు ధనపనేని వెంకటేశ్వర్లు వేల్పూరి లక్ష్మి నారాయణ జగర శివాజీ యాదవ్ శాంత మూర్తి యాదవ్ మద్దుకూరి నెహ్రూ ముదుంబా శ్రీనివాస్ వేల్పూరి శ్రీనివాస్ మంచన నర్సింహా రావు సద్దనపు నర్సింహా చారి జక్కుల శామ్ బచ్చు పూర్ణ చందర్ రావు బొమ్మ నేతాజీ తండ్యాల రాంబాబు ధనపనేని నాగరాజు ఉప్పల కృష్ణమూర్తి దాతలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాళేశ్వరం బరాజ్‌ను సందర్శించిన ట్రైనీ అధికారులు



**మహాదేవపూర్ జూన్ 12 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలోని కాళేశ్వరం బరాజ్‌ను 2024 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందం సందర్శించారు. గురువారం మహాదేవపూర్ మండలంలో పర్యటించిన అధికారుల బృందం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెనను పరిశీలించి, ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌస్‌ను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ని సందర్శించారు. బరాజ్‌ను సందర్శించిన 2024 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందంలో సౌరభ్ శర్మ, సలోని చోప్రా, హర్ష చౌదరి,కెరోలిన్ చింగ్తయానమావి, కోయ్యాడ ప్రణయ్ కుమార్ తో పాటు మహదేవపూర్ డిప్యూటీ తాహసిల్దార్ కృష్ణ, లైసన్ ఆఫీసర్ అబ్బాస్, కోర్స్ డైరెక్టర్ శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ డీఈఈలు సత్యబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ చిన్నారుల సంఖ్య పెంచాలి

### • సిడిపిఓ సక్కు భాయ్



**చింతపల్లి, జూన్ 12( నినాదం న్యూస్):** అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలను చేర్పించడానికి అంగన్వాడి ఉపాధ్యాయులతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు ఆసక్తి కనబరచాలని సిడిపిఓ సక్కు భాయ్ కోరారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కిష్టరాయనిపల్లి, మదలాపురం, చింతపల్లి, గ్రామాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. గృహ సందర్శన కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాలు వయసు కలిగిన బాల బాలికల గృహాలను ఆమె సందర్శించి, చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్వాడి కేంద్రం పట్ల అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల ఎదుగుదలకు, రోగ నిరోధక శక్తి పెంపొందించే ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. మూడు సంవత్సరములు నిండిన ప్రతి బాల బాలికలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె కోరారు. అదేవిధంగా ఐదు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ఆయా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందించే ఎగ్ బిర్యాని కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పార్వతి, సుగుణ, అంగన్వాడి ఉపాధ్యాయులు మమత, సుజాత,ఎస్. వనమాల, ఏ. అలివేలు,బి. కరుణ, పి. వజ్రమ్మ, వనం పద్మావతి, సుంకోజు పద్మావతి, గోవిందు అంజలి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయుడు శ్రీరామ్, హెల్పర్లు కవిత, సత్తెమ్మ, పుల్లమ్మ, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఈ నెల 14న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీ మాస్టర్ క్యాంపస్‌లో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్‌కుమార్, సామంతుల శ్యామ్‌లు కోరారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించడం కోసం ఐటీ మాస్టర్ యాజమాని శంకర్ , తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు)జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2011 వ సంవత్సరం నుండి ఐటీ మాస్టర్ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం చేపడుతున్న రక్తదాన కార్యక్రమానికి తమ వంతుగా సపోర్ట్ చేస్తూ మంచి కార్యక్రమాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని వారు తెలిపారు. అన్ని మండలాల నుండి జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, స్టూడెంట్ ఆర్గనైజేషన్ అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని వారు కోరారు.

## కూన రాములు మృతి బాధాకరం



**చింతపల్లి, జూన్ 12 (నినాదం న్యూస్):** మండలంలోని గొల్లపల్లి గ్రామం విరాట్ నగర్ కాలనీకి చెందిన కూన రాములు మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన కూన రాములు మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రాములు మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అమ్మ మాట అంగన్వాడీ బడిబాట



**సూర్యాపేట ప్రతినిధి, మే 12 నినాదం న్యూస్:** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బొత్తలపాలెం అంగన్వాడి కేంద్రం 1, 2, కేంద్రాలలో అమ్మ మాట- అంగన్వాడి బడిబాట కార్యక్రమం అంగన్వాడి టీచర్స్, ప్రైమరీ స్కూల్ టీచర్స్ ల ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి స్కూల్లో చేర్పించాలని ప్రతి ఇంటి తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి వారిని సందర్శించి అంగన్వాడి స్కూల్లో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రీస్కూల్ వర్క్ బుక్స్, పెగ్గ్ బోర్డ్, మూడు నుండి నాలుగు సంవత్సరాలలోపు పిల్లలకు ఎల్కేజీ, నాలుగు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు యూకేజీ, అనేకరకాలైన కథల పుస్తకాలు, పూర్వ గణిత భావనలు, ప్రీ స్కూల్ కు సంబంధించిన ఆట వస్తువులు టేబుల్స్ రంగురంగుల బొమ్మలు మేధో వికాసాన్ని పెంపొందించేందుకు ఇప్పుడున్న ప్రభుత్వ ఆదేశాల మేరకు వినూతమైన పాఠ్య పుస్తకాలు వారికుండే వసతులు స్కూల్, యూనిఫామ్స్, మెరుగైన విద్య వైద్యం సరికొత్తగా రూపుదిద్దుకున్నాయి, భోజన సౌకర్యం ఇంకా మెరుగుపరిచేందుకు ప్రభుత్వ నిర్ణయాల మేరకు మంచి భోజనం అందించాలని నిర్ణయించారు,అంగన్వాడి ప్రీ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం బోధన పద్ధతి చాలా చక్కగా రూపుదిద్దుకుంది, కావున అందరూ మీ పిల్లలను అంగన్వాడి స్కూల్ కు పంపించాలని చెప్పడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, అంగన్వాడి టీచర్స్, జానకమ్మ ప్రేమలత, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు పూలా సింగ్, ఝాన్సీ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ (రాఖీ)మొబైల్స్‌ను ప్రారంభించిన దొంతి అవియుక్త్ రెడ్డి



**నర్సంపేట, జూన్ 12(నినాదం):** నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరే సూరయ్య కుమారుడు కుమారస్వామి హనంకొండలోని నయింనగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఆర్ (రాఖీ)మొబైల్స్ షాపును గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ ,ఎన్ఎస్ యు ఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్,యువజన నాయకులు రాకేష్,రాజు,వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### • జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.మధుసూధన్



**భూపాలపల్లి జూన్ 12, (నినాదం న్యూస్):** వర్షాకాలం మొదలైన దృష్ట్యా వివిధ రకాల క్రిమి కీటకాల నుండి వచ్చే సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూధన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, దోమలు కుట్టకుండా, వృద్ధి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ పి హెచ్ సి, ఉప కేంద్రాలలో రాపిడ్ రెస్పాన్స్ టీం ను ఏర్పాటు చేయాలని, యాక్షన్ ప్లాన్ సబ్మిట్ చేయాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలు డెలివరీ డేట్ నమోదు చేయాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్క క్షయ వ్యాధిగ్రస్తునికి న్యూట్రిషన్ కిట్ విధిగా అందించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. జ్వరంతో బాధపడువారి రక్త నమూనాలను సేకరించి మలేరియా, డెంగ్యూ పరీక్ష చేయాలని సూచించారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించి తగు ట్రీట్మెంట్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, పిఓ లు ఉమాదేవి, ప్రమోద్ కుమార్, సందీప్, మెడికల్ అధికారులు డెమో శ్రీదేవి, సూపర్వైజర్లు, సపోర్టింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

**లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరం...**


లింగ నిర్ధారణ పరీక్ష చేయడం చట్టరీత్యా నేరమని, పరీక్ష చేయించిన వారు, చేసిన వారు, ప్రోత్సహించిన వారు శిక్షార్హులు అవుతారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 14 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో ఐదు ప్రభుత్వాధీనంలో 9 ప్రైవేట్ సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు చేయకూడదని లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అలా చేసిన చేయించి ప్రోత్సహించిన వారికి మూడేళ్లు జైలు శిక్షతోపాటు 50 వేల జరిమానా విధిస్తారని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 944058698 2, 630 323 9891 నంబరుకు వాట్సఅప్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, గైనకాలజిస్టు డాక్టర్ కవిత, పీడియాట్రిషన్ డాక్టర్ సురేందర్, డెమో శ్రీదేవి, సోషల్ వర్కు ర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పాఠశాలగా అలుగునూరు ఎంపీపీఎస్ ఎంపిక



**సూర్యాపేట ప్రతినిధి జూన్ 12 (నినాదం న్యూస్):** మండల స్థాయి ఉత్తమ పాఠశాలగా అలుగునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపికైన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా శాఖ అధికారి అశోక్ కుమార్ తో కలిసి అవార్డును ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని మౌలిక రకాల వసతులు కల్పిస్తున్నాయని ఉపాధ్యాయులు వారి నైపుణ్య అభివృద్ధిని పెంచి ఉన్నత లక్ష్యాలు చేరే విధంగా బాటలు వేయాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీనివాసు, మండల విద్యాధికారి శ్రీరాములు ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ,శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్, నోటు పుస్తకాలు పంపిణీ



**చింతపల్లి, జూన్ 12( నినాదం న్యూస్):** మండలంలోని వి.టి నగర్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం(2025-2026) లో బడిబాటలో భాగంగా గురువారం పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులను క్రమంగా పాఠశాలకు హాజరు అయ్యేటట్లు చూడాలని తల్లిదండ్రులను కోరారు. మంచి క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన బోధనలు విని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ



- ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులు పూర్తిచేస్తాం
- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూన్ 12 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 22వ వార్డుకు చెందిన డ్రీమ్ వ్యాలీ, ఇందిరమ్మ కాలనీ ఫేస్ – 1, గ్రీన్ పార్క్ కాలనీవాసులు మాజీ వార్డు సభ్యులు సంధ్యా హనుమంతరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకా నంద్ను కలిసి ఆయా కాలనీలలో మౌలిక వసతులు అన్ని పూర్తయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. అక్కడక్కడ మిగిలిపోయిన సిసి రోడ్డు నిర్మాణం, డ్రీమ్ వ్యాలీ నుంచి ఔటర్ రింగ్ రోడ్డుకు లింక్ రోడ్డు ఏర్పాటు, ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1 లో మంచినీటి స్టోరేజ్ కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర శివారు మున్సిపాలిటీ లైన దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పన చేపట్టినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ఇంకేమైనా పనులు మిగిలిపోయి ఉంటే త్వరలోనే చేపట్టి పూర్తి చేస్తామన్నారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రజలకు కావలసిన మౌలిక వసతులైన సిసి రోడ్డు, వాటర్ ట్యాంక్, లింకు రోడ్డు పనులను త్వరీతగతిన చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

## కుషాయిగూడ మార్కెట్‌లో పర్యటించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



**నాచారం, జూన్ 12 ( నినాదం న్యూస్ ) :** చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ మార్కెట్ లో అధికారులతో కలిసి పర్యటించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా మార్కెట్ పైకప్పు లీకేజి మరమత్తులు పెయింటింగ్ చేయించాలని కోరిన వెండర్స్ మార్కెట్ కమిటీ సభ్యులు. త్వరలోనే చేస్తానని హామీ ఇచ్చిన కార్పొరేటర్. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, ఏ ఈ స్వరూప, కుషాయిగూడ మార్కెట్ కమిటీ సభ్యులు నందగారి లక్ష్మీనారాయణ, పారేల్లి చంద్రయ్యా, ఐత రమేష్, ఆంజనేయులు, వెంకటేష్ , కుందనపల్లి యాదగిరి, పల్లె రాజేష్, పి. కల్పన, పి. కల్పన, పి.సత్యనారాయణ, మామిడాల రాములు,కందగట్ల రాజు,కనక రాజు,కూరపాటి బాబు,శ్రావణి,వెంకటమ్మ, భవాని, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని కొలను హనుమంత రెడ్డిని కలిసిన కాలనీ, బస్తీ ప్రజలు



**కుత్బుల్లాపూర్, జూన్ 12 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ కాలనీ, బస్తి ప్రజలు తమ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డికి తెలియజేసి వినతిపత్రాలు అందజేశారు. అందుకు కొలను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కాలనీలలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు.

# నేరస్తుడికి ఆరు నెలల జైలు

- న్యాయమూర్తి బానోతు శ్రీరామ్

**కొడంగల్, జూన్ 12 (నినాదం న్యూస్) :** నేరసు డికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించి నట్లు కోడంగల్ జుడీషియల్ సముదాయ కోర్టు న్యాయమూర్తి బానోతు శ్రీరామ్ తీర్పు నిచ్చారు.16 జనవరి 2025 న అర్థరాత్రి సమయంలో బొంరాస్ పేట్ మండలం లోని మెట్లకుంట గ్రామంలో ఈడిగి అలమ్మ హోటల్ లో అదే గ్రామానికి చెందిన సమ్మ గళ్ళ శేఖర్ షట్టర్ తాళం విరగ్గొట్టి,హోటల్ లో బీరువా తాళం విరగ్గొట్టి, బీరువాలో ఉన్న 26 తులాల వెండి పట్టీలు,ఆరువేల రూపా యల నగదును దొంగిలించగా, బొంరాస్ పేట్ పోలీసు స్టేషన్ లో నిందితుడిపై 05/2024 యు/సెక్షన్ 331(4),305బిఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. ఈ కేసులో దొంగతనానికి పాల్పడిన సమ్మగళ్ళ శేఖర్ ను న్యాయస్థానం ముందు ఉంచగా ఆరు నెలలు జైలు శిక్ష విధించినట్లు కోర్టు తీర్పునిచ్చింది. ఈ కేసులో విచారణ అధికారి గా-ఎస్ ఐ మహ్మద్ అబ్దుల్ రవూఫ్,అసిస్టెంట్ పిపి గా -అభినయ్,లైసన్ అధికారి గా-ఎస్ ఐ వీరన్న, కోర్టు విధి నిర్వాహకులు గా రాఘవేందర్, పిసి -7881 లు ఉన్నారు.

# పేదలకు ఆరోగ్య సంజీవని సీఎంఆర్ఎఫ్

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆరోగ్య సంజీవనిగా ఆదుకుంటుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం 26 మంది లబ్ధిదారులు ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ.10,64,500 ఆర్థిక సహాయానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబాలకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయాన్ని అందిస్తుందని, దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సిఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని అన్నారు. మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, కోనేరు ప్రసాద్, శివరాజు గౌడ్, పోశెట్టి గౌడ్, గోపాల్, లింగం, సత్యనారాయణ, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, జూన్ 12 ( నినాదం న్యూస్ ) :** మీర్పేట్ – హెచ్ బీ కాలనీ డివిజన్ తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సంతోష, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, చారి, బాలయ్య గౌడ్, జైపాల్ నాయుడు, భూపాల్ గౌడ్, కరుణాకర్, చక్రవర్తి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, జూన్12 (నినాదం న్యూస్) :** శ్రీ పోచమ్మ దేవి వార్షిక బ్రహ్మోత్సవ ము స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వాస నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ తదియ శనివారము తేదీ 14 రోజు ప్రతి ఏటా మనము ఘనంగా జరుపుకుంటున్న శ్రీ పోచమ్మ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరము కూడా ఘనంగా జరపటానికి ఆలయ కమిటీ మరియు ధర్మకర్తలు నిర్ణయించడం జరిగింది . కావున భక్తులెల్లరు పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలోపాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై సేవ చేసి తరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదము స్వీకరించి తరించగలరని కోరుతూకార్యక్రమ వివరణ ఉదయం 8:30 కి స్వస్తివాచనము గణపతి పూజ పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాశన, రక్షాబంధనము, రిత్విక్ వరణము, కలశ స్థాపన శ్రీ పోచమ్మ దేవి కి అభిషేక పూజ అర్చన తరువాత 11:00 కి చండీ హవనం అనంతరం బలి కార్యక్రమము మహా హారతి తీర్థ ప్రసాద్ వితరణ అన్నదాన కార్యక్రమం జరుగును కావున ఈ కార్యక్రమాలకు భక్తులందరూ కూడా విచ్చేసి కార్యక్రమాన్ని తిలకించి అమ్మవారిని సేవించి ధరించి ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందగలరని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది

# బడిబాట జ్ఞానమిచ్చే వరాల మూట

- జేఎంసీ కమిషనర్ వసంత



**జవహర్ నగర్, జూన్ 12 (నినాదం న్యూస్):** బడిబాట జ్ఞానమిచ్చే వరాల మూట అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వందరోజుల (యాక్షన్ ప్లాన్) కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ ఫైరింగ్ కట్ట స్కూల్ లో గురువారం కమిషనర్ వసంత ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ వసంత హాజరై మాట్లాడుతూ సర్కారీ స్కూళ్లలో చదువు శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు అత్యుత్తమ ఉత్తమ బోధన లభిస్తుందని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం జడ్పీహెచ్ఎస్ బాలాజీ నగర్ హైస్కూల్లో కమిషనర్ వసంత ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ సర్కారీ స్కూళ్లలో పిల్లలను చేర్పించడం ద్వారా పిల్లల్లోని నైపుణ్యత, పిల్లల్లో పటనా శక్తిని పెంపొందించవచ్చునని తద్వారా పిల్లలు సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడవచ్చునని తెలిపారు. సర్కారీ స్కూళ్లలో సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనము తదితర ఉచిత సదుపాయాలు తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్నదని ఈ అవకాశాన్ని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తల్లిదండ్రులు అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశారు. స్కూల్ ఉపాధ్యాయులకు, వన మహోత్సవ విశిష్టత, పరిసరాల పరిశుభ్రత, తడి పొడి చెత్త గూర్చి మున్సిపల్ సిబ్బందిచే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నాగేష్, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్ప, మున్సిపల్ సిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కుందన్ పల్లిలో సీఎంఆర్ గ్రూప్ అఫ్ స్కూల్స్ ఘనంగా ప్రారంభం

- చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**కీసర ప్రతినిధి, జూన్ 12, (నినాదంన్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, కుందన్ పల్లి గ్రామంలో సిఎంఆర్ గ్రూప్ అఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఎంఆర్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రారం భించడం జరిగింది. నూతన స్కూల్లో చేరిన చిన్నారు లకు ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్స్ అందజేత



**కుత్బుల్లాపూర్, జూన్ 12 (నినాదం న్యూస్) :** పాఠశాలలు పున: ప్రారంభమైన జూన్ 12 వ తేదీ గురువారం కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరం పేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థిని, విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, యూనిఫామ్ ఉపాధ్యాయులతో కలిసి మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ బాలలతో కలిసి అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, మోడీగారి శ్రీధర్, క్రాంతి, శ్రావణి,శిల్ప, జశేశ్వర్, అంగన్వాడీ టీచర్ డి లలితబాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నడిపిస్తూ విద్యార్థులకు కావలసిన విజ్ఞానాన్ని అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించిన శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే బోధన అందించడంతోపాటు విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, బట్టలు, మధ్యాహ్న భోజనం అందించి ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఏ విషయలోను పాఠశాలకు గాని విద్యార్థుల వసతుల విషయంలోనైనా లోటు ఏర్పడితే స్థానిక ప్రజాప్రతినిధుల, నాయకుల సహకారంతో ఎటువంటి సమస్యలు లేకుండా అన్నీ సమకూర్చుతామన్నారు. అందుకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్ది అన్ని పోటీ పరీక్షలలో పాల్గొని విజయులుగా నిలిచేలా చూడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పాఠశాలకు, దేశానికి ఎంతో గొప్ప పేరు తీసుక రావాలని ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటున్నానన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి

**అల్వాల్, జూన్ 12 (నినాదం న్యూస్) :** అర్హతలైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ మదన్మోహన్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టించే బాధ్యత తీసుకున్నదని నలుగురు ఐదుగురు కలిసి 400 లేక 500 గజాలు భూమిని ఒకే చోట ఇవ్వాలని వారికి అనుగుణంగా జి ప్లస్ త్రీ బిల్డింగ్ కట్టించే బాధ్యత తమదే అని ప్రాజెక్టు అధికారి మదన్మోహన్ తెలిపారు. రాజీవ్ వీకర్ సెక్షన్ టెంపుల్ ఆల్వాల్ లో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సూపర్డెంట్ స్వామి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మిద్దాం

- చదువుతోనే బాల్యం బంగారుమయం
- జిల్లా జడ్జి కిరణ్ కుమార్



**జవహర్ నగర్ జూన్ 12 (నినాదం న్యూస్):** చదువుతోనే బాల్యం బంగారుమయం అవుతుందని బాల కార్మికులు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా జడ్జి కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జవహర్ నగర్ కార్పొరేషన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశ్రయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు అజాముద్దీన్ సమక్షంలో గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ దేశంలో బాల కార్మికులు ప్రమాదకరమైన కర్మాగారాల్లో పని చేస్తున్నారని వారికి రక్షణ కల్పించి చదువును అందిస్తే సమాజ నిర్దేశకులు అవుతారని అన్నారు .ప్రభుత్వ బడుల్లో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఆశ్రయ స్వచ్ఛంద సంస్థ బాల కార్మికులు లేని సమ సమాజ స్థాపన కోసం పని చేయడం అభినందనీయమని తెలిపారు. పాఠశాల పిల్లలతో కలిసి కాలనీలో ర్యాలీని, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు నోట్ బుక్స్, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల రక్ష కోఆర్డినేటర్ తిరుమలా దేవి, అరుణ్, సతీష్, శ్రవణ్, హరి భూషణ్, రమేష్, స్వప్న, సరితా, తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ షెడ్డు నిర్మాణం

- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం




**కీసర ప్రతినిధి, జూన్ 12, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సి పాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం..ఈస్ట్ గాంధీనగర్ కాలనీలోని ప్రధాన రహదారి పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం జరుగుతుండటం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. రాంపల్లి నుండి ఘట్‌కేసర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఈ నిర్మాణం చేపట్టబడింది. ఈస్ట్ గాంధీనగర్ కాలనీ ప్రధాన రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, నాగారం మున్సిపల్ సిబ్బంది దృష్టికి రాకపోవడం స్థానిక ప్రజలు పలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కట్టడాలపై నాగారం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముడుపులకు అలవాటు పడి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి అక్రమ కట్టడాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అక్రమ నిర్మాణం దారులకు సహకరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని, వారిని బాధ్యతల నుండి తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## విద్యతోనే ఉజ్వల భవిష్యత్



**మహేశ్వరం, జూన్ 12 (నినాదం న్యూస్) :** విద్య తోనే ఉజ్వల భవి ష్యత్తు సాధ్యమని, విద్యార్థులతో క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరో హించాలని తీగల కుంట కార్పొరేటర్ మహమ్మద్ అన్నాన్ సాబ్ పేర్కొ న్నారు. గురువారం హైదరాబాద్ జిల్లా చార్మినార్ నియోజకవర్గం తీగల కుంట డివిజన్ జహ నుమా పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిబ్బందుల తో కలిసి బడిబాట నిర్వహిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు విద్యతోనే సాధ్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు హైదరాబాద్ జిల్లా ఎంఐఎం అధినేత ఎంపీ అసవుద్దీన్ ఓవైసీ, సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. విద్యార్థులందరూ కూడా ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరూ కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని తెలియజేశారు. అటువంటి విద్యార్థులందరికీ తనవంతు సహాయం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్యూర్

- మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి




**కరీంనగర్, జూన్ 12(నినాదం న్యూస్)**
2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం , 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా ,సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ ధ్యేయంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రస్థానం , దిగ్విజయ ప్రయాణం కొనసాగుతుందని బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా గురువారం రోజున సాయంత్రం తల్లోజు ఆచారి మీడియాతో మాట్లాడారు. వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ తో , వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, ఎన్నో చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోడీ దే నన్నారు . కోవిడ్ సమయం నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా ఫ్రీగా రేషన్ బియ్యం ప్రధాని మోదీ అందిస్తున్నారని , ఇది చారిత్రకమైందన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ తో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల కోఆర్డినేషన్ తో బిజెపి పాలిత రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిందని, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజానీకాన్ని మోసం చేసిందని విమర్శించారు. ఏ ఒక్క గ్యారెంటీని, ఏ ఒక్క హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకపోయిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ను విశ్వసించడం లేదని , రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. గత బిఆర్ఎస్, కాంగ్రెస్ సర్కార్ కు పెద్ద తేడా ఏమి లేదన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ , కాంగ్రెస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని , ఇక రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు.మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు గీత మూర్తి, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు రాజేంద్ర ప్రసాద్ , జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, మాడ వెంకటరెడ్డి , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, ప్రోగ్రామ్ ఇన్చార్జి గుజ్జుల శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ వాసాల రమేష్, బండ రమణారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతి శిశు మందిరాలు
# సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలు

- టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య
- శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవనం ప్రారంభోత్సవం



**జమ్మికుంట, జూన్ 12 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ నూతనభవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ,విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి లింగం సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే శ్రీ సరస్వతీ శిశు మందిరాలు మన సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని అన్నారు. అలాంటి సంస్థలను మనం కాపాడుకున్నప్పుడే మన మనుగడ ఉంటుందని పూర్వ విద్యార్థుల ఆధారంగా ,పోషకుల ఆధారంగా విద్యతో పాటు అభివృద్ధి కూడా సాధిస్తున్నామని అందులో భాగంగానే గురువారం జమ్మికుంట పట్టణంలో నూతన భవనం ప్రారంభించామని వారు అన్నారు. రానున్న రోజుల్లో కార్పొరేట్ విద్యకు అనుగుణంగా శ్రీ సరస్వతీ శిశు మందిరాలను తీర్చిదిద్దామని ఏ అవసరం ఉన్న నాకు తెలియచేయాలని ఎమ్మెల్సీ కొమురయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి మంతెన హేమలత, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, పూర్వ విద్యార్థి సునీత శ్రీ సరస్వతీ విద్యాపీఠ సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు, తేళ్ళ రాజమౌళి, కాటం రవీందర్ ,డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆవాల రాజారెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి, కర్ర సంజీవరెడ్డి,ఆకుల రాజేందర్, దాసరి రవీందర్, బుర్ర శివయ్య, చదువు కిరణ్ కుమార్ రెడ్డి, పాకాల రవీందర్ రెడ్డి, ముక్క జితేందర్ గుప్తా, చిదురాల భాస్కర్, ఆకుల రాజయ్య, నల్ల దేవేందర్ రెడ్డి, శీల జయప్రకాష్, బాదం రమేష్, సుధాకర్ రావు గుంటి శ్రీనివాస్ , సదానందం ,రాజు, సంపత్ రావు పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ గుడికందుల సుదర్శన్ ఆచార్యులు విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## అల్ఫోర్స్ విద్యార్థులకు
# ఒలంపియాడ్లలో బంగారు పతకాలు

**-డా వి. నరేందర్ రెడ్డి చైర్మన్ అల్ఫోర్స్ విద్య సంస్థలు**




**కరీంనగర్, జూన్ 12(నినాదం న్యూస్):**
విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించాలని వాటిలో పాల్గొనింపేలా ఆసక్తి కనబర్చాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు వివిధ జాతీయ స్థాయి ఒంలపియాడ్లలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చుని, వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సహించాలని తద్వారా వారు పలు విషయాల పట్ల పట్టు సాధించగలుగుతారని సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకుంటారని తెలుపుతూ ఉపాధ్యాయులు భోదిస్తున్న వివిధ అంశాలను సమగ్రంగా విశ్లేషించి పట్టు సాదించే దిశగా పయనించాలని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థలో విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పిస్తున్నామని విధిగా వారు వాటిలో పాల్గొంటూ ఘనవిజయాలను నమోదు చేస్తున్నారని చెప్పారు. ఇటీవలకాలంలో పలు పోటీ పరీక్షల వారు నిర్వహించిన పలు జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఘన విజయాలను నమోదు చేశారని హర్షం వక్తం చేశారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమితలో పాఠశాల పునః ప్రారంభ స్వాగత సభ

**-పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు**



**కరీంనగర్, జూన్ 12(నినాదం న్యూస్):**
స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ఘనంగా పునఃప్రారంభ సమావేశాన్ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేసవి సెలవులకు ఆనందోత్సాహాలతో ముగింపు పలికిన విద్యార్థులు నూతన విద్యాసంవత్సరానికి తిరిగి రావడంతో పారమిత విద్యాసంస్థల ప్రాంగణం విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడి%శీ%ది పాఠశాల పునఃప్రారంభ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులను స్వాగతించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రార్థనా సమావేశాన్ని నిర్వహించి విద్య యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉత్సాహపరిచే ఆటలు, పాటలు, నృత్యాలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, కొత్త విద్యా సంవత్సర నిర్ణయాలు విద్యార్థులకు వివరించారు. ఈ పునఃప్రారంభోత్సవం విద్యార్థులలో నూతనోత్సాహాన్ని నింపి, రాబోయే విద్యా సంవత్సరానికి శుభారంభం పలికింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు నూతన విద్యా సంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేష్, రశ్మిత, ప్రాచి, వియు.యం, ప్రసాద్, టి.యస్.వి. రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, బాలాజి, ప్రశాంత్, శ్రీకర్,శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన గాయకురాలును టార్గెట్ చేసిన ఫిల్మ్ ఇండస్ట్రీ

**-రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**




**కరీంనగర్, జూన్ 12(నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యువతి అతి తొందర టైంలోనే సినీ ఇండస్ట్రీలో ప్రత్యేక పాపులర్ లుగా ప్రత్యేక హోదా తెచ్చుకున్న.గిరిజన కులానికి చెందిన యువ సినీ గాయకురాలు మగ్లీ పుట్టినరోజు వేడుకలు చేసుకుంటే అగ్ర హీరోలు. అగ్ర సినీ దర్శకులు ఒరువలేక డ్రగ్స్ పేరుతో మగ్లీ ని సినీ ఇండస్ట్రీలో అణిచివేతకు గురి చేస్తున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆరోపించారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఒక గిరిజన మహిళ ఎదుగుతే ఎవరికి ఇష్టం లేకనే ఇలా ఆమెపై డ్రగ్స్ తీసుకున్నారని తప్పుడు. అసత్య ఆరోపణలు చేయిస్తున్నారని అగ్రకులాల సినీ హీరోలు దర్శకత్వాలపై మండిపడ్డారు. వెంటనే ఆమె డ్రగ్స్ తీసుకున్నది అన్న ఆరోపణలు ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం





- పట్టణాల్లో,గ్రామాల్లో పండగలా ముగ్గు పోసే కార్యక్రమం
- లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేసిన యువనేత ప్రణవ్

**జమ్మికుంట, జూన్ 12 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్ర ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని,పదేళ్ల నిరీక్షణ తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసే కార్యక్రమానికి హాజరవుతుండడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం సింగాపూర్,జూపాక గ్రామాల్లో 20 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు మిఠాయిలు పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి,మంత్రులకు,నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్లలో ఇళ్లు,రేషన్ కార్డు ఇవ్వాలని ప్రజల నుండి డిమాండ్ వచ్చిన వాటిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులను గుర్తించి రాజకీయలకు అతీతంగా ఇల్లు ఇస్తున్నామని అన్నారు.మొదటి విడతలో ఇళ్లు రాని వారు రానున్న 3 నెలల్లో మరో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కొనసాగుతుందని ఎవరు ఆధర్యపడొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య దేశిని కోటి, మొలుగూరి సదయ్య పూదరి శివకుమార్ గౌడ్ పాతకాల అనిల్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జమ్మికుంట మున్సిపల్ పరిధిలో...**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల 14 వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు ప్రణవ్..ప్రజలు ప్రభుత్వం సూచించిన నియమాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం

- వైద్యుల, సిబ్బంది కొరత లేకుండా చూడాలి
- ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి



**జమ్మికుంట, జూన్ 12 (నినాదం న్యూస్):**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం రోజున ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాల పరిస్థితి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. అందుబాటులో ఉన్న డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో ఉన్న ఇబ్బందులు, సమస్యలను తెలుసుకున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రధానంగా జమ్మికుంట ఆసుపత్రిలో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం షుగర్ పేషంట్స్ కు ఇన్సులిన్ మందులు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆసుపత్రులలో వివిధ విభాగాలకు సంబంధించిన వాటిలో వైద్యులు ఉంటే అవసరమైన పరికరాలు లేవని, పరికరాలు ఉంటే వైద్యులు లేరన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకుని వచ్చే నిరుపేద ప్రజలకు ఇక్కడ అనేక చేదు అనుభవాలు ఎదురవుతున్నాయని, వైద్యం కోసం గోస పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలు, ఇబ్బందులను గాలికి వదిలేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, ఇబ్బందులను తొలగించడానికి కృషి చేయాలని, అలాగే వైద్యుల, సిబ్బంది కొరతను తీర్చడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, రమా రెడ్డి, అప్పం మధు, కైలాసకొటి గణేష్, పల్లపు రవి, మోతె స్వామి, అశోక్, శ్రీవర్తి ప్రవీణ్, యగ్గని చందు, మోడం రాజు, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, కొమ్ము అశోక్, బూరుగుపల్లి రాము, కనుమల్ల లక్ష్మి, కేశపురం శ్రావణి, ముకుందా సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, అప్పాల రవిందర్, రామస్వామి, ఉడుగుల మహేందర్, శరత్, విజయ్, శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఆసుపత్రిలో సమస్యలు ఉన్నాయి....**
సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి...
జమ్మికుంట ఏరియా హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని సిబ్బంది కొరతతో పాటు ఎక్సరే డ్రెస్సింగ్ రూమ్ లో సమస్యలు ఉన్నాయని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఆసుపత్రి అభివృద్ధి విషయంలో అధికారులకు ప్రజాప్రతినిధులకు గతంలోనే సూచించామని సిబ్బంది కొరత సమస్యలు లేకుండా చేస్తే మెరుగైన వైద్య సేవలు అందించడానికి మా డాక్టర్ల బృందం సిద్ధంగా ఉన్నారని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆస్పత్రి సందర్శనలో భాగంగా ఆయనకు సమస్యలపై వివరించడం జరిగిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు


- మానవసేవయే మాధవసేవ
- లయన్ చింతల కిషన్ పటేల్



**కరీంనగర్, జూన్ 12(నినాదం న్యూస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ చింతల కిషన్ పటేల్, ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు ,గురువారం రోజున డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ చింతల కిషన్ పటేల్, ఆధ్వర్యంలో గురువారం రోజున బొమ్మకల్ డివిజన్ కు చెందిన ఎడెల్లి హనుమయ్య , గన్ను భారతి, గుంటూరు పల్లె కు చెందిన మాదాసు లస్మమ్మ, బొమ్మకల్ కృష్ణ నగర్ కు చెందిన తోడేంగల ఐలయ్య, తోడేంగల లక్ష్మి లకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగినది గురువారం రోజు వరకు163 మెంబర్స్ కి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరిగినది. వారికి పండ్లు, బ్రెడ్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి జోన్ చైర్ పర్సన్ లయన్ చింతల కిషన్ పటేల్ ఎంజేఫ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఇందుకు సహకరించిన ఆసుపత్రి డాక్టర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ
# మాజీ పట్టణ అధ్యక్షుడిపై దాడి

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**



**జమ్మికుంట, జూన్ 12 (నినాదం న్యూస్) :**
కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కసుబోసుల వెంకన్న పై ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి అర్ధరాత్రి దాడి చేసి గాయంపరిచినట్లు బాధితుడు వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కసుబోసుల వెంకన్న గురువారం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడుతూ, తన పై కాంగ్రెస్ పార్టీకి చెందిన దేశిని కోటి అర్ధరాత్రి ఇంటికి వచ్చి దాడి చేశాడని వెంకన్న పేర్కొన్నారు. నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక పోవడంతో పాటు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ గురించి ఎక్కువగా ప్రచారం చేస్తున్నాం అంటూ ఇంటికి వచ్చి తనతో మాట్లాడి ఒకసారిగా తల మీద కొట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా వెంకన్న దేశిని కోటి మధ్య వ్యక్తిగత వివాదాలు ఉన్నట్లుగా జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ సమయంలో దాడి జరగడం తో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వెంకన్న పై దాడి జరిగిన విషయాన్ని తెలుసుకొని స్థానిక కాంగ్రెస్ నేతలు ఆయనను ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ విషయం పై పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ను సంప్రదించగా అర్ధరాత్రి రెండు గంటలకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు. దాడి విషయం తెలుసుకున్న జమ్మికుంట పట్టణానికి చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక తో పాటు వీణవంక మండల పార్టీ మాజీ అధ్యక్షులు చింతల శ్యాంసుందర్ రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సైతం కసుబోసుల వెంకన్నను పరామర్శించారు.

# ఖాజీపేట ఎసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నేతలు




**జమ్మికుంట, జూన్ 12 (నినాదం న్యూస్) :**
నిత్య జనగణమన తో ప్రపంచవ్యాప్తంగా జమ్మికుంట పట్టణానికి మంచి గుర్తింపు తీసుకొచ్చిన పెంగిలి ప్రశాంత్ రెడ్డి కాజీపేట ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్. ఇటీవల కాజీపేట ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన పింగిలి ప్రశాంత్ రెడ్డిని కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, ఇల్లంతకుంట మండల నాయకులు మాజీ సర్పంచ్ కంది దిలీప్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ యూత్ ఇంచార్జ్ జెకె మర్యాదపూర్వకంగా కలిసి బొకే శాలువాతో సన్మానం చేశారు. అనంతరం జమ్మికుంట తో పాటు పలు గ్రామాలలో నిత్య జనగణమన గురించి ఎసిపి ప్రశాంత్ రెడ్డి ఆరా తీశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన జమ్మికుంటలో ప్రతినిత్యం జనగణమన జరిగేలా సహాయ సహకారాలు అందించాలని నాయకులను కోరారు.

## జాతీయ లోక్ అదాలత్
# సద్వినియోగం చేసుకోవాలి

**-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, జూన్ 12(నినాదం న్యూస్):**
కేంద్ర, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో జూన్ 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, బ్యాంక్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద కేసులతోపాటు కోర్టుకు రాని మొదలగు కేసులను కూడా పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు గత నెల 21వ తేదీన డిస్ట్రిక్ట్ జడ్జి ఎస్. శివకుమార్‌తో సమావేశమై రాజీపడే కేసులను కోర్టుల వారీగా పరిష్కరించాలని కోరామని పోలీస్ కమిషనర్ వివరించారు. అదేవిధంగా కోర్టు ఆవరణలోని మీటింగ్ హాలులో సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సెక్రటరీ వెంకటేష్ ఆధ్వర్యంలో కమిషనరేట్‌లోని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ.లతో సమన్వయ సమావేశం కూడా నిర్వహించామన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉండి, రాజీపడుటకు వీలున్న కేసుల ను గుర్తించి, చర్చించామని తెలిపారు. రాజీ పడేందుకు అవకాశం వున్న కేసుల్లో వీలైనన్ని ఎక్కువ కేసులను పరిష్కరించ బడేలా పోలీసు అధికారులు కృషి చేయాలని సూచించామన్నారు.

# ఎముకలు బలహీనమవడానికి కారణాలు

.ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి..అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతా యి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటు వంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం తప్పులను నివారించడం చాలా ముఖ్యం..ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడ టానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..



**ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి?**

.సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు.

**.కాల్షియం విటమిన్ డి లోపం**


ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది.

**జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం.**

ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి.

**శారీరక శ్రమ లేకపోవడం**

.ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్




విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముక లు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

ధూమపానం - మద్యపాన వ్యసనం

ధూమపానం - మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు, మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది.

**.వయస్సు - హార్మోన్లలో మార్పులు**

స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది.

**ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి?**

.ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ ఆంచల్ ఉప్పల్ తెలిపారు..

**ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు**

.పతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి.కాల్షియం - విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి


.రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి.ధూమపానం - మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.



# ఎక్కువగా వాకింగ్ చేయడం మంచిదేనా?

.సాధారణంగా చాలా మంది ఆరోగ్యంగా ఉండటానికి రోజుకు 10,000 అడుగులు నడవాలని అనుకుంటారు. కానీ ఇది అందరికీ ఒకేలా వర్తించదు. మీ వయస్సు, ఆరోగ్యం, జీవనశైలి ఆధారంగా ఇది మారవచ్చు.సాధారణంగా 8,000 నుంచి 10,000 అడుగుల వరకు నడవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు వస్తాయి. దీని వల్ల షుగర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి, గుండె సంబంధిత సమస్యలు అదుపులో ఉంటాయి.మీ శరీరం శక్తి మేరకు నడక పరిమితి ఉండాలి. కొత్తగా నడక ప్రారంభించిన వారు 30 నిమిషాలు నడిస్తే ఇబ్బంది, కీళ్ల నొప్పులు అనుభవిం చవచ్చు. కానీ అనుభవం ఉన్నవారు గంటల తరబడి నడిచినా ఇబ్బంది లేకుం డా ఉండవచ్చు. అధిక నడక వల్ల వచ్చే సమస్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

.గతంలో గాయపడిన కీళ్ల ప్రాంతాల్లో మళ్లీ నొప్పి మొదలవుతుంది. ఎక్కువగా నడవడం వల్ల కీళ్లపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయి.చెప్పులు సరిగా లేకపోవడం లేదా ఎక్కువగా నడవడం వల్ల కాళ్లపై గడ్డలు, బొబ్బలు ఏర్పడతాయి. ఇవి నడిచేటప్పుడు ఇబ్బందిగా మారతాయి.శరీరం అలసిపోయినట్లు అనిపించడం, చిన్న పని చేసినా శ్వాస తీసుకోవడం కష్టంగా అనిపించడం వంటి లక్షణాలు ఎక్కువగా నడుస్తున్నారని సూచిస్తాయి.మొత్తం రోజంతా నడిచిన తర్వాత కాళ్లలో వాపు, నొప్పి రావడం సహజం. ఇది క్రమంగా పెద్ద సమస్యగా మారవచ్చు.నడక మనసుకు శాంతిని ఇవ్వగలిగే శక్తి ఉన్నా.. హద్దు మించి చేస్తే ఆందోళన, నిరాశ, కోపం వంటి భావోద్వేగాలు పెరిగే అవకాశం ఉంటుంది. తాజా గా నడక మొదలుపెట్టే వారు రోజుకు 15 నిమిషాల పాటు నడ వడం ప్రారంభించాలి. ఆ తర్వాత ప్రతి వారం కొద్దిగా సమ యం పెంచుకుంటూ 30 నిమిషాల వేగవంతమైన నడక సాధన దిశగా కదలాలి.నడక సమయంలో నోటితో కాకుండా ముక్కుతో శ్వాస తీసుకోవడం మంచిది. పూర్తి ప్రయోజనాల కోసం వారం లో కనీసం 3 రోజులపాటు నడక చేయడం మంచిది.నడక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సాధనమే అయినా.. దానికి కూడా పరిమితి అవసరం.



## పొడి దగ్గుతో విసిగిపోయారా? ఇది చిటికెడు తిన్నారంటే..

*.తీవ్రమైన వేడిలో చాలా మందికి చల్లని పానీయాలు తాగే అలవాటు ఉంటుంది. ఎండ నుంచి నేరుగా ఏసీ గదిలోకి వెళ్లేవారు కూడా ఉంటారు. ఇలాంటి చర్యల వల్ల పొడి దగ్గు వస్తుంది.రాత్రి పడుకున్న తర్వాత ఈ విధమైన పొడి దగ్గు మూడు రెట్లు పెరుగుతుంది. దీనికి దగ్గు మందు కూడా పని చేయదు. విరుద్ధంగా, దగ్గు మరింత పెరుగుతుంది. రాత్రంగా నిద్ర పోవడం కూడా కష్టంగా మారుతుంది. ఇలాంటప్పుడు ఏం చేయాలి? అని ఆలోచించేవారికి ఇంట్లోనే దొరికే కొన్ని సహజ పదార్థాలతో చిటికెలో ఉపశమనం కలిగించే చిట్కాలు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..*



.చిన్నప్పుడు అమ్మమ్మ, నానమ్మలు.. పిల్లలకు దగ్గు వస్తే తేనె వినియోగించేవారు. నిజానికి ఇది పెద్దలకు కూడా పని చేస్తుంది. తేనే దగ్గుకు ఉపశమనం కలిగించడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. కాబట్టి పొడి దగ్గుతో బాధపడేవారు తేనెను ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒక చెంచా తీసుకోవాలి. ఇది రోజంతా చిరాకు కలిగించే పొడి దగ్గు నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా, ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని కూడా తొలగిస్తుంది. ఒట్టిగా తేనె మాత్రమే తినకూడదనుకుంటే, ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో కొద్దిగా తేనె కలుపుకుని కూడా తాగవచ్చు. ఈ నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల మరింత ప్రయోజనం పొందవచ్చు. తక్కువ మంట మీద తేనె వేడి చేసి, కొద్దిగా చల్లబడిన తర్వాత అందులో లవంగాల పొడి కలిపి తీసుకోవాలి. దీనివల్ల కూడా సమస్య వెంటనే తొలగిపోతుంది.



నినాదం నిఖార్సైన జర్నలిజం

# మార్కెట్

## మళ్లీ భారీగా పెరిగిన ధరలు



.బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రెండు నెలల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది ఈ క్రమంలోనే.. గురువారం బంగారం ధర భారీగా పెరిగింది. 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష మార్కుకు చేరువైంది. దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,280గా ఉంది. కిలో వెండి ధర ఒక లక్షా 9వేలు పలుకుతోంది. అయితే.. ప్రాంతాల వారీగా బంగారం ధరలు మారుతుంటాయి.. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. హైదరాబాద్ లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.880 పెరిగి రూ.99,280 కి చేరింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.800 పెరిగి రూ.91,000 లుగా ఉంది. కేజీ వెండిపై రూ.100 తగ్గి రూ. 1,18,900గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.880 పెరిగి రూ.99,280 కి చేరింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.800 పెరిగి రూ.91,000 లుగా ఉంది. కేజీ వెండిపై రూ.100 తగ్గి రూ.1,18,900గా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 9,928, 22 క్యారెట్ల ధర 90,100 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,900 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,430, 22 క్యారెట్ల ధర 90,115గా ఉంది కిలో వెండి ధర రూ.1,08,900 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99, 280, 22 క్యారెట్ల ధర 90,100గా ఉండగా.. కిలో వెండి ధర రూ.1,18,900 ఉంది.

# తక్కువ పెట్టుబడితో అధిక రాబడి

.లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ అనేది స్వల్పకాలిక రుణ సాధనాల్లో పెట్టుబడి పెట్టే రుణ నిధి. సాధారణంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి ట్రెజరీ బిల్లులు (టీ-బిల్లులు), వాణిజ్య పత్రాలు, డిపాజిట్ సర్టిఫికెట్లు, కొలేటరలైజ్డ్ లెండింగ్, బారోయింగ్ ఆబ్లిగేషన్స్ (సీబీఎల్ఓ) వంటి సాధనాల్లో చేస్తారు.వీటి పరిపక్వత కాలం సాధారణంగా 91 రోజుల వరకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ పథకం ద్వారా వచ్చే ముఖ్య ప్రయోజనాలను తెలుసుకుందాం.

**.లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ ప్రయోజనాలు**

సాధారణంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్‌లో ఎంట్రీ, ఎగ్జిట్ రుసుములు ఉండవు.లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు స్వల్ప కాలానికి ఉద్దేశించినవి కాబట్టి అవి వడ్డీ రేటు హెచ్చుతగ్గుల నుంచి తక్కువ రిస్క్‌ను ఎదుర్కొంటాయి.కనీస పెట్టుబడి మొత్తం పథకాలను బట్టి మారుతూ ఉంటుంది. పెట్టుబడిదా రులు తమ బడ్జెట్ ప్రకారం పెట్టుబడి పెట్టడానికి సరళతను అందిస్తుంది.

**.లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పనితీరు**

లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారునికి భద్రత, ద్రవ్యతను అందిస్తుంది. దీని ప్రకారం ఫండ్ మేనేజర్ మంచి క్రెడిట్ రేటింగ్, డిఫాల్ట్ అవకాశాలు తక్కువగా ఉన్న సాధనాల్లో పెట్టుబడి పెడతాడు. రాబడిని సృష్టించడం కంటే మూలధన రక్షణ చాలా ముఖ్యం. ఇది



స్వల్పకాలిక పెట్టుబడి ఎంపిక కాబట్టి, వడ్డీ రేటు హెచ్చుతగ్గులకు ఇది తక్కువ హాని కలిగిస్తుంది.

**వీరికి అదనపు ప్రయోజనాలు...**

.తక్కువ రిస్క్‌తో స్వల్పకాలిక పెట్టుబడి పెట్టాలనుకునే పెట్టుబడిదారులు లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు.వెంటనే నగదు అవసరం లేని మిగులు నగదు ఉన్న వ్యక్తి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడిని పొందవచ్చు. లిక్విడ్ ఫండ్లు సాధారణంగా సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ కంటే మెరుగైన రాబడిని అందిస్తాయి.పెట్టుబడిదారులు తరచుగా అత్యవసర నిధిని నిర్మించడానికి తమ డబ్బును లిక్విడ్ ఫండ్లలో పెడతారు. అవసరమైన సమయంలో డబ్బును సులభంగా పొందవచ్చు.పెట్టుబడి పెట్టడం ఇలాలిక్విడ్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడానికి, మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న పథకాన్ని అందించే ఫండ్ హౌస్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. మీరు వెబ్‌సైట్‌లోకి ప్రవేశించిన తర్వాత పెట్టుబడి పెట్టడానికి అవసరమైన దశలను అనుసరించాల్సి ఉంటుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి మీరు థర్డ్ పార్టీ పెట్టుబడి యాప్‌లను కూడా ఉపయోగించవచ్చు.

**రిడెంప్షన్ ఇలా....**

లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ల కోసం రిడెంప్షన్ అభ్యర్థన లు టీం1 రోజులో పరిష్కరిస్తారు. ఇక్కడ 'టీ' అనేది లావాదేవీ రోజును సూచిస్తుంది. కొన్ని ఫండ్ హౌస్‌లు తమ మొబైల్ యాప్‌ల ద్వారా తక్షణ రిడెంప్షన్‌ను కూడా ఆఫర్ చేస్తున్నాయి.

## యూఎస్ స్టాక్స్‌పై
## భారతీయ పెట్టుబడిదారుల ఆసక్తి

**జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు**

.యుఎస్ స్టాక్ మార్కెట్ ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ కంపెనీలలో కొన్నింటికి ఆతిథ్యం ఇస్తుంది. ఆపిల్, గూగుల్, ఫేస్‌బుక్, జనరల్ మోటార్స్ వంటి కంపెనీలు యూఎస్ స్టాక్ మార్కెట్‌లో ఉంటాయి.ఈ ప్రపంచ దిగ్గజాలలో పెట్టుబడి పెట్టడం వలన మీరు మీ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యపరచవచ్చు మరియు భారత స్టాక్ మార్కెట్ దాటి వారి వృద్ధి ప్రయాణంలో పాల్గొనవచ్చు. భారతదేశంలో అమెరికా స్టాక్ బ్రోకర్లు లేనందున అమెరికా ఈక్విటీలలో పెట్టుబడిదారులు పాల్గొనడానికి సహాయపడటానికి అనేక భారతీయ వేదికలు ఉన్నాయి. భారతీయ పెట్టుబడిదారులు యూఎస్ స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికి రెండు ప్రాథమిక మార్గాలను అన్వేషించవచ్చు. ప్రత్యక్ష పెట్టుబడి అంటే యూఎస్ కంపెనీల షేర్లను నేరుగా కొనుగోలు చేయవచ్చు. పరోక్ష పెట్టుబడి అంటే మ్యూచువల్ ఫండ్స్ లేదా ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు) ద్వారా ఎక్స్‌పోజర్ పొందవచ్చు.

**ప్రత్యక్ష పెట్టుబడి**

.చాలా మంది భారతీయ బ్రోకర్లు యూఎస్ బ్రోకర్లతో భాగస్వామ్యాలను కలిగి ఉన్నారు. దీని వల్ల మీరు విదేశీ ట్రేడింగ్ ఖాతా ద్వారా యూఎస్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఖాతాను తెరవడా నికి మీరు డాక్యుమెంటేషన్‌ను అందించాల్సి ఉంటుంది. కానీ పెట్టుబడి ఉత్పత్తులపై పరిమితులు లేదా ట్రేడింగ్ ఫ్రీక్వెన్సీ వంటి కొన్ని పరిమితులు వర్తించవచ్చని గమనించడం ముఖ్యం. అద నంగా ఇందులో ఉన్న ఛార్జీల గురించి తెలుసుకోవాల్సి ఉంటుంది. బ్రోకరేజ్ ఫీజులు మరియు కరెన్సీ మార్పిడి ఖర్చులు గణనీయంగా ఉంటాయి.విదేశీ బ్రోకర్ అంటే మీరు చార్లెస్ ష్వాబ్, అమెరిట్రేడ్ లేదా ఇంటరాక్టివ్ బ్రోకర్స్ వంటి భారతదేశంలో పనిచేసే యూఎస్ ఆధారిత బ్రోకర్‌తో నేరుగా విదేశీ ట్రేడింగ్ ఖాతాను కూడా తెరవవచ్చు.

# పన్ను చెల్లింపుదారులకు శుభవార్త

**.ఐటీఆర్-యూపై ఆ నిబంధన తెలుసా?**

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(8ఏ) కింద 2022 బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన ఐటీఆర్-యూ ద్వారా వర్తించే పన్ను, వడ్డీ, అదనపు రుసుమును చెల్లించాల్సి ఉంటుంది.ఇలా చెల్లింపులు చేసిన పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లను నిర్దిష్ట వ్యవధిలో స్వచ్ఛందంగా అప్‌డేట్ చేయడానికి అనుమతి ఉంటుంది. ముఖ్యంగా ప్రాసిక్యూషన్ లేదా భారీ పరిశీలనను ఎదుర్కోకుండా వ్యక్తులు, వ్యాపారస్తులకు ఇది సువర్ణ అవకాశం అని నిపుణులు చెబుతున్నారు. 2025 బడ్జెట్‌కు ముందు ఈ విండో అసెస్‌మెంట్ సంవత్సరం చివరి నుంచి 24 నెలలకు (2 సంవత్సరాలు) పరిమితం చేశారు. అయితే ఏప్రిల్ 1, 2025 నుంచి (బడ్జెట్ 2025 ప్రకటన తర్వాత), ఈ విండోను 48 నెలలకు (4 సంవత్సరాలు) రెట్టింపు చేశారు.

**నాలుగేళ్ల ఐటీఆర్ దాఖలు సాధ్యమేనా?**

.ఆదాయపు పన్ను నిబంధనలు రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువు తేదీ తర్వాత కూడా సెక్షన్ 139(4)/ సవరించిన రిటర్న్‌ను సెక్షన్ 139(5) కింద ఆలస్యంగా దాఖలు



చేయడానికి అనుమతిస్తాయి. అయితే పేర్కొన్న రిటర్న్‌లను అసెస్‌మెంట్ సంవత్సరం (ఏవై) డిసెంబర్ 31 వరకు మునుపటి సంవత్సరం (పీవై)కి మాత్రమే దాఖలు చేయవచ్చు. అయితే సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరం ముగింపు నుంచి 4 సంవత్సరాల వరకు అప్‌డేటెడ్ రిటర్న్ (ఐటీఆర్-యూ)ను 139(8ఏ) కింద దాఖలు చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇలా దాఖలు చేసే సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

.అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన 12 నెలల్లోపు ఐటీఆర్-యూ దాఖలు చేస్తే ప్రకటించిన పన్నులో 25 శాతం (లేదా అదనపు పన్ను) చెల్లించాలి. అదేవిధంగా అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన 24 నెలల్లోపు, 36 నెలల్లోపు (బడ్జెట్ 2025 ద్వారా చేర్చారు). 48 నెలల్లోపు (బడ్జెట్ 2025 ద్వారా చేర్చారు). ఐటీఆర్-యూ దాఖలు చేసినందుకు అద నపు పన్నులో 50 శాతం నుంచి 70 శాతం చెల్లించాలి.

**అప్‌డేటెడ్ రిటర్న్‌ను ఒక నిర్దిష్ట సంవత్సరానికి ఒకసారి మాత్రమే దాఖలు చేయవచ్చు.**

.నష్టాలను క్లెయిమ్ చేయడానికి లేదా పన్ను బాధ్య తలో తగ్గింపు లేదా వాపసు పెరుగుదలకు ఐటీఆర్-యూ దాఖలు చేయలేరు.అసెస్‌మెంట్ పూర్తయినా లేదా ప్రస్తుతం జరుగుతున్నా లేదా సర్వే, తనిఖీ సంబంధిత కేసుల కోసం కూడా ఐటీఆర్-యూ దాఖలు చేయలేరు.పన్ను చెల్లింపుదారుడు డిసెంబర్ 31 వరకు ఆలస్యమైన రిటర్న్‌ను రూ. 5,000 జరిమానా, వర్తించే వడ్డీతో దాఖలు చేయవచ్చు. పన్ను విధించదగిన ఆదాయం రూ. 5 లక్షల కంటే తక్కువ ఉంటే జరిమానా రూ. 1,000 కాదు.

## కొత్తగా ఉద్యోగం వచ్చిందా?
# ఆ విషయంలో కచ్చితమైన ప్లానింగ్ ఉండాల్సిందే..!

*.మొదటి ఉద్యోగం చేసిన వారు కచ్చితంగా ఆర్థిక పరిస్థితులను తిరిగి గాడిలో పెట్టాలని లక్ష్యంగా ఉంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడానికి ఆర్థిక ప్రణాళిక చాలా ముఖ్యమని వివరిస్తున్నారు.మంచి ఆర్థిక ప్రణాళిక మీ ఖర్చులపై స్పష్టత, నియంత్రణను తీసుకురావడమే కాకుండా దీర్ఘకాలిక ఆర్థిక శ్రేయస్సుకు బలమైన పునాది వేస్తుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ప్రణాళిక విషయం లో తెలుసుకోవాల్సిన ముఖ్య సమాచారాన్ని చూద్దాం.*

**ఆర్థిక స్థితి:**

.మీ ఆర్థిక స్థితి గురించి స్పష్టమైన అవగాహన పొందడం చాలా ముఖ్యం. మీ ఆస్తుల నుంచి మీ అప్పులను తీసివేయడం ద్వారా మీ నికర విలువను లెక్కించాలి. ఖర్చు విధానాలు, పొదుపు ప్రాంతాలను గుర్తించడానికి మీ నెలవారీ ఆదాయం, ఖర్చులను ట్రాక్ చేయాలి. అలాగే మీ ప్రస్తుత పొదుపులు, పెట్టుబడి హోల్డింగ్‌లు, బాకీ ఉన్న అప్పులు, ఇప్పటికే ఉన్న బీమా కవరేజీని కూడా పరిశీలించాలి. ఈ స్వీయ అంచనా మీకు సమాచారంతో కూడిన ప్రణాళికతో ముందుకు




సాగడానికి అవసరమైన స్పష్టతను ఇస్తుంది.

**ఆర్థిక లక్ష్యాలు:**

.స్మార్ట్ ఫ్రేమ్‌వర్క్‌ని ఉపయోగించి స్వల్పకాలిక (1-3 సంవత్సరాలు), దీర్ఘకాలిక (5ం సంవత్సరాలు) లక్ష్యాలను ఏర్పరచుకోవాలి. ఇంటి కోసం పొదుపు చేయడం, పదవీ విరమణ కోసం పెట్టుబడి పెట్టడం లేదా మీ పిల్లల విద్య కు నిధులు సమకూర్చడం వంటివి ఉండవచ్చు. స్పష్టమైన లక్ష్యాలు మీ ప్రణాళిక ఉద్దేశ్యం మరియు దిశను అంది స్తాయి.

**వాస్తవిక బడ్జెట్:**

.50/30/20 నియమాన్ని ఉపయోగించి మీ బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. మీ ఆదాయంలో 50 శాతం నిత్యావసరాలకు, 30 శాతం విచక్షణా ఖర్చులకు, 20 శాతం పొదుపు మరియు రుణ చెల్లింపులకు కేటాయిం చండి. మీ ఖర్చు అలవాట్లను క్రమం తప్పకుండా పర్యవే క్షించాలి. మీరు మీ ఆదాయానికి తగ్గట్టుగా జీవిస్తున్నా రని, మీ లక్ష్యాల వైపు స్థిరంగా పనిచేస్తున్నారని నిర్ధా రించుకోవడానికి అవసరమైన చోట సర్దుబాటు చేయాలి.

**అత్యవసర నిధి:**

.మూడు నుంచి ఆరు నెలల జీవన వ్యయాలను ప్రత్యేక, సులభంగా యాక్సెస్ చేయగల ఖాతాలో పక్కన పెట్టాలి. ఈ నిధి వైద్య అత్యవసర పరిస్థితులు, ఉద్యోగ నష్టం లేదా అత్యవసర మరమ్మతులు వంటి ఊహించని సంఘటనలకు ఆర్థిక పరిపుష్టిగా పనిచేస్తుంది. సంక్షోభంలో అప్పులను నివారించడానికి మీకు సహాయపడుతుంది.ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌ల వంటి అధిక వడ్డీ రేట్లు ఉన్న అప్పులను చెల్లించడం అత్యంత ప్రాధాన్యతగా ఉండాలి.

## కరాటేలో జాతీయ స్థాయిలో
# బ్లాక్ బెల్ట్ సాధించిన మంథని విద్యార్థులు



**మంథని టౌన్ జూన్ 12 (నినాదం న్యూస్):**
ఈ నెల 11 న జపాన్ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్,ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని కి చెందిన జే కే ఏ షోటో కాన్ విద్యార్థులు కరాటే బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో బ్లాక్ బెల్ట్ సాధించారు .కరాటే బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో మంథని షోటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ పెద్దపల్లి జిల్లా జె. కె. ఏ. చీఫ్ ఇనిస్ట్రక్టర్ కోండ్ర నాగరాజు ఆధ్వర్యంలో మంథని కి చెందిన 5 గురు విద్యార్థులు పాల్గొని అత్యధిక ప్రతిభ ను కనబరచి బ్లాక్ బెల్ట్ సాధించారు. గత ఆరు సంవత్సరకాలంగా షోటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో శిక్షణ పొందుతూ బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులువడ్లకొండ శ్రీనిత, నల్లవెల్లి నిక్షేప్ సాయి, పొట్ల శ్రావణ్ కుమార్, రంగు శ్రీ చరణ్, ఆరెపల్లి అర్జునాదిత్య లు ఉత్తీర్ణత పొంది బ్లాక్ బెల్ట్ సాధించటం జరిగింది. గ్రేడింగ్ టెస్టు పర్య వేక్షణ గా తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ ఎగ్జామినర్ షియాన్ రాపోలు సుదర్శన్, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ నూకల బానయ్య పర్య వేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన విద్యార్థులలో ఆత్మ స్థైర్యం, ఆత్మ రక్షణ, భౌతిక,మానసిక ఒత్తిడిని, దృఢత్వం, క్రమశిక్షణ, పెంపొందించే విధంగా ఉంటుం దన్నారు. ముఖ్యంగా ఈ రోజుల్లో అమ్మాయిలపై జరుగుతున్న దాడులను అరికట్టవచ్చు అని తెలిపారు. బ్లాక్ బెల్ట్ పొందిన విద్యార్థులను సీనియర్ కరాటే మాస్టర్ పర్ష బక్కయ్య, శంకర్ గౌడ్ అభినందించారు.

# విద్యుత్ షాక్‌తో గోర్లు మృత్యువాత

**సుల్తానాబాద్, జూన్ 12(నినాదం న్యూస్):**
ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో గొర్లు మృత్యు వాత పడ్డ ఘటన సుల్తానాబాద్ మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బొం తకుంటపల్లి గ్రామానికి చెందిన గొర్ల కాపరి గుండే టి కుమార్ గ్రామ శివారులో గొర్ల మందను మేప డానికి వెళ్లగా రెండు గోర్లు ట్రాన్స్ఫర్ వద్ద ప్రమాద వశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్ తో మృతి చెందడం జరిగిందని తెలిపారు. వాటి విలువ సుమారు 20వేల వరకు ఉంటుందని కు మార్ కన్నీరు మున్నీరుగా విలపించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తో ట్రాన్స్ఫారం చుట్టూ ఎ లాం టి కంచ వేయకపోవడంతో మూగజీవాలు మృతి చెందడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని గుండేటి కుమార్ విద్యుత్ అధికారుల ను ప్రభుత్వాన్ని కో రారు.

# పిడుగు పడి పాడి గేదే మృతి
## -కోరపల్లి గ్రామంలో ఘటన...

**జమ్మికుంట, జూన్ 12 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షముతో పాటు పిడుగు పడటంతో ఓ పాడి గేద మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన గొర్ల ల ముత్యాల కు చెందిన పాడి గేద గురువారం ఉరుమురు మెరుపులతో కూడిన వర్షం రావడంతో పాటు చెరువు సమీపంలో ఈత చెట్టు వేప చెట్టు మధ్యలో పిడుగు పడటంతో అక్కడే ఉన్న పాడి గేద మృతి చెందింది. మృతి చెందిన గేద విలువ 40 వేల రూపాయలు ఉంటుందని ముత్యాలు తెలిపారు. ఆర్థికంగా ప్రభుత్వం చేయూతనందించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
## -కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ,జూన్ 12, (నినాదం న్యూస్):**
ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కొరకు చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలులో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేసి రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ రకాల సమస్యలపై వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా వేరు చేయాలని, దరఖాస్తుదారుడికి రసీదు అందించాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించవలసిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి తమ పరిధిలో లేని దరఖాస్తులను పై స్థాయికి పంపించాలని తెలిపారు. రైతులు భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు సమర్పించాలని, భూభారతి చట్టంలోని అంశాలపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని, సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ సిడాం పోచయ్య, గిర్ధవార్ సాయి, రెవెన్యూ సిబ్బంది, మాజీ ఎం.పి.పి. అరిగెల మల్లికార్జున్, రైతులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
## -కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, జూన్ 12 (నినాదం న్యూస్):**
ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బడిబాట కార్యక్రమానికి హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. గురువారం పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్న వేళ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బడి వయసు గల ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో ఉండాలని, ప్రభుత్వ బడులను అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి విద్యార్థిని పాఠశాలలలో చేర్పించాలని, బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా బడిలో చేరిన వారికి అడ్మిషన్ ఫారం అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన అందించాలని, వార్షిక పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించిన కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, మండల విద్యాశాఖ అధికారి సుభాష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థు, మాజీ ఎం పి పి అరిగెల మల్లికార్జున్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా కడితే కోట్లు

- సిరులు కురిపిస్తున్న ఇసుక ర్యాంపులు
- ఒక్క సి.కత్తిగూడెం ర్యాంపులోనే కూలీల ఆదాయం రూ 5 కోట్ల 40 లక్షలు
- వ్యాపారం ద్వారా రూ 2 కోట్ల 70 లక్షల బోనస్
- మురిసిపోతున్న కూలీల కుటుంబాలు







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం న్యూస్):**
గోదావరి తీరంలో ఇసుక ర్యాంపులు కనక వర్షం కురిపిస్తున్నాయి. రేజింగ్ కాంట్రాక్టర్లకు లాభాలు తెచ్చిపెడుతున్న ర్యాంపులు ఎందరికో ఉపాధి కల్పిస్తున్నాయి. ముఖ్యంగా రాంపుల్లో ఇసుక లారీలపై పట్టా కడుతున్న కూలీలకు కాసుల పంట పండుతోందని చెప్పక తప్పదు. ఒక్కో ర్యాంపులో పట్టా కట్టే కూలీలు మూకుమ్మడిగా కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. కొన్ని కుటుంబాలకు వేలల్లో మరికొన్ని కుటుంబాలకు లక్షల్లో ఆదాయం వస్తోంది. ఇసుక లారీలపై పట్టా (బరకం) కట్టే పనికి వెళితే ఆ కుటుంబం ఇక లక్షాధికారుల కుటుంబం అని చెప్పవచ్చు. ఆ విధంగా పట్టా కట్టే కూలీలు రేయింబవళ్ళు కష్టపడి సంపాదిస్తున్న డబ్బుని తమ కుటుంబ అవసరాలకు ఆనందంగా ఖర్చు చేస్తున్నారు. కొందరు బంగారు ఆభరణాలు, ఖరీదైన గృహోపకరణాలు కొనుగోలు చేయడమే గాకుండా ముందుచూపుతో మరికొందరు పొదుపు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద సంఖ్యలో డీసిల్టేషన్ ఇసుక ర్యాంపులు మంజూరు చేయడం వలన తమకు ఇంత మంచి ఉపాధి లభించిందని ఆనందిస్తున్నారు. ఓ విధంగా చెప్పాలంటే ఇసుక ర్యాంపుల మూలంగా తమ కుటుంబ స్థితిగతులే మారిపోయాయని కూలీల కుటుంబాల వారు మురిసిపోతున్నారు. తమ కుటుంబాలకు పని కల్పించి వెన్నుదన్నుగా నిలిచి ఉన్నత స్థితిలోకి తీసుకొస్తున్న రేజింగ్ కాంట్రాక్టర్స్‌కి, టీజీఎండిసి అధికారులకు, సిబ్బందికి, కమిటీలకు కూలీల కుటుంబాల కృతజ్ఞతలు చెబుతున్నారు. ఇసుక ర్యాంపుల కమిటీల్లో గిరిజనులకే సభ్యత్వం పొందే చాన్స్ ఉన్నప్పటికీ పట్టా కట్టే పనిలో ఊరుమ్మడిగా ఎస్‌టి, ఎస్‌సి, బిసి, మైనారిటీ తదితర ఆయా గ్రామాలలోని అన్ని కుటుంబాల వారు ఒకవైపు తమ వ్యవసాయ పనులు చేసుకుంటూనే పట్టా కట్టే పనిలో పాల్గొని షిఫ్టుల వారీగా పనిచేస్తున్నారు. అలా సంపాదించిన సొమ్ము కూలీలు సమంగా పంచుకుంటున్నారు. ఈ విధంగా ఇసుక లారీలకు పట్టా కట్టే పని గ్రామస్థుల్లో ఐక్యతని పెంచుతోందని చెప్పవచ్చు.

**సీ కత్తిగూడెంలో కూలీల ఆదాయం ఐదు కోట్లు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సీ.కత్తిగూడెం ఇసుక ర్యాంపులో ఇసుక లారీలకు పట్టా కట్టిన కూలీలు సంపాదించింది అక్షరాల రూ 5 కోట్ల 40 లక్షలు. సీ.కత్తిగూడెం ర్యాంపు పరిధిలో వీరాపురం, జీపీ పల్లి, సి కత్తిగూడెం గ్రామాల్లో కలిపి సుమారు 300 కుటుంబాలు ఉన్నాయి. అందులో 172 మంది గిరిజన మహిళలు గిరిపుత్ర శాండ్ సొసైటీ రిజిస్ట్రేషన్ చేసుకొని ఇసుక ర్యాంపు కోసం ధరఖాస్తు చేసుకోగా సుమారు 9 లక్షల క్యూబిక్ మీటర్ల పరిమాణంతో డీసిల్టేషన్ ర్యాంపు మంజూరు చేశారు. ఏ ఆటంకాలు లేకుండా ర్యాంపు నిర్వహించి టీజీఎండిసి అధికారులు ఇచ్చిన 9 లక్షల క్యూబిక్ మీటర్ల క్వాంటిటీని ఆరు నెలల్లోనే వెలికి తీసి అమ్మేశారు. ఇందుకుగాను వారికి సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయల బోనస్ రావాల్సి ఉండగా ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాలకు సంబంబంధించిన రూ 1.50 కోట్లు విడుదలైంది. గత నవంబర్, డిశంబర్, జనవరి



నెలల బోనస్ సుమారుగా కోటి రావాల్సి ఉంది. దాదాపు 54 వేల ఇసుక లారీలు ర్యాంపుకి వచ్చాయి. సుమారు 500 మంది కూలీలు రోజుకి నాలుగు షిఫ్ట్‌లుగా పనిచేసి లారీలకి పట్టా కట్టడం వలన రూ 5 కోట్ల 40 లక్షలు సంపాదించారు. ఈ ఒక్క ర్యాంపులోనే కాదు. ప్రతి ఇసుక ర్యాంపులో పట్టా కట్టే కూలీలు ఇలాగనే కష్టపడి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. అందుకే ఇసుక ర్యాంపులు తమ పాలిట వరం అని కూలీల కుటుంబాలు, సొసైటీ సభ్యుల కుటుంబాలు, ఇసుక ర్యాంపుల ఆధారంగా ఉపాధి పొందుతున్న అనేక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

## రైతులు వ్యవసాయంతో పాటు
# పశు పోషణకు ప్రాధాన్యం ఇవ్వాలి

- జాతీయ సంచారకులు డాక్టర్ ఎస్ బి బార్ బుద్ధి
- కాట్నపల్లి రైతు వేదికలో రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పై అవగాహన



**సుల్తానాబాద్, జూన్ 12 (నినాదం న్యూస్):**
రైతులు వ్యవసాయంతో పాటు పశు పోషణ కు ప్రాధాన్యం ఇవ్వాలి అని జాతీయ మాంస పరిశో ధన సంస్థ సంచారకుడు డాక్టర్ ఎస్ బి బార్ బుద్దే పిలుపునిచ్చారు.గురువారం సుల్తానాబాద్ మండ లం కాట్నపల్లి రైతు వేదిక లో వికాసిత్ కృషి సంక ల్ప అభియాన్ చివరి రోజు రైతు వ్యవసాయం లో ని సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన సదస్సు ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా డా. ఎస్.బి బార్ బుద్దే హాజరై మాట్లాడుతూ, రై తులు తమ ఆదాయం రెట్టింపు చేయడం కోసం ఒక్క వ్యవసాయం మీద ఆధారపడకుండా పాడి పరిశ్రమ వంటి అంశాల మీద దృష్టి సారించాలని సూచిం చారు.గొర్రెలు మేకల పెంపకం తో పాటు కోళ్ల పెంపకం మీద కూడా కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక స్కీముల ద్వారా రైతులకు సబ్సిడీలను అంది స్తుందని వాటిని రైతులు వినియోగిం చుకోవాలని తెలిపారు.వ్యవసాయ అధికారి ఆది రెడ్డి మాట్లా డుతూ పెద్దపల్లి జిల్లాలో వానాకాలం సాగు అం శం మీద రైతులను ప్రోత్సహిస్తూ చైతన్య పరుస్తూ వ్యవసాయానికి సంబంధించిన వివిధ సాంకేతిక అంశాల మీద రైతులకు అవగాహన కల్పించామ న్నారు. అదే విధంగా పత్తి, ఆయిల్ పామ్ సాగు గురించి వివరించారు. జిల్లా వెటర్నరీ అనిమల్ హస్బండ్రీ ఆఫీసర్ డాక్టర్ శంకర్ పాడి పరిశ్రమ అభివృద్ధి గురించి పెరటి కోళ్ల పెంపకం గురించి పాడి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అంది స్తున్న వివిధ స్కీముల గురించి వివరించారు. డా. కన్నకి , పౌల్ట్రీ పరిశోధన సంస్థ వారు మాట్లాడు తూ రైతులు నాటు కోళ్ల పెంపకం మీద దృష్టి సా రించాలి అని కోరారు. పౌల్ట్రీ పరిశోధన సంస్థ వారు విడుదల చేసిన కొత్త రకం నాటు కోడి జా తుల గురించి రైతులకి వివరించారు. డా. ఏ శ్రీని వాస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ హెడ్ రామగిరి ఖిల్లా వారు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం వారు చే పడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వృత్తి శి క్షణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల గురించి రైతు లకు వివరించారు. జాతీయ మాంస పరిశోధన సంస్థ నుంచి విచ్చేసిన డా. బాబ్జి ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు మాంసము గుడ్లను ఇచ్చే జంతువులను పెంచుకోవాలని వీటితో చాలా లాభాలు ఉన్నాయని, పెంపకము అమ్మకంతో పాటు మాంసంలో విలువజోడుంపు మీద రైతు లకు శిక్షణ అందిస్తున్నామని ఇది రైతులకు చాలా లాభదాయకంగా ఉంటుందని రైతులు ఈ అవ కాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. డా. భాస్కర రావు ఉద్యాన శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు అధిక ఆదాయాన్నిచ్చే కూరగాయల పం టలు ఆయిల్ పాం పంటల మీద దృష్టి సారించా లని దీనితో పాటు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభు త్వం వారు కూరగాయల సాగు పండ్ల సాగు మీద అందిస్తున్న వివిధ సబ్సిడీలను వినియోగించు కో వాలని రైతులకు తెలిపారు.డాక్టర్ బసవ రెడ్డి, ప్రధా న శాస్త్రవేత్త జాతీయ మాంస పరిశోధన సంస్థ హై దరాబాద్, డాక్టర్ బాబ్జి ప్రధాన శాస్త్రవేత్త జాతీయ బాంస పరిశోధన స్థానం, శ్రీమతి నవ్య పాల్గొన్నారు.

## 11 ఏళ్ల మోడి పాలనలో
# అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం
## -డా.పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 12(నినాదం న్యూస్):**
ప్రధానమంత్రి మోడీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందని పార్లమెంట్ సభ్యుడు గోడెం నాగేష్ అన్నారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో 11 సంవత్సరాల మోదీజీ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి దేశాన్ని ఉన్నత దిశగా మోదీజీ ప్రభుత్వం తీసుకుపోతుంటే ప్రతిపక్షాలు ఓర్వలేని తనంతో విమర్శలు చేస్తున్నాయని అన్నారు. సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపే క్రమంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు మోదీ ప్రభుత్వం అమలు చేసిందని , తద్వారా ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మురళి, మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు, కోట్నాక విజయ్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, అన్ని మండలాల అధ్యక్షులు, భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన జమ్మికుంట,కమలాపూర్ నాయకులు





## -హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్

**జమ్మికుంట, జూన్ 12 (నినాదం న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని,ఓపిక కూడా హద్దు ఉంటుందని,క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తలు ఇన్ని రోజులు సంయమనం పాటించారని ఇంకోసారి ఇలాంటి అనుచిత,చిల్లర మాటలు మాట్లాడితే గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులను తిరగనియ్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ సమక్షంలో 100కుపైగా జమ్మికుంట మండల,కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ,పలువురు నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు,ప్రణవ్ ఆలోచనలకు ఆక్షరితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్ళ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని వెనక్కి తీసుకువెళ్లారని,కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విచారణకు కేసీఆర్ హాజరు అయితే కేటీఆర్ ఎందుకు ఆగం ఆగం అయితున్నాడని,తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.స్వయాన కేసీఆర్ కూతురు కవిత చెప్పినట్లుగా పార్టీలో కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని ఎప్పుడూ కేసీఆర్ చుట్టూ తిరిగే కౌశిక్ రెడ్డి పెద్ద దయ్యం అని అన్నారు.రీల్స్ చేయడం మానేసి రియల్ లైఫ్ లోకి రావాలని నియోజకవర్గ సమస్యలు గాలికి వదిలేసి బ్లాక్ మెయిల్,చిల్లర రాజకీయాలు మానేయాలని హితవుచేశారు.కౌశిక్ రెడ్డి చుట్టూ తిరిగే నాయకులే మాతో టచ్ లో ఉన్నారని త్వరలో బీఆర్ఎస్ నుండి మరిన్ని చేరికలు ఉంటాయని అన్నారు.సంక్షేమ పథకాలకు ప్రజల్లో ఆదరణ చూసి అది ఓర్వలేక ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇలాంటి మాటలు మాటలు మానుకోకపోతే గ్రామాల్లో తిరగనియ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట,కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమం కోసం జన జాతీయ ఉత్రక్ష గ్రామ అభియాన్
## -కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ జూన్ 12, (నినాదం న్యూస్):**
గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతీయ ఉత్రక్ష గ్రామ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రధానమంత్రి జన జాతీయ ఉత్రక్ష గ్రామ అభియాన్ కార్యక్రమంపై గిరిజన సంక్షేమ, విద్యుత్, వ్యవసాయ, వైద్య, విద్య, గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక, సంక్షేమ, పౌరసరఫరాల, పంచాయితీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన జాతీయ ఉత్రక్ష గ్రామ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లాలో 102 గిరిజన గ్రామాలలో శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 102 గిరిజన గ్రామాలలో సమావేశాలు నిర్వహించి అవసరమైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించి రోజువారీగా వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఆధార్ కార్డు లేని వారిని గుర్తించాలని, బ్యాంకు ఖాతాలు లేని వారిని గుర్తించి ఖాతాలు తెరిపించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించి గిరిజనులకు పరీక్షలు నిర్వహించి వ్యాధులను నిర్ధారించాలని, స్వయం సహాయక సంఘాలలో నమోదు కాని వారిని గుర్తించి వెంటనే సభ్యులుగా చేర్పించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా లేని గ్రామాలు, ఇండ్లను గుర్తించి అర్హులైన వారికి వెంటనే కనెక్షన్లు ఇవ్వాలని, అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద కుల వృత్తుల వారిని గుర్తించి వారి నుండి దరఖాస్తుల స్వీకరించాలని, రేషన్ కార్డులు లేని వారు, కార్డులలో సభ్యుల చేర్పుల కొరకు మీ - సేవ కేంద్రాలకు వెళ్లాలని గిరిజనులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద క్రొత్తవారికి జాబ్ కార్డులు అందించాలని, కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రధానమంత్రి జూగా పథకం చేపట్టిందని తెలిపారు.

# భారతదేశ వ్యవసాయం కొత్తపుంతలు తొక్కాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 12 (నినాదం న్యూస్):**
రైతులు శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో భారతదేశ వ్యవసాయం కొత్త పుంతలు తొక్కాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కాగజ్ నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, రైతులు - శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో వ్యవసాయ సాగుశైలిలో మార్పు తేవాలని తద్వారా పటిష్టమైన, సమగ్రత కలిగిన వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. అంతేగాక ఆధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు చేరవేయుట, వాతావరణ ఆధారిత పంటల నిర్వహణ, దిగుబడుల పెరుగుదల, ఆదాయ భద్రతపై అవగాహన కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తదనంతరం రైతుసోదరులు విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ పంటమార్పిడి పద్ధతులను పాటించాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కోట శివకృష్ణ, పాల్గొన్నారు.




## విద్యా వ్యవస్థ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### ఉత్తీర్ణత శాతం పెంపునకు ఉపాధ్యాయులు చొరవ చూపాలి : రాష్ట్ర మంత్రి సీతక్క

**ములుగు ప్రతినిధి, (నినాదం):**ప్రభుత్వ పాఠశాల ల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని రాష్ట్ర పం చాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండ ల కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాల భవనంలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫామ్ లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పున ప్రారంభ కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందించడం గొప్ప విషయమ ని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యపై దృష్టిపై సారించారని అన్నారు. విద్యార్థులకు యూనిఫాం లను కుట్టించడానికి మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని వివరించారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు ఇప్పటికే 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మరో 150 కంప్యూటర్లు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని, పిల్లలు ఆరోగ్యకరంగా ఉండేందుకు వారికి సూచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికా రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**పూజారుల అతిథి గృహ సముదాయంను ప్రారంభించిన మంత్రి...**

ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారంలో ఒక కోటి 98 లక్షలతో నిర్మించిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం పూజారుల అతిథి గృహ సముదాయ భవనంను గురువారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. అంతకుముందు మంత్రి సీతక్క శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ మేడారం యం. వీర స్వామి, ఓఎస్డి రవీందర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, పరిశీలకులు ఎన్కవిత, పూజార్లు, మునీందర్, మహే శ్, నితిన్, కిష్టయ్య, కాకా వెంకటేశ్వర్లు, కాకా కిరణ్, కాక సారయ్య, దెబ్బకట్ల గోవర్ధన్, బోజా రావు, క్రాంతి సూపర్డెంట్ దేవస్థాన సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటిడిఏ గిరి జన భవనంలో గురువారం ఏటూరు నాగా రం, ఎస్ ఎస్ తాడ్వాయి, కన్నాయి గూడెం, మంగపేట మండలాల్లోని నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సర ఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దన సరి అనసూయ సీతక్క, ఐటిడిఏపిఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, మండల పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై భగీరథ వాటర్ లీకేజీ

### పట్టించుకోని అధికారులు - ఇబ్బందుల్లో ప్రజలు



**మహాముత్తారం, జూన్ 12(నినాదం న్యూస్):** నిన్నా మొన్నటి వరకు తాగునీటి ఎద్దడి నివారణకు నీటి సరఫరాపై నిబంధనలు విధించిన అధికారులు భగీరథ నీళ్లు లీకేజీ అవుతూ వృధాగా పోతున్నా పట్టించు కోవడం లేదు. వేసవి కాలం ముగిసి వర్షాకాలం ప్రారంభం కావడం తొలకరి వర్షాలు కురుస్తుండటంతో తాగునీటి సరఫరాపై అధికారులు దృష్టి సారించడం లేదు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మరోవైపు పలు గ్రామాల్లో లీకేజీలతో నీటిని వృధా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిలో లంబాడి కాలనీ వద్ద సిసి నడిరోడ్డుపై మిషన్ భగీరథ నీళ్లు లీకవుతునే ఉన్నాయి. నిత్యం 24గంటల పాటు నీళ్లు వృధాగానే రోడ్డుపై పోతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. గత నెల రోజుల నుంచి భగీరథ వాటర్ రోడ్డుపై పారుతున్నకనీస చర్యలు చేప ట్టకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడు తోంది. 24గంటల పాటు రోడ్డుపై నీళ్లు పారడంతో బురదమయమై ప్రజలు నడవలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. గ్రామాల్లో ప్రత్యేక అధి కారులకు బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో అనేక గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులే కన్పి స్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజీలను సరిచేసి నీటి వృధాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## కాంగ్రెస్ జెండా మోసినోళ్లు పదవులకు అర్హులు కారా

- బానిసలుగా ఎన్నాళ్లుంటరో ఆలోచన చేయాలే
- 17నెలలైనా మార్కెట్ కమిటీ నియమించని ఎమ్మెల్యే
- మేం పదవిలో ఉంటే మా సమాజానికి పదవులు ఇచ్చాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని జూన్ 12( నినాదం న్యూస్):**
మంథని నియోజకవర్గంలో తరతరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన నాయకులు పదవులకు అర్హులు కాదా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతోమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం తమ జీవితాలను అంకితం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆనాడు శ్రీపాదరావు నుంచి మొదలుకుని ఈనాటి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీతో పాటు అగ్రవర్ణాల్లోని నాయకులు పార్టీ కోసం పని చేశారన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలోని ఏ సామాజిక వర్గ నాయకుడికి సరైన పదవి, గౌరవం ఇవ్వలేదన్నారు. గతంలో పీసీసీ సభ్యుడిగా శ్రీధర్‌బాబుతో పాటు మాజీ ఎంపీపీ బొల్లంకొండ కిష్టయ్యను నియమించారని, కానీ ఆయన ఇప్పటి వరకు ఈ సమాజానికి ఎవరో తెలియని దుస్థితి ఇక్కడ నెలకొందన్నారు. పీసీసీ మెంబర్ అయినా ఆయన ఫోటో ఏనాడు పెట్టలేదని, సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. దుద్దిళ్ల శ్రీను ఏనాడైనా ప్రజల కోసం పోరాటం చేసిండా, కనీసం ధర్నాలు రాస్తారోకోలో పాల్గొన్నడా అని ప్రశ్నించారు. ఎలాంటి ప్రజా సేవ చేయని దుద్దిళ్ల శ్రీనుకు పీసీసీ జనరల్ సెక్రటరీగా నియమించిన కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీలో సీనియర్ నాయకులను గుర్తించలేదన్నారు. ఎన్నికల సమయంలో వాళ్లకు పదవులు అవసరం ఉండి బొడ్డు మల్లయ్య అనే నాయకుడికి రాష్ట్ర కమిటీలో ఓ పదవి ఇచ్చారని, మళ్లీ అధికారంలోకి వచ్చాక కనీసం ఆయన ఊసే ఎత్తలేదన్నారు. 17నెలల తర్వాత అంగులోతు సుగుణను గుర్తించి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమించారని ఆయన అన్నారు. ఈ పదవులు కేవలం జెండాలు మోయడం దుద్దిళ్ల కుటుంబానికి సేవ చేయడం తప్ప మరోదానికి ఉపయోగం ఉండదన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నా ఇంకా మంథని నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. తాము పదవిలో ఉంటే తమ వెంట ఉండే వాళ్లంతా పదవుల్లో ఉండాలనే కోరుకున్నామని, ప్రతి ఒక్కరికి అందిన అవకాశాలు కల్పించామన్నారు. ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోస్తూ తమ జీవితాలను అర్పించే వాళ్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పదవికి అర్హులు ఎంతో మంది ఉన్నారని, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి మల్లయ్య, మహాదేవ్‌పూర్‌లో వామన్‌రావు, రామగిరికి చెందిన వనం రాంచందర్‌రావు, కమాన్‌పూర్‌లో కోలేటి నాగభూషణం, కోలేటి మారుతి, కాటారంలో నవీంరావు, దామెరకుంట నుంచి శంకర్‌గౌడ్, మహదేవ్‌పూర్ లోకాంగ్రెస్ పార్టీకి తన జీవితన్నే అంకితం చేసిన కోట రాజబాపు, మంథనిలో అజీంఖాన్, నూకల బానయ్య, వల్లెంకుంటలో కొండ రాజమ్మ లాంటి వాళ్లు ఎంతో మంది ఉన్నారని ఆయన వివరించారు. మంథనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తింపు ఇవ్వరని, పదవుల్లో మాత్రం దుద్దిళ్ల కుటుంబసభ్యులే ఉండాలన్నదే ఇక్కడ జరుగుతుందన్నారు. దుద్దిల్ల శ్రీను తర్వాత మంత్రి కుమారుడిని తీసుకువస్తారని ఆయన అన్నారు. ఇక అన్న తమ్ముడు కొడుకులకే పదవులు ఉంటాయని, పార్టీ శ్రేణులు మాత్రం జెండాలు మోయడం, ఆ కుటుంబానికి సేవ చేయడమేనని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు అగ్రవర్ణాల నాయకులు సైతం ఆలోచన చేయాలని, అభివృద్ధిలో సేవలో ఎక్కడ ఉన్నామని ఆలోచించాలన్నారు.

### ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి :ఎమ్మెల్యే



**చేవెళ్ల జూన్ 12 (నినాదం న్యూస్):** ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే, మానసిక ప్రశాంతతో ఏకాగ్రతతో చదవాలని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే కాలే యాదయ్య చొరవతో అమెజాన్ కంపెనీ సహకారంతో చేవెళ్ల పట్టణంలోని నూతన మౌలిక వసతులతో నిర్మించిన తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే ఏకాగ్రతతో, మానసిక ప్రశాంతతతో చదివి మంచి మార్గంలో నడుస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాల న్నారు. అనంతరం బడి-బాట కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య చేవెళ్ల పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) విద్యార్థులకు యూనిఫార్మ్స్, టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు వసంతం, మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ ఉపాధ్యక్షులు బేగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కర్నే శివప్రసాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చిన్నపురెడ్డి, ఎంఈఓ పురం దాస్ అమెజాన్ సిబ్బంది ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## హరిహరవీరమల్లు ఎఫెక్ట్స్ కోసం భారీగా ఖర్చు



హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్‌తో పాటు ఇతర దేశాల్లో టెక్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇది లా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 విఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్‌లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ విఎఫ్ఎక్స్ వేరే లేవల్‌లో ఉంటుందట.దీనికోసమే మేకర్స్ ఏకంగా 25 కోట్లు వెచ్చించినట్టుగా తెలుస్తుంది. సినిమా అద్భుతంగా వచ్చేందుకు మేకర్స్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని ఆడియెన్స్‌కి మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా సిద్ధం చేస్తున్నారట. జూన్ 12న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం వాయిదా పడడంతో జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## సముద్రం సీన్ కోసం కష్టపడ్డాం : నిఖిల్




మెగా హీరో రామ్ చరణ్ నిర్మాణంలో, హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. తాజాగా ఈ మూవీ చిత్రీకరణ సమయంలో ఓ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్‌లో బుధశారం రాత్రి జరిగింది. మూవీలో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణ కొరకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్‌లోకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వారిని వెంటనే హాస్పటల్‌కి పంపించారు. అయితే, తాజాగా ఈ సంఘటన పై హీరో నిఖిల్ స్పందించాడు.. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇవ్వాలనే ప్రయత్నంలో, కొన్నిసార్లు రిస్కులు తప్పవు. అలాంటి ఓ క్లిష్టమైన షాట్ తీస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. కానీ మా టీమ్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దురదృష్ట వశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. కానీ దేవుడి దయ వల్ల ఎవరూ గాయలు మాత్రమే అయ్యాయి అందరం క్షేమంగా ఉన్నాం' అని తెలిపారు నిఖిల్.




మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివా హం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపా ఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనం తరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్‌కు వెళ్ళినట్లు సోషల్ మీడియా లో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీవల ఒక సినిమాతో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు-న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.


## గోపీచంద్ పుట్టినరోజు... కొత్త మూవీ గ్లింప్స్ విడుదల



టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం ఓ విభిన్న కథతో రాబోతున్నాడు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో 33వ ప్రాజెక్ట్ కావడంతో దీనిని 'గోపీచంద్ 33'గా ట్యాగ్ చేస్తున్నారు. 'ఘాజీ' వంటి చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంకల్ప్, ఇప్పుడు గోపిచంద్‌తో కలిసి ఈ స్పెషల్ కాన్సెప్ట్ ప్రాజెక్ట్‌ను అందిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్12న గోపీచంద్ పుట్టినరోజు సంద ర్భంగా ఈ చిత్రం నుండి ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ వీడియో అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌లో గోపిచంద్ సరికొత్త గెటప్‌తో కనిపించడంతో పాటు- సినిమాలో సాంకేతికతకు ప్రాధాన్యతను హైలైట్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంట్రెస్టింగ్‌గా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గోపీచంద్ లుక్ మొత్తం మార్చేశాడు. ఇక ఈ సినిమా ఒక స్పెషల్ మిషన్ నేపథ్యంతో సాగుతుందన్న టాక్ ఉంది. గోపిచంద్ ఇందులో ఓ కమాండో రోల్‌లో నటిస్తున్నారని సమాచారం. ఇంటర్నేషనల్ లెవెల్‌లో మిషన్స్, హై -టెక్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇందులో కీలకంగా ఉండబోతున్నాయి. సంకల్ప్ రెడ్డి టసైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. గోపీచంద్ మరోసారి తన యాక్షన్ మేనరిజంతో థ్రిల్ కలిగించబోతున్నాడన్న నమ్మకాన్ని ఈ వీడియో కలిగించింది.

## వెంకటేశ్, ఎన్టీఆర్‌లతో త్రివిక్రమ్ సినిమాలు

### అధికారికంగా ప్రకటించిన నిర్మాత నాగవంశీ





ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు ఎప్పుడు తారా స్థాయిలో ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ గత కొద్ది రోజులుగా త్రివిక్రమ్ తదుపరి సినిమాల పై అనేక ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రొడ్యూసర్ నాగవంశీ వాటికి పూర్తి స్థాయిలో క్లారిటీ ఇచ్చారు. తాజాగా నాగవంశీ తన ట్విటర్ ద్వారా.. 'ఇట్స్ అఫీషియల్... త్రివిక్రమ్ తదుపరి రెండు సినిమాలు ఇప్పటికే లాక్ అయ్యాయి. వాటిలో ఒకటి వెంక టేష్ గారితో, మరొకటి జూనియర్ ఎన్టీఆర్‌తో. త్రివిక్రమ్ పేరుతో వేరే హీరోల గురించి వస్తున్న కథనాలు కేవలం ఊహా గానాలు మాత్రమే' అని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో త్రివిక్రమ్ అభిమానుల్లో నెలకొన్న సందేహాలకు చెక్ పడింది. ప్రత్యే కంగా వెంకటేష్, ఎన్టీఆర్‌లతో ఆయన రూపొందించనున్న సినిమాలపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కలిగిన స్టార్లు కావడం వల్ల, ఈ సినిమాల పై అటు ఇండస్ట్రీలోను, ఇటు ప్రేక్షకు ల్లోను భారీ ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్ వినోదం, భావో ద్వేగం, క్లాస్‌మాస్ మిక్స్ ఉండే ఈ రెండు ప్రాజెక్టులు ఎలా ఉండబోతున్నాయనే దాని పై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

6tPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741